


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి : 17 సంచిక : 100 శనివారం , జూలై 26 , 2025 , పేజీలు -20 వెల : 5/-


## బిసి రిజర్వేషన్లు
# తప్పేల తడక

- కేవలం ముస్లింలకు మాత్రమే లబ్ది
- ఎంఐఎంకు లబ్ది చేకూరేలా రిజర్వేషన్లు
- బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిది
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,తెలంగాణ పత్రిక : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రిజర్వేషన్లతో నిజమైన బిసిలు నష్టపోతారని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. బిసిలకు రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తున్నారని అన్నారు. నాంపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..10 శాతం ఈబిసి రిజర్వేషన్లను ముస్లింలు కూడా పొందుతున్నారని తెలియజేశారు. 42 శాతం రిజర్వేషన్లతో బిసిల కు న్యాయం జరగదని చెప్పారు. బిసి రిజర్వేషన్ వల్ల ఎంఐఎం పార్టీకే లబ్ది చేకూరుతుందని అన్నారు. బిసిని ముఖ్యమంత్రి చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందా అని ప్రశ్నించారు.బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిదే అని కొనియా డారు. రాజకీయ లబ్ది కోసమే బిసి రిజర్వేషన్ అంశాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తుకుందని విమర్శించారు. ప్రజలు తిరస్కరిస్తున్నా కాంగ్రెస్ కు బుద్ధి రాలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్న 3 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని, నరేంద్ర మోడీ కులాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే బిసి జాబితాలో చేర్చిందని చెప్పారు. పెంచిన బిసి రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నాం అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే హైదరాబాద్ మెట్రో ఫేస్- 2 గురించి తెలంగాణ ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ మధ్యనే డిపీఆర్ కేంద్రానికి వచ్చింది.. మెట్రోపై అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతుంది.. మెట్రో గురించి కాంగ్రెస్ సర్కార్ ఇంకా సమాచారం ఇవ్వాల్సి ఉంది.. సీఎంకి మెట్రో గురించి అవగాహన లేదు.. మెట్రో లైన్ల నిర్వాహణ ఎవరు చేస్తారు.. నష్టాలు ఎవరు భరిస్తారు.. గతంలో ఇచ్చిన సంస్థకు రెండో దశ నిర్మాణ నిర్వాహణ ఇస్తారా.. కొత్త సంస్థ వస్తే వాటితో సమన్వయం ఒప్పం దం అంశాలు కేంద్రానికి తెలియ జేయాల్సి ఉంటు-ందన్నారు. మెట్రో విషయంలో కేంద్రం రాష్ట్రానికి సహకారంతో పాటు- నిధులను ఇస్తుంది.. మెట్రో విషయంలో కేంద్ర- రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటు-కు మోడీ సర్కార్ సిద్ధంగా ఉంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇక, నేను రాష్ట్ర అంశాలను అనేక సార్లు కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లాను అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వేసే పనికిరాని ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను అని తేల్చి చెప్పారు. కేసీఆర్ ను కాపాడాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు.. కాంగ్రెస్- బీఆర్ఎస్ పార్టీల మధ్య అవగాహన కుదిరింది.. ఇక, బండి సంజయ్- ఈటల రాజేందర్ విషయంలో బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని కిషన్ రెడ్డి తెలిపారు.



## ఐదోరోజూ సాగని
# పార్లమెంట్

- ఉభయ సభల్లో విపక్షాల నిరసన
- సోమవారానికి వాయిదా పడ్డ ఉభయసభలు

న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదవరోజు శుక్రవారం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండానే వాయిదా పడ్డాయి. దీంతో సభ సోమవారానికి వాయిదా పడ్డాయి. బీహార్ ప్రత్యేక ఓటర్ల జాబితా ఎస్ఐఆర్ పై ప్రతిపక్షాలు నిరసన చేపడుతుంటే..చర్చ జరిపేందుకు అనుమతిని ఇవ్వకుండా ప్రభుత్వం మొండిపట్టు పడుతోంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నలుగురు కన్నా ఎక్కువ సభ్యులు ఉన్న పార్టీల లోక్‌సభ ఫ్లోర్ లీడర్లతో సమావేశాలు నిర్వహించారు. సమావేశం తర్వాత, ఏకాభిప్రాయం కుదిరిందని అన్నారు. లోక్‌సభ ఆపరేషన్ సిందూర్ గురించి సోమవారం చర్చ

మిగతా 2లో...

## అశ్లీల కంటెంట్ యాప్‌లపై నిషేధం

- కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రం హెచ్చరిక

ULLU ALTT

న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక : అశ్లీల కంటెంట్‌ని ప్రసారం చేస్తున్న యాప్‌లపై కేంద్రం కొరడ ఝుళిపించింది. ఉల్లు, ఎఎల్‌టిటి సహా 24 యాప్‌పై కేంద్రం నిషేధం విధించింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. 24 యాప్‌లు, వెబ్‌సైట్లపై నిషేధం విధించిన కేంద్రం.. ఆ వెబ్‌సైట్లు, యాప్‌లు ఇంటర్నెట్‌లో కనిపించకుండా చేయాలని ఇంటర్నెట్ ప్రొవైడర్లను ఆదేశించింది ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఒటిటి ప్రసార యాప్‌లు, వాటి సర్వీస్ ప్రొవైడర్లు తాము ప్రసారం

మిగతా 2లో...



## నాలుగు రోజుల పాటు తేలికపాటి వర్షాలు

హైదరాబాద్,తెలంగాణ పత్రిక : వాయువ్య బంగాళాఖాతం, బెంగాల్ తీర ప్రాంతంలో ఏర్పడిన వాయుగుండం పశ్చియ వాయువ్య దిశగా కదిలి ఉదయం బెంగాల్-బంగ్లా తీరాలను దాటిందని వాతావరణశాఖ తెలిపింది. సాగర్ ద్వీపానికి 80 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాబోయే

మిగతా 2లో...

## 2021 నుండి 2025 మధ్య ప్రధాని
# విదేశీ పర్యటనలు

- ప్రధాని మోడీ విదేశీ పర్యటనల ఖర్చు రూ.350 కోట్లు
- వెల్లడించిన విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక : ప్రధాని మోడీ విదేశీ పర్యటనల కోసం రూ.350 కోట్లు ఖర్చు చేసినట్లు- కేంద్రం ప్రకటించింది. 2021 నుండి 2025 మధ్య ప్రధాని పర్యటనల కోసం దేశ ఖజానా నుండి సుమారు రూ. 300 కోట్లు- వరకు ఖర్చు చేసినట్లు విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో అమెరికా, ఫ్రాన్స్, మారిషస్,

మిగతా 2లో...





## చిత్తశుద్ధి ఉంటే బిసి బిల్లు
# ఆమోదింపచేయండి

- బిజెపి నేతలకు విప్ ఆది శ్రీనివాస్ సవాల్

హైదరాబాద్,తెలంగాణ పత్రిక :భాజపా అగ్రకుల పార్టీ అని, బీసీ బిల్లుకు ఆమోదం తెలపకుండా ఆ పార్టీ నేతలు అనవసరమైన మాటలు మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆక్షేపించారు. బిసిలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిల్లును ఆమోదించేలా ఒత్తిడి తేవాలన్నారు. బిల్లును ఆమోదించాలని కేంద్రం, భాజపా అధిష్ఠానాన్ని ఎంపీ రఘునందన్‌రావు ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు.

మిగతా 2లో...

## తెలంగాణ కేబినేట్ భేటీ
# వాయిదా

- 28న జరపాలని సిఎం నిర్ణయం



హైదరాబాద్,తెలంగాణ పత్రిక : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25వ తేదీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ భేటీ వాయిదా పడింది. ఐదుగురు మంత్రులు ఢిల్లీలో ఉండటంతో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజా నిర్ణయం ప్రకారం, మంత్రివర్గ సమావేశాన్ని ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు- తెలుస్తోంది.మంత్రులు.. పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి.. ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో పాల్గొనేందుకు

మిగతా 2లో...

## నియోజకవర్గాల
# పునర్విభజన పిటిషన్

- ఇలాంటి వ్యాజ్యంతో గేట్లు తెరిచినట్లే
- పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం



న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక : ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిని ఆమోదించ లేమని, దీనివల్ల ఇతరరాష్ట్రాల్లో సమస్యలు వస్తాయని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. 2026లో మొదటి జనగణన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల ఇతర రాష్ట్రాల్లో కూడా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న వ్యాజ్యాలు వరదల్లా వస్తాయని, గేట్లు తెరిచినట్లు అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో అసెంబ్లీ సీట్లు- పెంచేందుకు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ నిర్వహించేలా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించాలని దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు తిరస్కరించింది. జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్య ంలోని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్ తో పోలిస్తే, రాష్ట్రాలలో డీలిమిటేషన్ కు సంబం ధించిన నిబంధనలు భిన్నంగా ఉన్నాయనే వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని

మిగతా 2లో...



## ప్రజల ఆశల పరిరక్షకుడిగా అభివృద్ధి సంకేతంగా
# ఎదుగుతున్న నేత

తెలంగాణ పత్రిక జూలై 25 : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక మంత్రిగా తనదైన ముద్ర వేసుకుంటున్న నేత పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి. ప్రజల హక్కుల కోసం పోరాడుతూ. అభివృద్ధి మార్గంలో తెలంగాణను ముందుకు తీసుకెళ్లేలా తపనతో పని చేస్తున్నారు. ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నుంచి ఏ జిల్లా అయినా, ఏ వర్గమైనా అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.ముఖ్యంగా వ్యవసాయం, రవాణా, గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో ఆయన

మిగతా 2లో...

## డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణ
# ముందంజ

- ఆపరేషన్ సిందూర్‌లో వీటి సతత్తా చాటాయి
- ఎస్టోనియా దేశ రాయబారితో మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,తెలంగాణ పత్రిక : డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణ గణనీయ అభివృద్ధి సాధించిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌లో తయారైన డ్రోన్లు 'ఆపరేషన్ సిందూర్'లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించాయని చెప్పారు. ఎస్తోనియా దేశ రాయబారి మ్యారియే లూప్ ఆధ్వర్యంలో ఆ దేశ వాణిజ్య ప్రతినిధుల బృందంతో సచివాలయంలో మంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ-గవర్నెన్స్, హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్‌లో ప్రపంచంలోనే అద్భుత ప్రగతి సాధించిన ఎస్తోనియా

మిగతా 2లో...



## అపరిచితుడిలా
# వ్యవహరిస్తున్న రేవంత్

- ఒక్కోసారి రెమో.. మరోసారి రామ్‌లా కనిపిస్తాడు
- కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు కాగితాలు ఇచ్చి గొప్పలు
- గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు
- 14 ఏళ్ల పోరాటం చేసి కెసిఆర్ తెలంగాణ సాధించారు
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పాల్సిందే
- లింగంపేట ఆత్మగర్జన సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కామారెడ్డి,తెలంగాణ పత్రిక : సీఎం రేవంత్‌లో అపరిచితుడు ఉన్నాడు.. ఒక్కోసారి రెమో, రామ్‌లా కనిపిస్తాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రజలకు నిజమైన ముఖాన్ని చూపకుండా నటిస్తున్నాడని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. మీ ఓటే తూటా.. కాంగ్రెస్ బట్టలు విప్పాలి అన్నారు. ఇక, రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు.. కానీ, మూటలు ఢిల్లీకి వెళ్తున్నాయి..

మిగతా 2లో...

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



(మొదటి పేజీ తరువాయి)

## ప్రజల ఆశల పరిరక్షకుడిగా అభివృద్ధి

తీసుకున్న నిర్ణయాలు ప్రజల్లో విశేషంగా ఆదరణ పొందుతున్నాయి. రైతులకు పేదలకు పక్కా ఇల్లు, విద్యార్థులకు ఉచిత బస్సుపాస్, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటి పథకాలతో ఆయన పాలన ప్రజల మనసు గెలుచుకుంటోంది.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలను గ్రామస్థాయిలో ఆఖరి వ్యక్తికి చేరేలా పర్యవేక్షిస్తున్న పొంగిలేటి, వాగ్దానాలు మాటలకే పరిమితం కాకుండా ప్రతి ఒక్కటీ నెరవేర్చుతాం అనే ధీమాతో ముందుకెళ్తున్నారు. మండలాల వారీగా ప్రత్యక్షంగా పర్యటనలు చేసి సమస్యలు తెలుసుకుంటూ వెంటనే పరిష్కారం సూచించే నేతగా ప్రజలు పొంగిపోతున్నారు.ఈ క్రమంలో మంత్రిగా పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పాలనపై ప్రజలు, రైతులు, యువత, మహిళలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పాదయాత్రల నాటి లక్ష్యాలను అధికారంలో నిలబెట్టి, తనదైన శైలిలో తెలంగాణను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారు.

## చిత్తశుద్ధి ఉంటే బిసి బిల్లు ఆయోదింపచేయండి

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కావొద్దని ఆయన కోరుకుంటున్నారని మండిపడ్డారు. మా పీసీసీ అధ్యక్షుడు బీసీ బిడ్డ. మరి మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు? బీసీలకు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని మీ అధిష్ఠానాన్ని ఎందుకు డిమాండ్ చేయట్లేదు? మేం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం. భవిష్యత్తులో అన్ని అవకాశాలు కల్పించి తీరుతాం. బీసీ బిడ్డ కాకపోయినా మా సీఎం రేవంత్‌రెడ్డి బీసీ బిల్లు తీసుకొచ్చారు. కాంగ్రెస్‌కు రఘునందన్‌రావు పాఠాలు అవసరం లేదు. సామాజిక న్యాయం అంటేనే కాంగ్రెస్. మీ వల్ల కాకపోతే రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాక బిల్లును ఆమోదించుకుంటాం అని ఆది శ్రీనివాస్ అన్నారు.

## తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

వెళ్లినట్లు- సమాచారం. ఈ సమావేశానికి సంబంధించి వారు కాంగ్రెస్ హైకమాండ్ సూచన మేరకు ఢిల్లీకి వెళ్లారు. ఇతర ఇద్దరు కీలక మంత్రులు.. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. దీంతో శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం వాయిదా పడింది. దుగురు మంత్రులు దిల్లీలోనే ఉండటంతో క్యాబినెట్ సమావేశం వాయిదా వేయాలని సీఎం నిర్ణయించారు. ఈనెల 28న మధ్యాహ్నం 2 గంటలకు క్యాబినెట్ భేటీ- నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## ఐదోరోజూ సాగని పార్లమెంట్

జరపనున్నట్లు తెలిపారు. సభ ప్రారంభమైన వెంటనే, ప్రతిపక్ష సభ్యులు బీహార్‌లో ఎస్ఐఆర్ సవరణ అంశాన్ని లేవనెత్తడానికి యత్నించారు. వారిలో చాలా మంది నినాదాలు చేపట్టారు. స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగించేందుకు అనుమతించమని చెప్పారు. ప్రతిపక్షాలు సభలో నినాదాలు చేపట్టడంతో పాటు- ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో సభను మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదా వేశారు. ముందుగా సభ ప్రారంభమైన వెంటనే తమిళనాడు నుండి కొత్తగా ఎన్ని-కై-న కమల్‌హాసన్, రాజాతి, ఎస్.ఆర్.శివలింగం, పి.విల్సన్‌లు ప్రమాణస్వీకారం చేశారు. బీహార్ ఎస్ఐఆర్ సహా వివిధ అంశాలపై చర్చను డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీ-సులను డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ రారు తిరస్కరించారు. ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలసకార్మికులపై వివక్ష, భారత్ -యుకెల మధ్య టిఎస్ఎ ఒప్పందం వంటి వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ రూల్ 267 కింద 28 నోటీ-సులిచ్చారు. మధ్యాహ్నం 12గంటల వరకు సభ వాయిదా పడింది. వాయిదా అనంతరం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడటానికి యత్నించారు. కానీ ప్రతిపక్ష ఎంపిల నిరసనల మధ్య రాజ్యసభ సోమవారానికి వాయిదా పడింది.

## అశ్లీల కంటెంట్ యాప్‌లపై నిషేధం

చేసే కంటెంట్ విషయంలో బాధ్యతయుతంగా ఉండాలని పేర్కొంది. చట్టాలను ఉల్లంఘించే కంటెంట్‌ను ప్రసారం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఉల్లు, ఎఎల్‌టిటి, బిగ్ షాట్స్, బూమెక్స్, నవరస లైట్, గులాబ్ యాప్, కంగన్ యాప్, బుల్ యాప్, జల్వా యాప్, వావ్ ఎంటర్-టైన్‌మెంట్, లుక్ ఎంటర్-టైన్‌మెంట్, హిట్ ప్రైమ్, ఫినియో, షో ఎక్స్, సోల్ టాకీస్, అడ్డా టివి, హాట్‌ఎక్స్ విఐపి, హల్‌చల్ యాప్, మూడ్‌ఎక్స్, నియాన్‌ఎక్స్ విఐపి, ఫ్యుగి, మోజ్‌ఫిక్స్, -ట్రైప్లిక్స్ వంటివాటిని నిషేధించారు.దేశంలో అశ్లీల కంటెంట్‌పై నిషేధం ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఏదో ఒక మార్గంలో ఆ కంటెంట్‌ని ప్రసారం చేస్తున్నారు కొందరు. కొందరైతే.. అశ్లీల కంటెంట్ కోసం ఏకంగా యాప్స్‌ని తయారు చేసి.. దాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు.

## డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణ

సహకారం తీసుకుంటామన్నారు. వాణిజ్యం, ఏఐ సాంకేతికత, సైబర్ సెక్యూరిటీలో కూడా కలిసి పనిచేయాలని ఆ దేశ ప్రతినిధుల బృందాన్ని మంత్రి కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్రాండెడ్ మద్యం ఉత్పత్తి రంగాల్లో తెలంగాణ ముందంజలో ఉందని.. తమతో కలిసి పనిచేసే విషయాన్ని పరిశీలించాలని మంత్రి సూచించారు. సెప్టెంబరులో తమ దేశం సందర్శించాలని శ్రీధర్‌బాబును ఎస్టోనియా రాయబారి మ్యారియే లూప్ కోరారు. తమ అధికారుల బృందం వచ్చి.. విద్య, ఈ-గవర్నెన్స్, ఏఐ, రోబోటిక్స్‌లో పరస్పరం సహకారంపై చర్చిస్తుందని మంత్రి తెలిపారు. సమావేశంలో ఐటీ-, పరిశ్రమల శాఖ ప్రత్యేక సీఎస్ సంజయ్ కుమార్, మీ సేవ కమిషనర్ రవికిరణ్, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## సోనియా లేఖ ఆస్కార్ లాంటిదని అనడం దారుణం

### తెలంగాణ ఆత్మగౌరవం రేవంత్ తాకట్టు
### మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద

**హైదరాబాద్,జూలై25:** బీసీ రిజర్వేషన్ల అంశం, సోనియా లేఖపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే పట్నం వివేకానంద, బీఆర్ఎస్ నేత క్యామ్ మల్లేశ్ బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్ వ్యాఖ్యలను ఘాటుగా తప్పుబట్టారు. ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సోనియా గాంధీ రాసిన లేఖను తనకు ఆస్కార్ లాంటిదని రేవంత్ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారన్నారు. అందులో ఆమె కేవలం పవర్ పాయింట్ సమావేశానికి తాను హాజరు కాలేనన్న అంశాన్ని మాత్రమే ప్రస్తావించిందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ గాంధీ కుటుంబానికి చిరునవ్వులు పండించే ప్రయత్నంలో ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కొత్త డ్రామాకు తెరలేపారని విమర్శించారు. సీఎం రేవంత్ అసత్యాలతో బీసీలకు 42 రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసి కూడా ప్రజలను మభ్యపెడుతున్నారు. ఆయన నటనకు ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే, లేకపోతే భాస్కర్ అవార్డు అయినా ఇవ్వొచ్చు అన్నారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌ను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. సీఎం రేవంత్ లాగా బ్యాగులు మోసి రాజకీయాల్లో పైకి రాలేదని, ప్రజాసేవతోనే మేము రాజకీయాల్లోకి వచ్చాం అని అన్నారు. ఇక బీఆర్ఎస్ నేత క్యామ్ మల్లేశ్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అబద్ధాల ద్వారా అధికారంలోకి వచ్చారు. అటువంటి వారికి ఆస్కార్ అవార్డు ఇవ్వాలన్నారు. సీఎం రేవంత్ వ్యాఖ్యలు బీసీలను, సామాజిక గౌరవాన్ని అవమానించ డమేనని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, చేపలు పట్టేవారిని మంత్రి చేశాను, బట్టలు ఉతికేవారిని ఎమ్మెల్యే చేశానన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేటీ-ఆర్ వ్యక్తిత్వంపై కాంగ్రెస్ నాయకులు దూషణలు చేస్తున్నారని మల్లేశ్ మండిపడ్డారు. కేటీ-ఆర్ హీరోయిన్లకు ఫోన్ చేస్తుంటే, మీరు డోర్ దగ్గర కావలిచేస్తున్నారా..? అంటూ కౌంటర్ వేశారు. అలాగే పార్టీ మారిన నేతలపై కూడా మల్లేశ్ తీవ్రంగా స్పందిస్తూ.. అలాంటి పిచ్చికుక్కలను తొండలెక్కించి కొట్టాలి.. రేవంత్ కూడా భవిష్యత్తులో వారిపై వాత పెడతాడన్నారు.

## 2021 నుండి 2025 మధ్య ప్రధాని

థాయిలాండ్, శ్రీలంక, సౌదీ అరేబియా పర్యటనకు ఖర్చు చేసిన రూ.67 కోట్లు కూడా ఇందులో ఉన్నాయి. టిఎంసి రాజ్యసభ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ ప్రశ్నలకు విదేశాంగ మంత్రిత్వ శాఖ లిఖిత పూర్వక సమాధానమిచ్చింది. ఫిబ్రవరి 10 నుండి 13 మధ్య మోడీ ఫ్రాన్స్, అమెరికాలను సందర్శించారని, ఫ్రాన్స్ పర్యటనకు అత్యధికంగా 25 కోట్లు, అమెరికా పర్యటనకు రూ.16 కోట్లు ఖర్చు అయ్యాయని డేటా వెల్లడించింది. ఏప్రిల్ 3-6ల మధ్య థాయిలాండ్, శ్రీలంక పర్యటనలకు రూ.9 కోట్లకు పైగా ఖర్చయింది. థాయిలాండ్‌కు రూ.4 కోట్ల 92 లక్షలు, శ్రీలంకకు రూ.4 కోట్ల 46 లక్షలు). ఏప్రిల్ 22-23 మధ్య సౌదీ అరేబియాకు వెళ్లారు. ఈ పర్యటనకు రూ.15 కోట్ల 54 లక్షల 03వేల 792.47 ఖర్చయింది. మార్చి 11-12 మధ్య ప్రధాని మారిషస్‌కు, జులై 15-19 తేదీల మధ్య సైప్రస్, కెనడా , క్రొయేషియా మరియు ఘనాల్లో పర్యటించారు. జులై 2-9ల మధ్య ట్రినిడాడ్, టబాగో, అర్జెరటీ-నా, బ్రెజిల్ మరియు నమీబియాలను సందర్శించారు. కానీ ఈ బిల్లులు పూర్తికానందున ఖర్చుల వివరాలను వెల్లడించలేదు. 2024 లో, ఫిబ్రవరి 13-15 మధ్య ప్రధాని యుఎఇ, ఖతార్‌లను సందర్శించారు. ఆ సమయంలో దేశ ఖజానా 3 కోట్ల14 లక్షల30వేల 607 రూపాయలు ఖర్చు చేయగా, మార్చి 22-23 మధ్య భూటాన్ పర్యటనకు 4కోట్ల 50లక్షల27వేల 271రూపాయలు ఖర్చు చేసింది. జూన్ 13-14 మధ్య ఇటలీ పర్యటన కోసం రూ. 14కోట్ల 36లక్షల 55వేల 289 ఖర్చు చేసింది. జులై8-10 మధ్య ఆస్ట్రియా మరియు రష్యా పర్యటనల కోసం వరుసగా రూ. 4 కోట్లకు పైగా, రూ. 5 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2024 ఆగస్టు 21-23 మధ్య జరిగిన రెండు పర్యటనల కోసం ఈ క్రింది ఖర్చు చేసినట్లు- విదేశాంగ శాఖ తెలిపింది. పోలాండ్‌కు రూ.10 కోట్లకు పైగా, ఉక్రెయిన్‌కు రూ.2కోట్లకు పైగా ఖర్చు చేసింది.సెప్టెంబర్ 3-5 మధ్య బ్రూనై పర్యటనకు కేంద్రం రూ కోట్లకు పైగా ఖర్చు చేయగా సింగపూర్ పర్యటన కోసం రూ.7కోట్లకు పైగా ఖర్చు చేసింది. సెప్టెంబర్ 21-23 మధ్య అమెరికా పర్యటన కోసం కేంద్రం రూ.15కోట్ల 33లక్షల 76వేల 348 ఖర్చు చేసింది. అక్టోబర్ 10-11 మధ్య తేదీలలో లావో డిపిఆర్ పర్యటనకు రూ.3 కోట్లు- ఖర్చు చేసింది. అక్టోబర్ 22-23 తేదీలలో జరిగిన రష్యా పర్యటనకు రూ.10 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2024లో నవంబర్ 16-21 మధ్య నైజీరియా (రూ.4,46,09,640), బ్రెజిల్ (రూ.5,51,86,592) మరియు గయానాల్లో (రూ.5,45,91,495) ఖర్చయ్యాయి. డిసెంబర్ 22న కువైట్ పర్యటన కోసం రూ.2 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు- తెలిపింది. 2023లో మే 19 నుండి డిసెంబర్ 1 వరకు ప్రధాని మోడీ 11 దేశాలకు ఆరు సార్లు పర్యటించారు. ఖర్చులు జపాన్ (రూ.17,19,33,365), ఆస్ట్రేలియా (రూ.6,06,92,057), అమెరికా (రూ.22,89,68,509), ఫ్రాన్స్ (రూ.13,74,81,530, దక్షిణాఫ్రికా (రూ.6,11,37,355), యుఎఇకి రూ.4 కోట్ల 28 లక్షల 88వేల 197రూపాయలు ఖర్చైనట్లు- విదేశాంగశాఖ వెల్లడించింది.

## నియోజకవర్గాల పునర్విభజన

సెక్షన్ 26ను అమలు చేసేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈ తీర్పు ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పాలన విషయంలో గల తేడాను కూడా ధర్మాసనం ప్రస్తావించింది.జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జమ్మూ కశ్మీర్ ను కేంద్రపాలిత ప్రాంతంగా తిరిగి ఏర్పాటు- చేయడం వల్ల రాజ్యాంగంలోని 7వ భాగంలోని 3వ అధ్యాయంలోని నిబంధనలు వర్తించబోవని జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో మాత్రమే డీలిమిటేషన్ పక్రియ చేపట్టి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమన్న వాదనను కూడా కోర్టు తిరస్కరించింది. రాజ్యాంగం ఆర్టికల్ 170(3) ప్రకారం డీలిమిటేషన్ కోసం వచ్చిన పిటిషన్ ను స్వీకరించడానికి వీలు లేదని కోర్టు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం లోని సెక్షన్ 25 డీలిమిటేషన్ కు సంబంధించిన రాజ్యాంగం ఆర్టికల్ 170కి లోబడి ఉందని, దీని ప్రకారం 2026 లో చేపట్టనున్న జనాభా లెక్కల షెడ్యూల్ గణాంకాలను ప్రచురించిన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

అంతకు ముందు విచారణ సందర్భంగా పిటిషనర్ తరుపు న్యాయవాది తన వాదనలను వినిపిస్తూ, ఏపీ, తెలంగాణాలను మినహాయించి, కొత్తగా ఏర్పడిన జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోనే అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేపట్టడం అసమంజసం, రాజ్యంగ విరుద్ధమని పేర్కొన్నారు.జమ్మూ కశ్మీర్ కోసం చేపట్టిన డీలిమిటేషన్ పక్రియను ప్రస్తావిస్తూ, ఆంధప్రదేశ్ పునరవ్యవస్థీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నియమింపబడిన ఏకై-క కమిషన్ ఈ డీలిమిటేషన్ కమిషన్ అని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదించారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు జస్టిస్ జోక్యం చేసుకుంటూ, కేంద్రం ఎప్పుడు డీలిమిటేషన్ చట్టం చేసినా అది అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా వర్తింపజేయాలన్నది మీ ఉద్దేశ్యమా అని న్యాయవాదిని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తరుపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం. నటరాజ్ తన వాదనలో ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను ఎత్తిచూపారు. ఈ రాష్ట్రాలు డీలిమిటేషన్ పక్రియకోసం 2026 జనాభా లెక్కలవరకూ వేచి ఉండవలసిందేనని పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది పెద్దఎత్తున చేపట్టవలసిన కసరత్తు అనీ, రాత్రికి రాత్రే దీనిని చేపట్టలేమని నాగరాజ్ వాదించారు. 2022లో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం తుది ఉత్తర్వులు జారీ చేసింది.

ఏపీ పునర్‌వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. జమ్ముకశ్మీర్‌లో పునర్విభజన చేసే సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ..170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలో సెక్షన్ 26కి పరిమితి ఉందని తెలిపింది. కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్న పిటిషనర్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను మినహాయించడం.. ఏకపక్షం, వివక్ష కాదని స్పష్టం చెప్తూ పురుషోత్తం రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది.

## అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్

రాహుల్ గాంధీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయ్ అంటూ కేటీఆర్ ఆరోపించారు. కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించిన ఆత్మగర్జన సభలో కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు కాగితాలు ఇచ్చి నేనే ఉద్యోగాలు ఇచ్చినట్లు- రేవంత్ రెడ్డి చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. ఇది ప్రజలను మోసగించడమేనన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే వాడు నిజంగా బాధ్యత గల నాయకుడు అయితే సంపద, ఆదాయం పుడుతుందన్నారు. అలాగే, గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు.. ఇప్పటి వరకు 100 మంది విద్యార్థులు చనిపోయారు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేటీఆర్ అన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు- కేసీఆర్ కొట్లాడితే తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచం లో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నామని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. అంబేద్కర్‌ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారని.. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీ-ఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడని అన్నారు. అరకొరగా రైతుబంధు వేసి సంబరాలు చేసుకోమంటు-న్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది అని విమర్శించారు. కేసీఆర్ రైతులకు రూ.10,000 ఇస్తే తాము రూ.15000 ఇస్తామన్నారని.. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను రూ.4000 చేస్తామన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారన్నారు. అత్తకు 4,000, కోడలు 20,000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు రూ.12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పూర్తైన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్లు-, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ఉన్నవారికే ఆదాయాన్ని తెచ్చే సత్తా ఉంటు-ంది. సంపద పెంచి పేదలకు పంచే తెలివి ఉంటు-ందని అన్నారు. రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రమే టకీ టకీమని డబ్బులు పడుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు విషం పెడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇప్పటికే వంద మంది పిల్లలు బలి అయ్యారని కేటీ-ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడకు వచ్చిన రేవంత్ రెడ్డి తిన్న భోజనం ఖరీదు ఒక ప్లేటు-కు లక్ష 35 వేల రూపాయలు. అందాల పోటీ-ల్లో ఒక్క ప్లేట్ భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వానికి కనీసం వంద రూపాయలతో గురుకులాల పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్న సోయి లేదని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ గురుకులాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అద్భుతంగా పనిచేశాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెర్లు అయిన తెలంగాణలో మళ్లీ బాగు చేసుకోవాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందే అని వ్యాఖ్యానించారు.

## ప్రధాని మోడీనే అవమానిస్తారా

**పొన్నంనో...మహేశ్ గౌడ్‌నో సిఎం చేస్తారా**
**సిఎం రేవంత్ వ్యాఖ్యలకు**
**బిజెపి అధ్యక్షుడు రామ్ కౌంటర్**

**హైదరాబాద్:** రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు కాదు, భాస్కర్ అవార్డు ఇవ్వాలి.. నోబెల్ ప్రైజ్ కాదు, గోబెల్స్ ప్రైజ్ ఇవ్వాలి అంటూ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సెటైర్లు వేశారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా రామచందర్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రంగా మండిపడ్డారు. నరేంద్ర మోడీ సీఎం అయ్యే ముందు నుంచే బీసీ.. అప్పటి నుంచి ఎన్నో కులాలు బీసీల్లో కలిసిపోయినట్లు గుర్తు చేశారు. ఇక, రాహుల్ గాంధీ తల్లి తండ్రులు వేర్వేరు మతాలకు చెందినవారు, ఆయన కులం ఏంటని ప్రశ్నించారు. నిజాలు తెలుసుకుని సిఎం మాట్లాడా లన్నారు. బిసి రిజర్వేషన్లపై తప్పు పట్టించరాదన్నారు. దత్తాత్రేయని వైస్ ప్రెసిడెంట్ చేయమన్నట్టే, మేము కూడా పొన్నం ప్రభాకర్‌ను లేదా మహేష్ గౌడ్‌ను సీఎం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. బీజేపీ బీసీ పక్షపాతి.. బీసీలను పార్టీకి దూరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు.. మేము 42 శాతం రిజర్వేషన్‌కు సపోర్టు ఇస్తున్నాం.. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కేంద్రంపై నెట్టవద్దని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు. బీజేపీలో ఉన్న రెడ్డి నేతలెవరూ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా లేరని, పార్టీ లీడర్ మహేశ్వర్ రెడ్డి కూడా ఈ విషయాన్ని తెలియజేశారని రామచందర్ రావు చెప్పారు. గవర్నర్ దత్తాత్రేయ మీద రేవంత్ రెడ్డికి ప్రేమ ఉండడం సంతోషం అని రామచందర్ రావు తెలిపారు.

## బెంగాల్ తీరం దాటిన వాయుగుండం

24గంటల్లో ఉత్తర ఒడిశా, జార్ఖండ్ మీదుగా వాయువ్య, పశ్చిమ దిశగా కదిలే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తరప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా వాయుగుండం కేంద్రం వరకు ఉపరితల ద్రోణి సగటు- సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. రాగల నాలుగురోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని



వివరించింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామా బాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంన గర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, రం గారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబా ద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూ బ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయ ణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్క డ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో రాష్ట్రవ్యా ప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామా బాద్, వికారా బాద్, కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, వరంగల్, జనగాం, జయశంకర్, పెద్దపల్లి, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫా బాద్‌లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఆసిఫాబాద్ జిల్లా రవీంద్రనగర్‌లో 7.5, కౌటాలలో 7.4, లోనవెల్లి 6.7 సెంటీ-మీటర్ల భారీ వర్షపాతం నమోదైంది.

## వైభవంగా ప్రారంభమైన శ్రావణమాస మహోత్సవాలు



**వేములవాడ జులై 25 తెలంగాణ దినపత్రిక :** వేములవాడలోని ప్రసిద్ధ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాస మహోత్సవాలు నేటి నుండి వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో భక్తుల రద్దీతో కిటకిటలాడే ఈ క్షేత్రంలో, ఈసారి కూడా నెల రోజులపాటు భక్తి ఉత్సవాలకు శుభారంభం అయింది. ఈ శ్రావణ మాసంలో నాలుగు సోమవారాలు ఉండటంతో.. ప్రతి సోమవారం శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించనున్నారు. సాయంత్రం వేళ లింగార్చన కార్యక్రమం జరగనుంది.అలాగే ఐదు శుక్రవారములు మహాలక్ష్మీ అమ్మవారికి మరియు శ్రీ రాజరాజేశ్వరి దేవికి షోడశోపచార పూజలు ఘనంగా నిర్వహించబడతాయి. ఈరోజు తొలి శుక్రవారం కావడంతో, శ్రీ లలితా సహస్రనామ చతుష్షోపచార పూజలు వేద మంత్రోచ్చారణల మధ్య ఆలయ అర్చకులు చక్కగా నిర్వహించారు. దీనితో అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులు కోడె మొక్కులు చెల్లించడమే కాక, స్వామివారికి అభిషేకాలు, అన్న పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. వచ్చే నెల 9న రాఖీ పౌర్ణమి సందర్భంగా ఋగ్వేద, యజుర్వేద ఉపాకర్మ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వేదపాఠశాలల వేదపండితుల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు సాగనున్నాయి. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో నెల రోజులపాటు జరిగే ఈ శ్రావణమాస మహోత్సవాలు భక్తులను ఆధ్యాత్మికంగా అలరించనున్నాయి.

## కోటిలింగాల శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామీ ఆలయ కమిటీ చైర్మన్ గా పూదరి రమేష్



**వెల్గటూర్ జూలై 25(తెలంగాణ పత్రిక) :** వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వరస్వామి ఆలయ కమిటీ చెర్మన్ గా పుదారి రమేష్ ని నియమించడం జరిగింది. ఈ నియామకపు పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. నాపై నమ్మకం తో నియామకానికి సహకరించిన, రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి, ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శైలందర్ రెడ్డి కి, మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి కి మండల కాంగ్రెస్ నాయకులకు, నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదలు తెలిపారు. నేను ఎల్లవేళలా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాను. పుదారి రమేష్

నాపై నమ్మకం తో కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వరస్వామి చైర్మన్ గా పదవి ఇచ్చినందుకు నేను ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తన్నారు. అదే విదంగా గతంలో కిషనరావుపేట శ్రీ నాగపెల్లి లక్ష్మి నరసింహ స్వామి టెంపుల్ చైర్మన్ గా రెండు పర్యాయాలు చేసిన అనుభవం కూడా ఉందన్నారు.అదేవిదంగా ఉమ్మడి వెల్గటూర్ మండల యూత్ అధ్యక్షులు గా కూడా పని చేశాను.శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ గా వెల్గటూర్ కి చెందిన గుమ్ముల వెంకటేష్ నియమించడం జరిగింది.

## మార్నింగ్ వాకర్స్ కి యోగా మ్యాట్స్ వితరణ



**వెల్గటూర్ జూలై 25(తెలంగాణ పత్రిక) :** వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ మార్నింగ్ వాకర్స్ కి యోగ మ్యాట్స్ అందజేశారు.యోగా మ్యాట్స్ ఉపయోగించడం వల్ల సౌకర్యం, భద్రత మరియు స్థిరత్వాన్ని అందిస్తాయన్నారు.ఇవి జారిపోకుండా అడ్డుకుంటు,కీళ్ళకు మద్దతు నిస్తాయనీ వ్యాయామం మరింత ప్రభావవంతంగా ఉండేలా చేస్తాయనీ అన్నారు.

కార్యక్రమంలో ఎర్రోళ్ల రాజేందర్, బందారి గంగాధర్,వేముల పరమేష్, నక్క సురేష్, గాలిపెల్లి నరేష్, గట్ల వంశీకృష్ణ, పాల్గొన్నారు.

## స్నేహా సొసైటీలో ఘనంగా అధ్యక్షుడు డాక్టర్ మహిపాల్ బర్త్ డే వేడుకలు

- మానసిక వికలాంగుల నడుమ కేక్ కటింగ్






**తెలంగాణ పత్రిక నిజామాబాద్ బ్యూరో :** నిజామాబాద్ స్నేహ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ మహిపాల్ బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.. మారుతి నగర్ లోని మానసిక వికలాంగుల పాఠశాలలో ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.. స్నేహ సొసైటీ సెక్రటరీ సిద్ధయ్య, బ్లైండ్ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి కార్యక్రమంలో పాల్గొన్నారు.. మానసిక వికలాంగుల నడుమ బర్త్ డే వేడుకలు జరిగాయి.. అనంతరం పిల్లలకు కేక్ పంపిణీ చేశారు..

## నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి ఆడ్లూరి లక్ష్మన్ పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్,కలెక్టర్ సత్యప్రసాద్





**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 25 :** జగిత్యాల పట్టణంలో బి ఎల్ ఎన్ గార్డెన్స్ లో జగిత్యాల అర్బన్ రూరల్ మండలానికి చెందిన ప్రజలకు నూతనంగా మంజూరైన తెల్ల రేషన్ కార్డులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.ఈ కార్యక్రమంలో ఆర్డిఒ మధుసూదన్,ఎమ్మార్వో లు రామ్మోహన్,శ్రీనివాస్,సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి,నోడల్ అధికారి రాజ్ కుమార్, ఎంపీడీవో లు రమాదేవి, విజయ లక్ష్మీ,సీనియర్ నాయకులు గిరి నాగ భూషణం,కోలుగురి దామోదర్ రావు, గడ్డం నారాయణ రెడ్డి,బాల ముకుందం,నక్కల రవీందర్ రెడ్డి,రౌతుగంగాధర్,ములసపు మహేష్,తాజా మాజీ సర్పంచులు,ఎంపిటిసి లు, నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్





**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 25 ( తెలంగాణ పత్రిక ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక – ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంలో భాగంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సీ డీ యం ఏ కమిషనర్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం డ్రై డే ఫ్రై డేకార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు మెప్మా సిబ్బంది ఆశా వర్కర్లతో ప్రతి వార్డులో ఇంటి యజమానులకు అవగాహన నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి ఏడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పెద్దపల్లి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని

మీ ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవలని ఇంట్లో పాత టైర్లు,డబ్బులు,కొబ్బరి బొండాలు,కులర్ డబ్బల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అని ఉన్నట్లయితే అందులో వర్షపునీరు నిల్వవుండి నీటిపై దోమలు గుడ్లు పెట్టి దోమలు అభివృద్ధి చెందుతాయని అట్టి దోమల వల్ల మలేరియా, డెంగ్యూ వంటి విషజ్వరాలు సోకి మరణాలు సంభవిస్తాయన్నారు అన్ని వార్డులో వార్డ్ ఆఫీసర్, ఆర్పీ,ఏ ఎన్ఎమ్ ఆశ వర్కర్,అంగన్వాడి కార్యకర్తలతో సమన్వయంతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందుకు వార్డు ప్రజలు సహకరించాలన్నారు కూరగాయల మార్కెట్ యజమానులు మీ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే మటన్,చికెన్ విక్రయించే వ్యాపారులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు మీ ఇంట్లో వెళ్లే చెత్తను రోడ్లపై, మురికాలువల్లో వేయకుండా తడి పొడి చెత్త గా వేరు చేసి మా మున్సిపల్ సిబ్బందికి అందచేయాలన్నారు. వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ ఆశా వర్కర్లు మెప్మా ఆర్పీలు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## పొలంలో చిన్ని కృష్ణుడి పెద్ద ప్రయోగాలు

- 150 దేశ విదేశాల వరి వంగడాలు సాగు
- నారుతో అమ్మానాన్నల బొమ్మలు, శివలింగం ఆకారం, సూర్యుడు, విజిటింగ్ కార్డు
- ఆదర్శ రైతుకు దక్కిన అనేక పురస్కారాలు



**చిన్ని కృష్ణుడు (నాగుల గంగారం)**
**ప్రకృతి వ్యవసాయం**
**చింతలూరు - నిజామాబాదు T.G**
**98664 23439**





**విఘ్నేష్, తెలంగాణ పత్రిక నిజామాబాద్ బ్యూరో :** అన్నదాత ఎవరైనా ఒక రకం పంట పండిస్తాడు.. లేదా సన్న దొడ్డు ధాన్యాలు రెండు పండిస్తారు.. నిజామాబాద్ జిల్లాలోని ఓ ఆదర్శ రైతు మాత్రం 150 రకాల వరి రకాలు పండించారు.. అవి కూడా ఇప్పటివి కాదు.. తాత ముత్తాతలు తిన్న రకాలు... అంతే కాదు.. తన మూడెకరాల పొలాన్ని ఒక ప్రయోగ శాలగా మార్చిన రూరల్ సైంటిస్ట్ అతను.. అగ్రికల్చర్ డాక్టర్ అని కూడా అనొచ్చు.. 72 ఏళ్ల వయసులో కూడా భావి తరాల మార్పు కోసం ప్రాచీన వరి వంగడాలు తెలుగు లోకానికి పరిచయం చేస్తున్న ఆదర్శ రైతు చిన్ని కృష్ణుడు పై తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం...రంగురంగుల దాన్యాల సాగు ఎరుపు రంగులో ధాన్యం..లోపల నల్లటి బియ్యం.. మరొకటి సాధారణంగా కనిపించే ధాన్యం.. లోపల మాత్రం ఎర్రని బియ్యం.. ఇలా ఎన్నో రకాలు. కొన్నింటిలో పోషకాలు చాలా ఎక్కువ. మరికొన్నింటిలో దిగుబడి ఎక్కువ. బాగా చిన్నగా ఉండేవి కొన్ని, గుండ్రంగా ధనియాల్లా కనిపించే బియ్యం రకాలు ఇంకొన్ని.. ఇవన్నీ ఎక్కడెక్కడో కాదు. ఒకేచోట పండుతున్నాయి. నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం చింతలూరుకు చెందిన నాగుల చిన్నగంగారాం నిజామాబాద్ శివారులోని గూపన్ పల్లి గ్రామంలో పూర్తి సేంద్రియ విధానంలో వీటిని పండిస్తున్నారు... ఒక్కటి కాదు ఇప్పటివరకూ 150 రకాల ప్రాచీన నాటు వరి రకాలు పండించారు.. ఈసారి 53 రకాలతో మరోసారి ప్రయోగాలు చేస్తున్నారు.. వ్యవసాయ రంగంలో నూతన ఒరవడిని సృష్టించిన ఆదర్శ రైతు చిన్ని కృష్ణుడు ఈసారి 53 రంగు రంగుల వరి వంగడాలను నాటారు.. నిజామాబాద్ పరిధిలోని గూపనపల్లిలోని చిన్ని కృష్ణుని వ్యవసాయ క్షేత్రం ఇందుకు వేదికగా మారింది.. అంతేనా ఇంకా రెండు విశేషాలు కూడా దాగి ఉన్నాయి.. ఈసారి ఒక మడిలో సూర్యుడు కిరణాలు.. మరో మడిలో ఏకంగా తన విజిటింగ్ కార్డు ఆకారం వేయబోతున్నారు.. ఇప్పటికే రంగు రంగుల నారు మడులు సిద్ధం చేశారు.. చిన్ని కృష్ణుడు..గురువు వద్ద ప్రేరణతోఒక యోగా గురువు వద్ద సేంద్రియ వ్యవసాయం ప్రాధాన్యత గురించి తెలుసుకున్న చిన్ని కృష్ణుడు.. 2007లో సేంద్రియ వ్యవసాయం మొదలుపెట్టారు. ఏకంగా 110 రకాల వరి విత్తనాలను సేకరించి సాగు చేశారు.. ఇందులో మన దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు పలు ఇతర దేశాల వరి రకాలు కూడా ఉండటం విశేషం.. తాను సాగు చేసిన వివిధ రకాల వరి విత్తనాలను ఇప్పటికే 8 రాష్ట్రాలకు చెందిన 570 మంది రైతులకు అందించారు.. సాధారణంగా ధాన్యం నుంచే మొలకలు వస్తాయి. కానీ చిన్ని కృష్ణుడు బియ్యం నుంచి మొలకలు తెప్పించి శాస్త్రవేత్తలే ఆశ్చర్యపోయేలా చేశారు. అమెరికా నుంచి తెచ్చిన కాలిఫోర్నియా రైస్, ఇటలీ నుంచి తెచ్చిన రిసోట రకం బియ్యం నుంచి మొలకలు వచ్చేలా చేసి సాగు చేశారు.. ముత్తాతలు తిన్న ఆహారం చిన్ని కృష్ణుడు అనేక వింత ప్రాచీన ఆరోగ్య విలువలు కలిగిన ముత్తాతలు తిన్న వరి రకాలను సేకరించి పరిచయం చేశారు.. అందులో కొన్నింటి గురుంచి తెలుసు కుందాం..రత్నాచోళి: పోషకాలు ఉన్న ఈ బియ్యం తింటే కండరాలు గట్టి పడతాయని చెప్తారు.మాపిళ్లై సాంబ: ఈ బియ్యం తింటే వీర్య కణాలు, అండకణాలు పెరుగుతాయని చిన్ని కృష్ణుడు చెబుతున్నారు.గంగా జపనీ గ్రీన్ బ్లాక్ రైస్: ఇది 110 రోజుల పంట. ధాన్యం, బియ్యం నల్లగా ఉంటాయి.కర్పూకౌని: ఈ బియ్యం తింటే శరీరంలోని పని కిరాని కొవ్వు కరిగి బరువు తగ్గుతారని చెప్తారు.గంగా రూబీ రెడ్ రైస్: వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఈ బియ్యం చిరుధాన్యాలతో సమానం. ఫర్ బిడెన్ రైస్: ఇది చైనా రకం. ఈ బియ్యం నీళ్లల్లో వేస్తే వండే పని లేకుండా రెండుగంటల్లో అన్నం అవుతుంది..కాలజీర: పరమాన్నం (పాయసం) స్పెషల్. పైరు ఏకంగా 5 అడుగుల ఎత్తు పెరుగుతుందిచిన్నపొన్ను: తమిళనాడు రకం.ధనియాల మాదిరిగా ఉంటాయి. పైరు 2 అడుగుల వరకు పెరుగు తుంది గంగాగోల్డెన్ బ్రౌన్స్:అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి గోల్డెన్ బ్రౌన్ రైస్ (బియ్యం) తీసుకొచ్చి వాటి నుంచి మొలకెత్తించారు. ఇది ఒక అడుగు ఎత్తు మాత్రమే పెరిగే రకం.గంగా స్వీట్ బ్రౌన్స్: ఇది ఒక అడుగు మాత్రమే పెరుగుతుంది. నష్టం తక్కువ. గింజలు త్వరగా రాలిపడవు.మెడిసినల్ రెడ్ రైస్: ధాన్యం సాధారణ రంగులో ఉన్నా.. బియ్యం ఎరుపురంగులో ఉంటాయి. ఈ బియ్యంలో 18 రకాల పోషకాలు ఉంటాయి. ఐదేళ్లు దాటినా ఈ ధాన్యం బూజు, దుబ్బ, పురుగు పట్టదు. ఇది దేశవాళీ రకం. కుంకుమ బంతులు (బుదుమ వడ్లు): తెలం గాణలోని నల్లగొండ ప్రాంతానికి చెందినవి. దిగుబడి తక్కువ అయినా బలం ఎక్కువ. గంగా గ్రీన్ బ్లాక్ రైస్: ఇది జపాన్ నాటురకం. ధాన్యం, బియ్యం నల్లగా ఉంటాయి. దిగుబడి ఎక్కువగా వస్తుంది.రిసోట రైస్: ఇది ఇటలీ రకం. ధాన్యం లావుగా గుగ్గిళ్లలా ఉంటుంది. ప్రతి గింజకు ముల్లు ఉంటుంది..నారుతో అమ్మానాన్న.. శివలింగం.. ఆకారాలు మన దేశంలో వందేళ్ల క్రితం 40 వేల రకాల వరి విత్తనాలు ఉండేవని, వాటిలో 30 వేల రకాలు కనుమరుగయ్యాయని చిన్ని కృష్ణుడు అంటున్నారు. మిగతా రకాలను ఔత్సాహిక రైతులు కాపాడుతూ వస్తున్నారని తెలిపారు. అందులో కొన్ని దేశవాళీ రకాలు ఎంతో ప్రత్యేకమైనవని వెల్లడించారు. తనవద్ద ఉన్న 110 రకాల్లో 30 రకాలను రోజూ ఒక రకం బియ్యం అన్నం తింటున్నారు ఆయన.. చిన్ని కృష్ణుడు చేస్తున్న ప్రయోగాలు అన్నీ ఇన్నీ కావు.. అలాంటివి ఎపుడూ చూసి ఉండం కూడా.. వరి పైరుతో తల్లిదండ్రుల చిత్రం వేయించారు.. అమ్మానాన్నలపై తనకున్న ప్రేమకు చిహ్నంగా వరిపైరుతో వారి చిత్రాన్ని ఆవిష్కరించారు.. మొదట.. తన తల్లిదండ్రులు భూదేవి, ముత్తెన్న చిత్రాలను ఎకరం విస్తీర్ణంలో బొమ్మ గీయించారు. అనంతరం బంగారు గులాబీ, పంచరత్న, చింతలూర్ సన్నాలు రకం వరి వంగడాలతో వరినారు పెంచారు. 24 రోజుల తర్వాత కూలీలతో నిర్దేశించిన స్థానాల్లో నాట్లు వేయించారు. పంట కోతకు వచ్చేకొద్దీ చిత్రాలు మరింత స్పష్టంగా కనిపించాయి.. డ్రోన్ నుంచి తీసిన ఫొటోలు వీడియోలు చూసి అంతా ఆశ్చర్యపోయారు.. మరోసారి శివ లింగం ఆకారం దేవాలయం కూడా వరి నారుతో వేశారు.. అప్పుడు అనేక మంది జనాలు భక్తులు స్కూల్ పిల్లలు అక్కడికి వెల్లి ఆ ఆలయం ఆకారం లోపల శివ లింగాన్ని దర్శించుకొని వెళ్లారు..చిన్ని కృష్ణుడి కి ఎన్నో పెద్ద అవార్డులునిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రకృతి వ్యవసాయదారుడు చిన్ని కృష్ణుడు అనేక అవార్డులు జాతీయ స్థాయి పురస్కారాలు అందుకున్నారు.. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, భరత్ వరల్డ్ రికార్డ్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డులను అందుకున్నాడు. దీంతో పాటు తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో కోహినూర్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జై ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేష నల్, ట్రెజర్ వరల్డ్ రికార్డ్స్, గ్రాండ్ వరల్డ్ రికార్డ్స్, ఫ్రీడమ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఫోకస్ వరల్డ్ రికార్డ్స్, గ్లోరీ వరల్డ్ రికార్డ్స్, విశ్వం వరల్డ్ రికార్డ్స్, గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరమ్, స్టేట్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా, డైమండ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అనే మరో 11 అవార్డులను హైదరాబాద్లో ఒకే వేదికపై ప్రదానం చేశారు.. ఇలా మొత్తంగా చిన్ని కృష్ణుడికి అనేక అవార్డులు వరించాయి...

## ప్రభుత్వానికి బీజేపీ ఎమ్మెల్యే అల్టిమేటం

- దీపావళి వరకూ 3500 ఇళ్లు లబ్ధిదారులకు అందించాలి

లేకపోతే పేదలతో ఉద్యమిస్తాం

- నిజామాబాద్ బీజేపీ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా





**తెలంగాణ పత్రిక – నిజామాబాద్ బ్యూరో :** నిజామాబాద్ బీజేపీ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు.. నిజామాబాద్ లో దీపావళి వరకూ 3500 ఇళ్లు లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పేదలతో ఉద్యమిస్తామని హెచ్చరించారు.. నిజామాబాద్ బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దన్ పాల్ మీడియాతో మాట్లాడారు.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా.. ఒక్క డబుల్ బెడ్ రూమ్ పంపిణీ చేయలేదని విమర్శించారు.. దీపావళి వరకూ పంపిణీ చేయకపోతే పేదల తో కలిసి ఉద్యమిస్తామని వార్నింగ్ ఇచ్చారు.. నిజామాబాద్ నగరంలో సుమారు 40 వేల మంది పేదలు ఇల్లు లేని వారు ఉన్నారని వెల్లడించారు.. నాగారంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం నిత్యం తన క్యాంప్ ఆఫీస్ కు 20 దరఖాస్తులు వస్తున్నాయని చెప్పుకొచ్చారు.. నాగారంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని అన్నారు.. ఇప్పటికే పలుసార్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. నిజామాబాద్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 8,627 దరఖాస్తులు అందాయని, ఇందులో 1,732 అర్హత సాధించగా 483 ఇళ్ల నిర్మాణాలకు మార్కింగ్ వేశారని గుర్తు చేశారు. 89 ఇల్లు బేస్మెంట్ వరకు పూర్తయ్యాయని తెలిపారు.. మీడియా సమావేశంలో జిల్లా న్యాలం రాజు, స్రవంతి రెడ్డి, నాగోల్ల లక్ష్మీనారాయణ, నారాయణ యాదవ్, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు..

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# సిపిఐ కొత్తగూడెం టౌన్ కార్యదర్శిగా,కంచర్ల జమ్మలయ్య

■ సహాయ కార్యదర్శిగా, మునిగడప వెంకటేశ్వర్లు నియామకం





**కొత్తగూడెం ఆర్ సి జూలై 25 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. కొత్తగూడెం పట్టణ. 27వ మహాసభలు. ఘనంగా నిర్వహించిన. సిపిఐ జిల్లా కార్యవర్గం. ఈ యొక్క సమావేశంలో. సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శిగా. తెలంగాణ ఉద్యమకారుడు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న వ్యక్తి. కంచర్ల జములయ్యని. టౌన్ కార్యదర్శిగా. ఎన్నుకోవడం జరిగింది. సహాయ కార్యదర్శిగా. మునిగడప వెంకటేశ్వర్లు. వీరి ఇరువురిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రానున్న రోజుల్లో. స్థానిక సంస్థ ఎన్నికల్లో. సిపిఐ పార్టీ బలోపేదనకై. కలిసికట్టుగా పనిచేసీ. కొత్తగూడెం పట్టణంలో. కార్పొరేషన్ పై సిపిఐ జెండా ఎగర వెయ్యాలని. స్థానిక శాసనసభ్యులు కోనమనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. వారి సందర్భంగా. మాట్లాడుతూ. సిపిఐ పార్టీ అధినాయకత్వం. మా మీద నమ్మకంతో. మా కిచ్చేనా బాధితులను సమిష్టిగా ఎదుర్కొని. పార్టీని ముందుండి నడిపించడంలో. మా వంతు భాగ్యస్వాములై. వచ్చిన వారిని కలుపుకొని. పార్టీ శ్రేయస్సు కొరకు పని చేస్తామని. వారు హామీ ఇవ్వడం జరిగింది. యొక్క కార్యక్రమంలో. సహాయ కార్యదర్శిగా. మాచర్ల శ్రీనివాస్. పిడుగు శ్రీనివాస్. నేరెళ్ల రమేష్. ప్రజా సంఘాల నిర్మాణ కార్యదర్శిగా. గడ్డం నగేష్ ను ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా. ఒకటవ టౌన్ కార్యదర్శిగా. నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు. సహాయ కార్యదర్శిగా. కొలంపురి ధర్మరాజు. ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా. రెండవ. టౌన్ కార్యదర్శిగా. మర్రి గోపికృష్ణ. సహాయ కార్యదర్శిగా గుత్తుల శ్రీనివాస్. పార్టీ నిర్మాణ కార్యదర్శిగా. తూముల శ్రీనివాస్. పార్టీ నిర్మాణ కార్యదర్శులుగా. మండల రాజు. ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మూడవ టౌన్ కార్యదర్శిగా. మహమ్మద్ యూసుఫ్. సహాయ కార్యదర్శిగా. పోలోజు సత్యనారాయణ చారి. మరో సహాయ కార్యదర్శిగా. బోయిన వినోద్ కుమార్ పట్టణ కౌన్సిల్ సభ్యులు. 110 మంది. కార్యవర్గం 40 మంది. సిపిఐ పట్టణ. తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నాటికి క్రిటికల్ కేర్ విభాగం పనులు పూర్తి చేయాలి

■ రామగుండం నగరంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






**పెద్దపల్లి ప్రతినిధి , జూలై 25 ( తెలంగాణ పత్రిక ) :** (రామగుండం) గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో చేపట్టిన క్రిటికల్ కేర్ విభాగం పనులను ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించారు.రామగుండం నగరంలోని గోదావరిఖని జనరల్ ఆసుపత్రి, తహసిల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరిఖని జనరల్ ఆసుపత్రి లో నూతన క్రిటికల్ కేర్ భవన నిర్మాణ పనులు పరిశీలించి ఆగస్టు 15 వరకు పనులు పూర్తి చేసి ఆసుపత్రికి అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు.ఆసుపత్రిలో గైనిక్ పోస్ట్ ఆపరేటివ్ వార్డు, ఎస్.ఎన్.సి.యూ వార్డు లను, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ ఓపి విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో అవసరమైన సిబ్బందిని నియమించామని రోగులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. రామగుండం తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి పెండింగ్ దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజూ నిర్ణీత సంఖ్యలో దరఖాస్తులను డిస్పోస్ చేసే విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, డా.రాజు, తహసిల్దార్ ఈశ్వర్ , తదితరులు పాల్గొన్నారు.

# వరి పొలంలో నానో డి.ఏ.పీ ఎరువుల వినియోగ ప్రదర్శనలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి




**సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) జూలై 25 :** ప్రస్తుత వ్యవసాయ రంగం లో వస్తున్న మార్పులకు అనుగుణంగా నూతన సాంకేతికతను రైతులు అందిపుచ్చుకోవాలి అని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికార యంత్రాంగం ,కోరమాండల్ సంస్థ సంయుక్తంగా ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం పెంబట్ల ఆధ్వర్యంలో గ్రామ రైతుల మొక్క జొన్న పంట క్షేత్రం లో నానో డీ.ఏ.పి. డెమో స్ప్రే చేయించడం జరిగింది.జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ రైతు సోదరులు విరివిగా రసాయన ఎరువులు వాడడం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతిని, పంట చీడపీడలు తట్టుకునే శక్తి తగ్గిపోతుందని, దిగుబడుల పై ప్రభావం చూపుతుందని తెలియజేశారు.నేల సారం తగ్గిపోవడమే కాకుండా రైతులపై ప్రభుత్వాలపై అధిక వ్యయభారం పడుతుంది కావున, రైతులు నూతన సాంకేతికత తో వచ్చిన నానో డీఏపీ స్ప్రే చేసుకోవడం వల్ల ఎరువుల వృధా తగ్గి, ఎరువులు పూర్తి స్థాయిలో వినియోగంలోనికి వస్తాయని తెలియజేశారు.కోరమాండల్ సంస్థ సీనియర్ జోనల్ మేనేజర్ సజన్ మాట్లాడుతూ రైతుల అభ్యున్నతి కొరకు వ్యవసాయ అధికారుతో కలిపి కోరమాండల్ సంస్థ నిరంతరం శ్రమిస్తుందని తెలియజేశారు.కోరమాండల్ జగిత్యాల జిల్లా మేనేజర్ సురేష్ మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు చేసుకొని వ్యవసాయ అధికారులు సూచించిన మోతాదు లోనే ఎరువుల వినియోగం జరపాలని, ప్రతి రైతు రసాయన ఎరువుల కొనుగోలు ఆధార్ అనుసంధానం తో తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్ , వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి నాయక్ (ఏ.డి.ఏ),మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి , కోరమాండల్ సంస్థ సీనియర్ జోనల్ మేనేజర్ సజన్ , సీనియర్ అగ్రానమిస్ట్ వినోద్ , ఆంజనేయులు ఏ ఈఓ,కోరమాండల్ సంస్థ ప్రతినిధులు సురేష్, విష్ణు సాయి సం పత్ , మహేష్ , అగ్రోస్ రైతు సేవకేంద్రం పెంబట్ల ఆరె మహే ష్, ఆరె మనోహర్ గ్రామ రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణ తొందరగా పూర్తి చేసి భీమదేవరపల్లి మండలం రైతాంగానికి సాగునీరు అందించాలి



**భీమదేవరపల్లి మండల ప్రతినిధి: జులై 25, (తెలంగాణ పత్రిక):** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసి బలాన్ని పెంచుకుంటాం రాజీవ్ యువ వికాసం అర్హులైన లబ్ధిదారులకు నిధులు విడుదల చేసి ఆదుకోవాలి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో తక్కువ కేటాయించి. నిధులు కేటాయించి...జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం నిర్వీరం సిపిఐ భీమదేవరపల్లి మండలం ముఖ్యుల సమావేశం కవ్వంపల్లి కిషన్ అధ్యక్షతన వంగరలో జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి. కర్రె బిక్షపతి హాజరై మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు కు భూసేకర నా తొందరగా చేసి మండల రైతందానికి సాగునీరు అందించాలని గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేయడం వల్ల రైతాంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగినది... కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులను దృష్టిలో పెట్టుకొని.. భూసేకరణ చేసి డబ్బులు అందించి సాగు నీరు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి. కర్రె బిక్షపతి ప్రభుత్వం డిమాండ్ చేశారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ ఎక్కువ గ్రామాలలో.. తమ అభ్యర్థులను నిలిపి గెలిపించుటకు కృషి చేస్తామని స్థానిక ప్రజలు ప్రజా సమస్యలపై పోరాటం చేసే కమ్యూనిస్టులను ఆదరించాలని కర్రె..బిక్షపతి విజ్ఞప్తి చేశారు.42 శాతం బీసీలకు.బీసీ రిజర్వేషన్ స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం.. కృషి చేయడం అభినంద నియమని.. కేంద్ర ప్రభుత్వం తొందరగా పార్లమెంట్లో 9వ షెడ్యూల్లో చేర్చి..అనుమతి ఇచ్చి తమిళనాడు ప్రభుత్వం వలె తెలంగాణ రాష్ట్రానికి కూడా అనుమతి ఇవ్వాలని బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సిపిఐ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ..రాజీవ్ యువ వికాస కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలకు డబ్బులు విడుదల చేసి ఆదుకోవాలని కోరారు జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం నకు కేంద్ర ప్రభుత్వం ప్రతి బడ్జెట్లో నిధులు తక్కువ కేటాయించి పేదలను మరింత పేదలుగా దిగజార్చి వారి జీవన విధానంపై పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని రైతులు వ్యవసాయ సబ్సిడీలు ఎత్తివేసి రైతంగంపై తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ. వ్యవసాయ కూలీలకు ప్రతి సంవత్సరం బడ్జెట్లో ఎక్కువ నిధులు కేటాయించేది పోయి తక్కువ కేటాయించడం వల్ల పేదరికం మరింత పేదలుగా పెరుగుతున్నారని. కేంద్ర ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా భారత దేశఆర్థిక వ్యవస్థ నాలుగో స్థానంలో కొనసాగుతుందని తెలపడం సిగ్గుచేటని దేశంలో ధనవంతులు మరింత ధనవంతులుగా పేదలు మరింత పేదలుగా దేశవ్యాప్తంగా లెక్కలు తెలియజేస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం గమనించాలని ఆదరి శ్రీనివాస్ కోరారు ఈ సమావేశంలో తెలంగాణ.మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి మంచాల రమాదేవి.. సిపిఐ మండల కార్యదర్శి ఆదరి రమేష్.. నాయకులు టేకుమట్ల కుమారస్వామి.. శ్రీనివాస్ .. సుంచు కుమార్.. తరిగోప్పల ఉమా తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అవార్డు గ్రహీత హకీమ్ కు ఘన సన్మానం

■ బాన్స్ వాడ డివిజన్ మాల సంఘం ఆధ్వర్యంలో



**పోతంగల్ తెలంగాణ పత్రిక జూలై 25 :** పోతంగల్ మండలంలోని జల్లాపల్లి ఫారం గ్రామానికి చెందిన డాక్టరేట్ గ్రహీత సామాజిక సేవ కార్యకర్త ఏంఏ.హకీమ్ కు బాన్స్ వాడ మాల సంఘం డివిజన్ అధ్యక్షులు మిర్జాపూర్ చిన్నసాయన ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి మాల నాయకులు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమం సందర్భంగా చిన్నసాయన్న మాట్లాడుతూ.... కోటగిరి ఉమ్మడి మండలానికి చెందిన వ్యక్తికి డాక్టరేట్ అవార్డు రావడం చాలా సంతోషకరమని కొనియాడుతూ, శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి మండలంలోని పేద కుటుంబాలకు పేద విద్యార్థులకు ఆయన వంతు సహాయ సహకారాలు అందిస్తూ వారి కుటుంబాల ఆశీర్వాదాలు పొందుతున్నారని గుర్తు చేశారు. కులాలకు మతాలకు అతీతంగా సేవచేసి ప్రతి కుటుంబంలో ఒక దేవుడిగా నిలిచిపోతున్నారని అన్నారు. ఆయన సేవలు ఉమ్మడి మండలాల్లోని ప్రతి గ్రామంలో ఆయన సేవలు ఉన్నాయన్నారు. చిన్న ఆపద వచ్చిన సామాజిక సేవ కార్యకర్త హకీమ్ ను కలుసుకొని సహాయం పొందాలని కోరుకుంటున్నారని గుర్తు చేశారు. మాల సంఘం నాయకులు ఆయన వెంటే ఉంటూ ఆయన సేవలో పాలుపంచుకొని ప్రతి కార్యక్రమంలో పాల్గొంటామన్నారు. కార్యక్రమంలో కోటగిరి మాల సంఘం అధ్యక్షుడు దండు భూమేష్ బాన్సువాడ డివిజన్ ప్రధాన కార్యదర్శి పుప్పల సైదయ్య డివిజన్ జయింట్ సెక్రెటరీ బ్యాగరి రాములు పాలగంగారం యువ మైనార్టీ నాయకుడు యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ప్రభుత్వ ఆసుపత్రిలో తొలగించిన కార్మికుల్ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

■ కలెక్టర్ కి ప్రత్యేక విజ్ఞప్తి చేసిన ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ కదారి సునీల్



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 25 ( తెలంగాణ పత్రిక ) :** గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు నలుగురిని ఆకరణంగా తొలగించడాన్ని ఏ ఐ టి యు సి తీవ్రంగా ఖండిస్తుందని వెంటనే తొలగించిన కార్మికుల్ని నలుగురిని విధుల్లోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. ఏఐటీయూసీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కదారి సునీల్ మాట్లాడుతూ విధులనుంచి తొలగించడం వల్ల ఆ కార్మికులు వారి కుటుంబాల జీవనాధారం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆర్డర్ పాస్ చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్టు టెండర్ ముగిసిందనే సాకుతో కార్మికుల్ని తీసుకోవట్లేదని కాంట్రాక్టర్ ఉన్నా లేకున్నా టెండర్ వచ్చిన రాకున్నా కార్మికుల్ని తీసివేసే హక్కు ఎవరికీ లేదని ఉద్యోగ భద్రత కార్మికుల హక్కుఅని దానిని కాపాడుకోవడానికి కార్మికులను ఐక్యం చేసి తొలగించిన కార్మికుల్ని విదులో తీసుకోకపోతే తీవ్ర ఆందోళనలు ఉధృతం చేయాల్సి వస్తుందని కదారి సునీల్ తెలియజేశారు. కనీస వేతనాలు ఉద్యోగ భద్రత చట్టబద్ధ హక్కులకై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# ఎరువుల సరఫరా లో విఫలం అవుతున్న పాలకులు




**తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై25 :** వ్యవసాయ పనుల్లో బిజీగా ఉండవలసిన రైతన్నలు యురియా బస్తాల కోసం వెళితే తల్లాడ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ)వద్ద ఉదయం ఏడు గంటల నుండి యూరియా బస్తాల కొరకు వేచి చూస్తున్నారు. రాత్రి కురిసిన వర్షంనికి పత్తి, మొక్కజొన్న పంటలకు ఎరువులు వేసుకోవాలని రైతులు భారీగా సొసైటీ గోదాం వద్దకు చేరుకున్నారు. ఒక్కో రైతుకు ఒక బస్తా యూరియా కూడా ఇవ్వడానికి సరిపోదని సొసైటీ సిబ్బంది తెలిపారు. ఖరీఫ్ సీజన్లో పంటలకు సరిపడా యూరియా నిల్వలను రాష్ట్ర ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడి%శీ%దని పలువురు రైతులు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.ఉదయం వచ్చిన లారీ లోడు 400యూరియా కట్టలు వొస్తే కేవళం 200కట్టలు మాత్రమే తల్లాడ కు మిగిలినవి మిట్టపల్లి సొసైటీకి అనడం తో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రం తల్లాడ సొసైటీ పెద్దది కావడంతో రైతులు ఎక్కువగా తరలి వచ్చారు ఇందులో భాగంగా బీజేపీ నాయకులు ఆపద వెంకటరామారావు రైతులతో కలిసి సొసైటీ వద్ద ధర్నా నిర్వహించారు.వచ్చిన యూరియా లోడ్ మొత్తం రైతులకు అందించాలని రైతులకు సరిపడా యూరియా అందించాలని ప్రభుత్వం దీనిపైస్పందించి రైతులకు సహాయ పడాలని తెలిపారు.చివరగా తల్లాడ వ్యవసాయ అధికారి.పోలీస్ శాఖ సమక్షంలో వొచ్చిన లోడ్ యూరియా ను రైతులకు విక్రయించారు...ఇందులో సుమారు 500మంది రైతులుపల్గొనారు

# ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి ముప్పు

■ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్






**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 25 ( తెలంగాణ పత్రిక ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగాశుక్రవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ పారిశుధ్య పనులను పరిశీలించి పర్యావరణానికి ముప్పు కలిగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి, ప్లాస్టిక్ వద్దు బట్ట సంచులే ముద్దు అనే దిశగా పట్టణ ప్రజలు బట్ట సంచులను వాడాలని తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా ముందుకు సాగాలని పట్టణ ప్రజలకు ఈ సందర్భంగా తెలియజేశారు.దానిలో భాగంగా పెద్ద చెరువు వద్ద పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను జెసిబి ద్వారా తొలగించి పట్టణ పరిశుభ్రతకు తోడ్పడాల్సిందిగా పట్టణ వాసులకు పేర్కొన్నారుఅలాగే స్వచ్ఛ శుక్రవారం లో భాగంగా స్థానిక 11వ వార్డు శాస్త్రి నగర్ లో ఫ్రైడే డ్రై డేకార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు తమ తమ ఇళ్లలోని నిల్వ ఉన్న నీటిని ,ప్లాస్టిక్ వ్యర్థాలను తమ వంతుగా తొలగించి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, వాట్ ఆఫీసర్ దివ్యభారతి , ఏ ఎన్ ఎమ్,లు శానిటేషన్ సిబ్బంది శ్రావణ్ కుమార్ ,రాజ్ కుమార్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వైరా శాసనసభ్యులు. మాలోత్ రాందాస్ నాయక్. జన్మదినాన్ని పురస్కరించుకొని,పాల్వంచ మండల కేంద్రంలో కేక్ కట్ చేసిన

■ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్



**కొత్తగూడెం ఆర్ సి జూలై 25 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండలం కేంద్రంలోని.పాల్వంచ టౌన్ పూర్ణ సెంటర్ నందు కేటీపీస్ 6 వ దశ నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో జననేత బంజారా ముద్దుబిడ్డ వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్, పాల్వంచ టౌన్ అధ్యక్షులు నూకల రంగారావు, పాల్గొని రాందాస్ నాయక్,కి జన్మదినం శుభాకాంక్షలు తెలియజేసి ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఆధ్వర్యంలో కేటీపీఎస్ 6 వ దశ నిర్మాణ కార్మికులకు ఉద్యోగ అవకాశాలుగా వస్తాయని సీఎం, దృష్టికి మీ సమస్యలను తీసుకెళ్తారని ఆశభావం వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు భరత్ నాయక్, శివ నాయక్, రెడ్యానాయక్,6వ దశ నిర్మాణ జేఏసీ అధ్యక్షులు హాతీరామ్ నాయక్, ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, కన్వీనర్ లక్ష్మణ్ నాయక్, కో కన్వీనర్ చంటి, సుశీల, సాలూకు, నాగమణి, కిరణ్, శివ, సాయిరాం, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లక్ష్మణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా కార్యవర్గం



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 25 :** తెలంగాణ రాష్ట్ర వికలాంగుల, మైనార్టీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను జగిత్యాల లోని బిఎల్ఎన్ గార్డెన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు ద్యావర సంజీవ రాజు, ప్రధాన కార్యదర్శి మేన్నేని రవీందర్ రావు, ఉపాధ్యక్షులు కాసం శ్రీనివాస్ రెడ్డి, రాగం రమేష్, కోశాధికారి మేన్నేని శ్రీనివాస రావు,సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు గోపాటి నరేందర్ రావు, మాకు రాజలింగం, కొప్పుల శ్రీధర్, వేముల కృష్ణ, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తిరునగరి శ్రీనివాస్, సభ్యులు మాణిక్యం గంగాధర్,బొల్లం అజయ్, శ్రవణ్ కుమార్, భోగ సాగర్,కాముని శ్రీనివాస్ ఉన్నారు.

# రోడ్ మీద చేపలు పడుతూ గ్రామస్థుల నిరసన



**ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) జులై 25 :** ఈ దృశ్యాలు ఎక్కడో మారు మూల ప్రాంతంలోని వి కావు. ఏన్కూర్ మండలం తిమ్మారావుపేట గ్రామ ప్రధాన రహదారి . మద్దులపల్లి రోడ్ గత 3 సంవత్సరాలుగా పాడవుతూ పెద్ద గుంతలు పడి చిన్న వర్షానికే భారీగా నీరు నిలిచి చెరువును తలపిస్తుంది.వాహన దారులు ఆ గుంతల్లో పడి గాయాలు అయిన కూడా రోడ్ బాగు చేసే నాధుడే లేక రోడ్లు ప్రమాదకరంగా మారాయి గ్రామస్థులు ఆ నీటిలో చేపలు పట్టే గాలాలతో నిరసన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రస్తుత ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గారు ఇదే తిమ్మారావుపేట లో రోడ్ల దుస్థితి మీద ఆవేదన వ్యక్తం చేస్తూ నిరసన కార్యక్రమాలు కూడా చేశారు.. ఇప్పుడు ఎమ్మెల్యే గా గెలిచిన రాందాస్ నాయక్ గారు రోడ్ తక్షణమే బాగు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# నవోదయ కు ఎంపికైన పిఎస్ నెహ్రూ నగర్ విద్యార్థి



**సిరిసిల్ల టౌన్ జూలై 25 (తెలంగాణ పత్రిక) :** సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థి నవోదయ విద్యాలయం లో ఆరవ తరగతికి ఎంపిక అయ్యాడు. నెహ్రూ నగర్ కు చెందిన కోడం ప్రేమ్ నవోదయకు ఎంపికయ్యాడు. విద్యార్థి కోడం ప్రేమ్ తో పాటు అతని తల్లిదండ్రులను ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కే. గణేష్ అభినందిస్తూ సత్కరించారు. హెచ్ఎం గణేష్ మాట్లాడుతూ నవోదయ సీటు లభించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఎంతో కష్టపడి చదివితే కానీ సీటు లభ్యం కాదని పేర్కొంటూ విద్యార్థిని విద్యార్థులు విద్యార్థి ప్రేమ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని, నవోదయ పరీక్ష రాసి తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రవల్లిక, చందన, కరుణ పాల్గొన్నారు.

# చెరువును తలపిస్తున్న ఏన్కూర్ సబ్ స్టేషన్



**ఏన్కూర్ ( తెలంగాణ పత్రిక )జులై 25 :** మండల పరిధిలో సబ్ స్టేషన్ వద్ద భారీగా వరద నీ చేరి వాహనాలు లోపలికి రావాలంటే ఇబ్బందికరంగా మారింది గత మూడు సంవత్సరాల నుండి వర్షపు నీరు చేరినప్పుడు సబ్ స్టేషన్ కార్యాలయం రావడానికి విద్యుత్ అధికారులకు, గ్రామ ప్రజలకు ఇబ్బందిగా మారింది త్వరగా మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులను గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

# స్ఫూర్తి ఫౌండేషన్ కు సుమారు 3500 /- విలువ చేసే విద్యాసామగ్రి వితరణ




**కల్లూరు, జులై 25 (తెలంగాణ పత్రిక):** స్థానిక అంబేద్కర్ నగర్ కు చెందిన ఉబ్బన నాగేశ్వరరావు (జూనియర్ అసిస్టెంట్ రెవిన్యూ) సతీమణి శిరీష, కూతురు శ్రీ విద్యా, కుమారుడు శ్రీ హర్ష స్ఫూర్తి ఫౌండేషన్ వారు పేద విద్యార్థుల కొరకు తలపెట్టిన ఒక పలక.... ఒక బలపం....ఒక పుస్తకం.... కార్యక్రమానికి స్పందించి తమ వంతు సహాయంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనె విద్యార్థులకు అందించమని సుమారు 3500 /- విలువ చేసే 130 నోట్ బుక్స్, 130 పెన్నులు, 130 పెన్సిల్స్ ను శుక్రవారం ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కి అందజేశారు. ఒక పేద విద్యార్థిగా పలక,బలపం, పుస్తకం కొనలేక ఆనాడు మేము పడిన ఇబ్బంది, ప్రస్తుత అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో అ పలక, బలపం, పుస్తకానికి ఎవరు ఇబ్బంది పడకూడదని మానవతా దృక్పథంతో స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా ఒక మంచి కార్యక్రమానికి సహాయం చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని చెప్పారు. ఇంతటి గొప్ప సహాయాన్ని అందించిన నాగేశ్వరరావు కి వారి కుటుంబ సభ్యులకు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్, ప్రతినిధి వరకా రామారావు, వాలంటీర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలంగాణ ప్రభుత్వ సార్వత్రిక విద్యాపీఠం అడ్మిషన్ల గోడ పత్రిక ఆవిష్కరణ



**కల్లూరు, జులై 25 (తెలంగాణ పత్రిక) :** కల్లూరు లోని విజ్ఞాన్ విద్యానికేతన్ హై స్కూల్ నందు శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ సార్వత్రిక విద్యా పీఠం అడ్మిషన్లకు సంబంధించిన గోడ పత్రికను మండల తహాశీల్దార్ పులి సాంబ శివుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనివార్య కారణాల వల్ల గాని, ఆర్థికపరమైన కారణాల వల్ల గాని చదువు మధ్యలో మానేసి 14 సంవత్సరాలు నిండిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఈ సర్టిఫికెట్ రెగ్యులర్ సర్టిఫికెట్ తో సమానమని అన్నారు.
ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ కె. పుల్లారావు, ఉపాధ్యాయులు ఎస్.కె నాజీ, యు.పుల్లారావు, జి. రవికాంత్ పాల్గొన్నారు.

# కరేగాంలో ఉచిత వైద్య శిబిరం





**పోతంగల్ తెలంగాణ పత్రిక జులై 25 :** పోతంగల్ మండలంలోని కారేగాం గ్రామంలో హైదరాబాద్ డాక్టర్ల బృందం వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు 100 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు రమ్య సాల్విన సాయికుమార్ బోధన్ బి. అనంతయ్య చౌదరి ఎమ్మార్పీఎస్ పోతంగల్ మండల అధ్యక్షుడు ఎర్రోల్ల యాదవరావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు సన్న బియ్యం ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే

■ **కాంగ్రెస్ జిల్లా నాయకులు సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి**





**కొత్తగూడెం ఆర్ సి జూలై 25 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం క్లబ్ లో రాష్ట్ర ప్రభుత్వం మంజూరీ చేసిన పేదలందరికీ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది,ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం శాసనసభ్యులు శ్రీ కూనంనేని సాంబశివరావు, మరియు గౌరవ జిల్లా కలెక్టర్ నితేష్ వి పాటిల్, గౌరవ జిల్లా డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ మరియు గౌరవ కొత్తగూడెం తాసిల్దార్, కార్పొరేషన్ కమిషనర్, హాజరై రేషన్ కార్డులు మంజూరి పత్రాలను లబ్ధిదారులకు అందించటం జరిగింది,ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ కౌన్సిలర్ సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ హయాంలో ఒక్క పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సారధ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకుఇచ్చిన మాట ప్రకారంగా అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మరియు రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు ఎక్కించడంతోపాటుగా దేశంలో ఎక్కడా లేనివిధంగా మన తెలంగాణరాష్ట్రవ్యాప్తంగా 99 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం తోపాటు కొత్తగా 10 లక్షల మంది కుటుంబాలకు తెలరేషన్ కార్డులు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదేనని ఆయన ప్రశంసించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒకదాని వెంట ఒకటి అమలు చేస్తూ రాష్ట్రాన్ని ఇటు అభివృద్ధిలో అటు సంక్షేమంలో అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు,
ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు రావి రాంబాబు, మసూద్,తలుగు అనిల్, బాల ప్రసాద్ పాసి, లక్ష్మణ్ అగర్వాల్, జానీ, రమేష్, వెంకట్, బోస్, మా ధవ్,హైమావతి, జోగు రమాదేవి విద్య, సాయి తదితరులు పాల్గొన్నారు,

# కేంద్రమంత్రి బండి సంజయ్ నిధులతో నూకలమర్రి గ్రామంలో బోరు మంజూరు



**వేములవాడ రూరల్, జూలై,25, తెలంగాణ పత్రిక :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నిధులతో బిజెపి వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో ఈరోజు వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో బోరు బావి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు వచ్చే నిధులలో 80% కేంద్రంలోని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం నుండి వస్తున్నాయని గుర్తు చేశారు. అంతేగాక తన పార్లమెంట్ పరిధిలోని పేద విద్యార్థులకు సైకిల్ ఉచితంగా అందిస్తూ వారికి విద్యను మరింత చేరువ చేస్తున్న సంజయ్ అన్న కి నిధుల మంజూరు కి సహకరించిన జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి కి అసెంబ్లీ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు కి మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో వికాస్ రావు నాయకత్వంలో రూరల్ మండలం అభివృద్ధి పథంలో నడుస్తుంది తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ మల్లేశం మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్
ప్రధాన కార్యదర్శి వనపర్తి పరశురాములు ఉపాధ్యక్షులు పల్లికొండ నారాయణ లింగంపల్లి కుంటయ్య నూకలమర్రి గ్రామ బూత్ అధ్యక్షులు లింగంపల్లి కిషోర్ జంగం నరేష్ సీనియర్ నాయకులు బూరుగు లక్ష్మణ్ జంగం వంశీ ఉప్పుల గౌతమ్ సామోజు గౌతమ్ లింగంపల్లి అనిల్ కొత్తపెల్లి గంగాచారి కొత్తపెల్లి గంగాధర్ సుల్తాన్ శేఖర్ శ్రీరామోజు శివ సోమినేని మహేష్ సోమినేని అరవింద్ నాగుల ప్రసాద్ గుగ్గిళ్ళ ప్రశాంత్ కైరా వెంకటేష్ సుధాకర్ రాజు అనిల్ సాయి కృష్ణ ప్రభాకర్ చుక్కయ్య నూకలమర్రి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు నిలువుటద్దం గోపికమ్మ

**తెలంగాణ పత్రిక - నిజామాబాద్ బ్యూరో**



:వేల మంది మహిళలకు శిక్షణ - జీవనోపాధి కల్పిస్తున్న కపిల మహిళా సొసైటీమహిళా సాధికారత.. విద్య అక్షరాస్యత ఏదైనా రంగంలో విజయం, సమాన హోదా స్వేచ్ఛ వివిధ సామాజిక సమస్యల నుంచి ఎంతో మంది మహిళల జీవితాలలో కొత్త వెలుగులు నింపే వారు.. పది మందికి లక్ష్యం వైపు నడిపించే దీపం.. ఒక్క మాటలో చెప్పాలంటే పురుషులతో సమానంగా సక్సెస్ ఉమెన్...
నిజామాబాద్ నగరంలోని కపిల మహిళా సొసైటీ మహిళా సాధికారత కోసం గత 22 ఏళ్లుగా నిర్విరామ కృషి చేస్తోంది. ఈ సొసైటీ ద్వారా వేలాదిమంది మహిళలు వివిధ రకాల కోర్సులను నేర్చుకుని స్వయం ఉపాధితో నిలదొక్కుకుంటున్నారు.. డి ఆర్ డి ఏ ద్వారా గురుకుల డ్రెస్సుల ఆర్డర్గోపికమ్మ ఆధ్వర్యంలోని కపిల మహిళా సొసైటీ ఇప్పుడు బిజీ అయిపోయింది.. డి ఆర్ డి ఏ ద్వారా గురుకుల డ్రెస్సుల ఆర్డర్ లభించింది.. నిజామాబాద్ జిల్లాలోని 45 గురుకులాల స్టూడెంట్స్ కు చెందిన పిల్లల డ్రెస్ లు కుడుతున్నారు.. 15 ఆగష్టు టార్గెట్ విధించడంతో అంతలోపు వారికి అందించేలా పని చేస్తున్నారు... 80 మందికి పైగా కుట్టు మిషన్ లపై పని చేస్తున్నారు.. వాటితో పాటు స్కూల్ డ్రెస్సులుగ్రాడ్యుయేషన్ డ్రెస్సులు కూడా కుడతారు.. అయ్యప్ప స్వామి, హనుమాన్ మాల, వినాయక చవితి దసరా పూజా డ్రెస్ ల ఆర్డర్ లు కూడా బాగానే వస్తున్నాయి..పేద మధ్య తరగతి మహిళలు ఒంటరి మహిళలకు జీవనోపాధిఅయ్యావారు గోపిక 1991 నుంచి టైలరింగ్ లో వేలమంది మహిళలు అమ్మాయిలకు శిక్షణ ఇస్తూ, 2003లో కపిల మహిళా సొసైటీని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఈ సొసైటీ సౌజన్యంతో పాటు నాబార్డ్, నెహ్రూ యువ కేంద్ర, ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ, స్కిల్ ఇండియాలోని ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన, ఎంఎస్ఎంఈ తదితర పథకాల కింద శిక్షణ ఇస్తున్నారు. టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జ్యూట్ బ్యాగుల తయారీ, హ్యాండీ క్రాఫ్ట్స్, క్రిస్టల్ క్రాఫ్ట్, చేతి కళలు, మగ్గం వర్క్స్, జ్యూట్ బ్యాగులపై పెయింటింగ్(స్క్రీన్ ప్రింటింగ్), పేపర్ బ్యాగులు, గ్లాసుల తయారీ, ఫుడ్ ప్రాసెసింగ్, రాఖీల తయారీ, బ్యాంగిల్స్ మేకింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ తీసుకున్నవారందరికీ సర్టిఫికెట్లు ఇస్తున్నారు. పురస్కారాలు అవార్డులుగోపిక సేవలకు గాను అనేక అవార్డులు వచ్చాయి. 2007, 2017లో గోపికకు ఉత్తమ సోషల్ వర్కర్ అవార్డులు వచ్చాయి. కాగా చిన్నతరహా రుణాలు, అక్షరాస్యత, మాతాశిశు సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ తదితర కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తుండడంతో జిల్లాకు వచ్చిన కలెక్టర్లందరూ గోపికను ఆదర్శంగా చూపిస్తున్నారు..

# కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఆవరణలో వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ పుట్టినరోజు ఘనంగా నిర్వహించిన

■ **జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన. మాలోత్ బలరాం నాయక్**







**కొత్తగూడెం ఆర్ సి జూలై 25 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని. రైల్వేటేషన్ ప్రాంగణంలో. వైరా శాసనసభ్యులు. మాలోతు రాందాస్ నాయక్ గారి పుట్టినరోజు ఘనంగా నిర్వహించిన. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.అనంతరం వైరా ఎమ్మెల్యే పేర్లతో ఉన్న కాకి చొక్కాలను 200 మంది ఆటో డ్రైవర్లకు పంపిణీ చేసినారు. ఆ తర్వాత అన్నదాన కార్యక్రమంలో భాగంగా 400 పేదవారికి చికెన్ బిర్యాని ప్యాకెట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందజేసినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ కంచర్ల చంద్రశేఖర రావు, పాల్గొని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పేరుతో ఉన్న కేక్ కట్ చేసి స్వీట్లు పంచి. ఆటో డ్రైవర్లకు కాకి చొక్కాలు పంచి. ఆ తర్వాత 400 మందుకి బిర్యాని ప్యాకెట్లు ఇచ్చి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినారు. పై కార్యక్రమాలను ఉద్దేశించి భద్రాద్రి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ కంచర్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సం విధాన్ కమిటీ సభ్యులు. ఏనుగులు అర్జున్ రావు. మరో రాష్ట్ర సంవిధాన కమిటీ సభ్యులు. బాల శౌరి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు. తూము చౌదరి. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు. గుగులోత్ కృష్ణ. గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు. వాసం రామకృష్ణ. గిరిజన బంజారా సంఘ నాయకులు జుంకీలాల్. దేవ సింగ్. చుంచుపల్లి మండల అధ్యక్షులు ఆంటోని పాల్, ప్రసంగిస్తూ రాందాస్ నాయక్, కొత్తగూడెం లోనే పుట్టి ఇక్కడ పార్టీలకు అతీతంగా అనేక కార్యక్రమాలు నిర్వహించి కొత్తగూడెం ప్రజల మన్ననలు పొంది. అక్కడ వైరా నియోజకవర్గానికి వెళ్లి అక్కడి నియోజకవర్గ ప్రజల కూడా అభిమానం పొంది అనేక కష్టాలను ఎదుర్కొని వైరా నియోజకవర్గంలో నుంచి ఎమ్మెల్యే గా గెలుపు పొంది, ఆ నియోజకవర్గ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ అనునిత్యం ప్రజలతో మమేకమై వైరా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న శ్రీ మాలోత్ రాందాస్ నాయక్, పుట్టినరోజు జరుపుకోవడం మనందరం గర్వించదగ్గ విషయమని. ఆనందించదగ్గ శుభ పరిణామమని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో మరిన్ని పదవులు చేపట్టి రాష్ట్ర ప్రజానీకానికి సేవ చేసే అవకాశాన్ని ఆ దేవుడు కల్పించాలని వక్తలు ప్రసంగించినారు.. వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే, శ్రీ రాందాస్ నాయక్, పుట్టినరోజు వేడుకలు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కంచర్ల చంద్రశేఖర రావు, ఏనుగుల అర్జున్ రావు . బాల శౌరి. . తూము చౌదరి . గూగు లోత్. కృష్ణ. చింతలపూడి శేఖర్. రజాక్. శ్రీరాములు. ఎమ్మెల్యే పి ఏ, రాజేష్. షా మంతుల శంకర్.మాలోత్. బలరాం నాయక్. బోడ గణేష్. కోటి. ఎల్ హెచ్ పి ఎస్, లావుడియా ప్రసాద్. గడ్డం రాజశేఖర్. మారపాక రమేష్. అభి. అరుణ్. రతన్. శ్రీను.. కుమార్ స్వామి. గూగుల్ లో నెహ్రూ. లక్ష్మణ్. సాయి. జానకిరామ్. హుస్సేన్. వెంగళరావు. శ్రీనివాస్. హీరోలాల్. రవి. రామ్ కుమార్.
జయంత్. హతి. అనిల్. శివరాం. కొప్పుల రమేష్, రమేష్. తదితరులు పాల్గొన్నారు

# డెంగ్యూ, మలేరియాలను నివారించుటకు అవగాహన సదస్సు



**తెలంగాణ పత్రిక జులై 25 దండేపల్లి :** దండేపల్లి లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కాలానుగుణ వ్యాధులపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.స్థానిక వైద్యాధికారి డా. వంశీ కృష్ణ, సీ హెచ్ ఓ రాజరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్ లు ఫెసిలిటేటర్లుగా వ్యవహరించి మాట్లాడారు. డెంగ్యూ కారణమయ్యే ఏడిస్ దోమ ఇంటి లోపలి ఇంటి పరిసరాల్లో నేలకు అంటని పాత్రల్లో నిలిచి ఉన్న తేట నీటిలో గుడ్లు పెడుతుందని తెలిపారు. నిలువ నీటిలో కనపడే తోక పురుగులే దోమ లార్వాలని పేర్కొన్నారు. దోమ నిల్వ నీటిలోనే గుడ్లు పెడుతుందని అవి దోమలుగా మారడానికి వారం రోజుల సమయం పడుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇంటి పరిసరాల్లో కొబ్బరి బోండాలు పాత టైర్లు కుండ పెంకులు డిస్పోజబుల్ గ్లాసులు రోలు పూల కుండీలు మొదలైన వాటిలో ఏడిస్ దోమ గుడ్లు పెడుతుందని పేర్కొన్నారు. ఇళ్లలోని కూలర్ల లో కొద్ది నీరు నిల్వ ఉన్న అవి దోమల ఉత్పత్తి స్థానాలుగా మారుతాయని ఆయన తెలిపారు. డ్రై డే ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు తెలపాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, సిబ్బంది పాల్గొన్నారు ఆహారం తీసుకొనే ముందు, మలమూత్ర విసర్జన తర్వాత పద్ధతి ప్రకారం సబ్బుతో చేతులు కడుక్కోవాలని వారు పేర్కొన్నారు. శుభ్రమైన దుస్తులు తొడుక్కోవాలని, గోళ్లు పెంచుకోవద్దని తెలిపారు. అనాఫిలిస్, క్యూలెక్స్, ఏడిస్ దోమలు మలేరియా, మెదడు వాపు వ్యాధి, బోదకాలు, డెంగ్యూ, చికున్ గున్యా వ్యాధులను కలుగజేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు సూపర్ వైజర్ వసంత కుమారి, పాఠశాల ప్రత్యేక అధికారి భాగ్య లక్ష్మి, ఏ ఎన్ ఎంలు విజయలక్ష్మి, ఆశా కార్యకర్త సత్యమ్మ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

- తీరు మార్చుకుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదంటూ హెచ్చరిక
- విధులకు హాజరు కాని వారిపై చర్యలు
- తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి ఫోన్ ద్వారా ఆదేశం



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 25 (తెలంగాణ పత్రిక):** జిల్లాలోని దౌలతాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మిక పర్యటన చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు, తహసిల్దార్ కార్యాలయం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో. మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏఎన్ఎం మరియు స్వీపర్ లు తప్ప ఎవ్వరు లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి ఫోన్ ద్వారా విధులు సక్రమంగా నిర్వహించకుండా, సమయానికి ఆసుపత్రికి రాని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిఎచ్ సి మొత్తం కలియ తిరిగి అన్ని వార్డులు, మరుగుదొడ్లు ఎల్లపుడు శుభ్రంగా ఉంచుకోవాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్యం చేయడమే ముఖ్యమైన విధి అని... విధులు నిర్వహించకుండా బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ డొంక సమాధానాలు చెబితే సహించేది లేదని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలన... మండల కేంద్ర పరిధిలోని తండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పొందిన 19 మంది లబ్ధిదారులలో 9 మంది లబ్ధిదారులకు గ్రౌండింగ్ అయ్యాయని సెక్రటరీ తెలిపారు. ఇందిరమ్మ ఇందిరమ్మ లబ్ధిదారులైన బానోతు రాజవ్వ, బానోతు కమల ఇంటి నిర్మాణాలను పరిశీలించి ఆర్థికంగా ఇబ్బందుల వల్ల పిల్లర్ లేకుండా ఇల్లు నిర్మించుకున్నట్లు లబ్ధిదారులు తెలిపారు. మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ తరుచు పర్యవేక్షణ చేసి కింద బేస్ గట్టిగా ఉండి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మించాలని తెలిపారు. అలాగే మండలంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనవి అన్ని గ్రౌండింగ్ చేసి నిర్మాణం పూర్తి అయ్యేలా పనిచేయాలని ఎంపిడిఓ సయ్యద్ గఫూరు ఖాద్రిని ఆదేశించారు. తహసిల్దార్ కార్యాలయంలో.మండల తహసిల్దార్ కార్యాలయంలో భూ-భారతి రెవెన్యూ సంస్థల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను డిస్పోజల్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూ భారతి చట్టం ప్రకారం వచ్చిన అప్లికేషన్లు నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని తహసిల్దార్ చంద్ర శేఖర్ ని ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో... మండల కేంద్రంలోనీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో ఎరువుల లభ్యత గూర్చి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్ని రిజిస్టర్ లు వెరిఫై చేస్తూ స్టాక్ ఏ రోజున ఎంత మంది రైతులకు ఎరువులు అమ్మినట్లు ఆరా తీశారు. ఈ-పాస్ మిషన్ మరియు ఇతరత్రా వివరాలు సరిగ్గా లేనందున సిబ్బందిపైన ఆగ్రహం వ్యక్తం చేసి రిజిస్టర్ లో కంప్లైంట్ రాసి డిసిఓ వచ్చి పూర్తి విచారణ చేయవలసిందిగా ఫోన్ ద్వారా ఆదేశించారు. రైతులకు ఇబ్బంది కలిగేలా అక్రమంగా ఎరువులు పక్క దారీనా పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రైతులకు ఎంత భూమి ఉంది దాని ప్రకారమే ఎరువులు అమ్మాలని పూర్తి సమాచారాన్ని రిజిస్టర్ లో మెయింటైన్ చేయాలని ఏవో సాయి కిరణ్ మరియు సిబ్బందిని ఆదేశించారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాల మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శించారు. మధ్యాహ్న భోజనం ను పరిశీలించి మెనూ ప్రకారం వెజిటబుల్ కర్రీ, సాంబారు, గుడ్డు వండుతున్నట్లు సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. విద్యార్థులకు రుచికరంగా వండాలని మెనూ తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. పదవ తరగతిలో సాంఘిక శాస్రం లో డిజిటల్ క్లాస్ లలో రాష్ట్రాల గుర్తించే ప్రక్రియని పిల్లలు బాగా చేస్తున్నారని అభినందించారు. బాగా చదువుకోవాలని మ్యాపింగ్ ప్రకారం గుర్తు చేసుకుంటే సోషల్ సబ్జెక్ట్ ను సులభంగా నేర్చుకోవచ్చుని తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం.. మండల కేంద్రంలోనీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.

తరగతిలోకి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు... భోజనం రుచికరంగా ఉన్నాయా, హాస్టల్ వసతి సౌకర్యంగా ఉందా అని అడుగగా... బాగానే ఉందని తెలిపారు. బాగా చదువుకోవాలని ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వంట గదిలోకి వెళ్ళి సిబ్బందితో మాట్లాడుతూ.. వండిన ఆహారాన్ని పరిశీలించి మెనూ ప్రకారం రుచికరంగా వండాలని సిబ్బందికి సూచించారు. అనంతరం అన్ని రిజిస్టర్లు పరిశీలన చేశారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి : బిఆర్ఎస్ నాయకులు




**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** గాజుల రామారం డివిజన్ గాజుల రామారం ప్రాంతానికి చెందిన మహమ్మద్ అమీరుద్దీన్(57), జీడిమెట్ల డివిజన్ న్యూ వివేకానంద నగర్ కి చెందిన లక్ష్మమ్మ (72) లు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు ద్వారా తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మహమ్మద్ అమీరుద్దీన్ కు 2,25,000/- లక్ష్మమ్మ కు 2,00,000/- రూపాయల విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించగా శుక్రవారం చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయా డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య రక్షకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, సంపత్ మాధవ రెడ్డి, సుధాకర్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, యేసు, కుంట వేణు, చిన్నా, నవీన్, శివ నా యక్, ప్రసాద్, బి.రాధా భాయ్, డి.దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా పోచమ్మ బోనాలు



**తెలంగాణ పత్రిక,చందుర్తి మండలం జూలై 25:**(వంకాయల కార్తీక్ రిపోర్టర్)చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శుక్రవారం అంగరంగ వైభవంగా బోనాల పండుగ నిర్వహించారు. పిల్లలు అమ్మవారి, పోతరాజుల విన్యాసాలతో ఆకట్టుకున్నారు. తెలంగాణ బోనాల సాంస్కృతిక పాటలతో నృత్యాలతో పిల్లలు గ్రామ ప్రధాన కూడలిల వద్ద నృత్యాలతో ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సద్గుణ చారి మాట్లాడుతూ ..... ఆషాడ మాసంలో బోనాల పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ పండగను దేవతకు ఒక ప్రతిరూపంగా భావిస్తారు. బోనం వండి అమ్మవారికి నైవేద్యం పెడతారు. మహిళలు కొత్త మట్టి, ఇత్తడి కుండలో పాలు బెల్లం బియ్యం కలిపి వండుతారు. దీనిని వేప ఆకులు, పసుపు మరియు సింధూరంతో అలంకరిస్తారు. మహిళలు ఈ బోనాలను తలపై మోసుకొని దేవాలయంలో అమ్మ దేవతకు గాజులు మరియు చీరతో సహా బోనం నైవేద్యం పెడతారు. బోనాలు అంటే కాలిని మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ మొదలైన వివిధ రూపాల్లో పూజించడం అని వివరించారు. పాఠశాల విద్యార్థులు వివిధ వేషధారణలో బోనాలు నెత్తిన పెట్టి పోతరాజుల విన్యాసాలతో గ్రామంలోని ప్రధాన కూడలి వెంట పోచమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించారు. చిన్నప్పటినుండి మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన పెంపొందించడానికి పాఠశాలలో అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని పాఠశాల కరస్పాండెంట్ సద్గుణ చారి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రేషన్ కార్డు అనేది పేదల ఆత్మ గౌరవం

- రేషన్ కార్డు ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి
- ఆడ్లూరి లక్ష్మన్,ఎంఎల్ఏ సంజయ్,కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 25 :**జిల్లాలో నూతనంగా మంజూరైన తెల్ల రేషన్ కార్డులను లబ్ది దారులకు పంపిణీ చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.రాష్ట్ర వ్యాప్తంగా జూలై 25 నుండి ఆగస్టు 10 వరకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ మండల కేంద్రాల్లో కొనసాగుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.శుక్రవారం రోజున స్థానిక బిఎల్ఎన్ గార్డెన్ లో జగిత్యాల అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 10 వేల 017 కొత్త తెల్ల రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేసేకార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మనిషికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఇక, కొత్తగా రేషన్ కార్డు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు తాజాగా అవకాశం కల్పించిందని తెలిపారు. రేషన్ కార్డుల స్థితిని పౌరసరఫరాల శాఖ వెబ్సైట్లో తెలుసుకోవచ్చని, రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తెలంగాణ ప్రత్యేకంగా రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత రేషన్ కార్డుల పంపిణీ ఆశించిన మేర జరగలేదని ఎక్కువ సంఖ్యలో రేషన్ కార్డు దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి రేషన్ కార్డులు పంపిణీని ప్రభుత్వం మొదలు పెట్టిందని అన్నారు.జులై 25 నుంచి ఆగస్టు 10 వరకు దాదాపు 15 రోజుల పాటు రేషన్ కార్డులు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జారీ చేసిన ఆదేశాల మేరకు ఈ రోజు తెల్ల రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని మండల కేంద్రాల్లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. రేషన్ కార్డులు లేక పథకాలకు దూరంగా ఉన్న వారికి ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయంతో ప్రయోజనాలు దక్కనున్నాయని,ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత,ఆర్డీఓ మధు సుధన్, సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందిని ఏర్పాటు చేయాలి: గంధం సైదులు



**మునగాల - ప్రతినిధి, జూలై 25, ( తెలంగాణ పత్రిక)** :మునగాలలోని ప్రభుత్వ హాస్పిటల్, ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసేందుకు వచ్చిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ లాల్ నంద్ పవార్ కి మునగాలకు చెందిన సామాజిక కార్యకర్త, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం సైదులు ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఆసుపత్రిలో ఒక లేడీ డాక్టర్ పోస్ట్ తో పాటు స్టాఫ్ నర్స్ ఇతర సిబ్బందిని నియమించాలని కోరారు. ఆసుపత్రి ప్రారంభించినప్పటి నుంచి ఫర్నిచర్ లేకపోవడంతో సిబ్బంది ఇబ్బందుల గురవుతున్నారని ఫర్నిచర్ కూడా ఏర్పాటు చేసి నూతన హాస్పిటల్ లో 24 గంటల వైద్య సదుపాయం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యను విన్న కలెక్టర్ ఆసుపత్రిలో తక్షణమే పెన్ పహాడ్ మండలంలో పనిచేస్తున్న డాక్టర్ ను మునగాల ఆసుపత్రికి కేటాయించినట్లు ప్రకటించారు. స్టాఫ్ నర్స్ పోస్ట్ ను రెండు మూడు రోజుల్లో భర్తీ చేస్తామని ఆస్పత్రిలో ఏమేమి ఫర్నిచర్ అవసరం ఉందో తనకు లిస్టు రాసి పంపిస్తే వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నేషనల్ హైవే పై ఉన్న మునగాల ఆసుపత్రి లో 24 ఆస్పత్రిగా మార్చేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపించామని ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అదేవిధంగా మునగాల మసీదు ఎదురుగా అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్డు వెంటనే నిర్మాణం చేయించాలని త్వరగా నేషనల్ హైవే అథారిటీ వారితో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు సోషల్ వర్కర్ సైదులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా తెలంగాణ పత్రిక స్టేట్ ఇన్చార్జి జన్మదిన వేడుకలు



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 25 :**తెలంగాణ పత్రిక స్టేట్ ఇన్చార్జి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జగిత్యాల జిల్లా విలేఖరుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్రిక స్టేట్ బ్యూరో పురాణం సురేష్,ఉమ్మడి కరీంనగర్ బ్యూరో గంగాధరి సురేష్,జగిత్యాల పట్టణ విలేఖరులు సంద రాజశేఖర్, పిండేరు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతల మయమైన రోడ్లు పట్టించుకోని అధికారులు
## పెబిల్ సిటీ వద్ద ఆటో బోల్తా





**రాజేంద్రనగర్ ప్రతినిధి, జూలై 25,తెలంగాణ పత్రిక :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పెబిల్ సిటీ-ఇంద్రారెడ్డి నగర్ వెళ్ళే రహదారి గత 7 నెలలుగా గుంతల మయం అయింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పెద్దగా గుంతలు ఏర్పడి ట్రాలీ ఆటో బోల్తా పడింది.రోడ్డు బాగు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు తెలిపినా పట్టించుకోవటం లేదని,గుంతలపై తాత్కాలిక మన్ను వేసి ఇంకా బురదమయం చేసి, చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు ఆవేదన తెలిపారు.రెవిన్యూ పరంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అత్యధిక పన్నులు చెల్లిస్తున్నప్పటికీ రోడ్డు బాగుచేయకపోవటం బాధగా ఉందని అన్నారు. అధికారులు స్పందించి రోడ్డు బాగుచేయకుంటే బీజాపూర్ నేషనల్ హైవే ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెబిల్ సిటీ వాసులు తెలుగు వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్ గుర్రాల విష్ణు వర్ధన్ రెడ్డి, జగన్నాథ్ అసోసియేషన్ అధ్యక్షుడు రాబి నారాయణ్ సుబుద్ధి, మనీష్ గుప్తా,దివ్యమన్ అగర్వాల్, సోషల్ వర్కర్ నరేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## కాళికా మాత అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మానిక్ రావు డీసీఎంస్ చైర్మన్ శివకుమార్



**జహీరాబాద్ ప్రతినిధి జూలై 25 (తెలంగాణ పత్రిక)** :జహీరాబాద్ నియోజకవర్గం లోని మొగుడంపల్లి చౌరాస్త వద్ద గల కాళికా మాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు డీసీఎంస్ చైర్మన్ శివకుమార్ మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుకు తట్టు నారాయణ ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం మాజీ కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్ మాజీ సర్పంచ్ లు బస్వరాజ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు

## మొగడంపల్లీ మండలం మోతిమాత అమ్మ వారి ఆలయ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య

- పకేంద్రం మంజూరు కావడంతో హర్షవ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు



**జహీరాబాద్ ప్రతినిధి జూలై 25(తెలంగాణ పత్రిక)** :జహీరాబాద్ పట్టణంలోని ఉజ్వల్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్రిక సమావేశం నిర్వహించారు ఈసమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ధనసిరి మల్లికార్జున్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలో మొదటి సారిగా ఉప్పర్ పల్లీ తండా గ్రామంలో మోతిమాత అమ్మ వారి ఆలయ కేంద్రానికి వచ్చారు స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం మంజూరుకి కృషి చేయ్యాలని మంత్రి దృష్టికి తీసుకెళ్ళడంతో వారు సానుకూలంగా స్పందించి మంజూరు కి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు మంజూరు చేశారు అని వారు తెలిపారు మొగడంపల్లీ మండలంలోని ఉప్పర్ పల్లీ తండా గ్రామంలో మోతిమాత అమ్మ వారి ఆలయ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం మంజూరుకి కృషి చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యు లు దామోదర రాజనర్సింహ ఎం పి సురేష్ శెట్కార్ సెట్విన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి హర్షవ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో మాజీ యం పి పి ప్రియాంక గుండా రెడ్డి

జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి ఎస్సి సెల్ అధ్యక్షుడు గోపాల్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు చందర్ గోవర్ధన్ రెడ్డి రూప్ సింగ్ రాజు పవార్ కన్నా నాయక్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తెలుగు కిచెన్ మరియు రెస్టారెంట్ ను ప్రారంభించిన శంభీపూర్ క్రిష్ణ



**తెలంగాణ పత్రిక , కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి మియాపూర్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కమ్మని తెలుగు కిచెన్ రెస్టారెంట్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యతమైన ఆహారాన్ని అందించి ప్రజల నుండి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ పల్పునురి విష్ణు వర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ జెనరల్ సెక్రటరీ కోల్తూర్ మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ధర్మా రెడ్డి, కొసరు రవి, మరియు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం



**తెలంగాణ పత్రిక , కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ని నియోజకవర్గానికి చెందిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు సానుకూ(లంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గత పదేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగుతామని అన్నారు.

## శ్రీ సంగమేశ్వర మందిరంలో శ్రావణమాసం ప్రత్యేక పూజలు

■ ఆలయపూజారిబి.ఎన్.నారాయణరావు



**సదాశివపేట, జూలై 25, (తెలంగాణ పత్రిక ) :** సదాశివపేట పట్టణంలోని స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరంలో శ్రావణమాసం పురస్కరించుకొని 41 రోజు పాటు స్వామివారికి రుద్రాభిషేకం బిల్వార్చన ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయపూజారులు జి మోహన్ రావ్బి.ఎన్.నారాయణరావులు అన్నారు శుక్రవారం నాడు శ్రావణమాసం సందర్భంగా ఆలయంలో స్వామివారికి అడ్వకేట్ శ్రీమతి. శ్రీ .గోవర్ధన్ శాంతాబాయి దంపతులు. శ్రీధర్ వాణి దంపతులు రుద్రాభిషేకం బిల్వర్చన ప్రత్యేక పూజలు నిర్వహించిపాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పూజారులు మాట్లాడుతూనేటి నుండి వినాయక నిమజ్జనం 41 మండల రోజులపాటు స్థానిక సంగమేశ్వర మందిరంలో సామూహిక రుద్రాభిషేకాలు బిల్వర్చనలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. చేయదలచేవారు రెండు మూడు రోజుల ముందే తెలియజేసి పేరు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు ఆ సంగమేశ్వరుని కృప తో వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు ప్రజలు చల్లంగా ఉండాలని వేడుకుంటున్నామన్నారు. ఈ పూజా కార్యక్రమంలో ఓదెల సంగమేశ్వర్. కైలాస్, సుబ్రహ్మణ్యం, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును మర్యాద పూర్వకంగా కలిసిన తాటి



**తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 25 :**బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులు మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ ని వారి హైదరాబాద్ కోకాపేటలో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ పటిష్టత పై కొద్దిసేపు హరీష్ రావుతో చర్చించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు బైటి రాజేష్, వాడే నాగరాజు, వెలిశెట్టి శ్రీను, గాదెగోని వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ విద్యాలయంలో దరఖాస్తుల ఆహ్వానం

■ విద్యాలయ ప్రత్యేక అధికారి జె.లలిత



**సదాశివపేట,జూలై 25, (తెలంగాణ పత్రిక) :**సదాశివపేట మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2025.26 సంవత్సరం గాను పదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థినిలు బైపిసి . ఎంపీసీ కోర్సులు చదవడానికి దరఖాస్తులు చేసుకోవాలని విద్యాలయంప్రత్యేక అధికారి జె. జయలలిత శుక్రవారంఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కస్తూరిబా విద్యాలయంలో ఎంపీసీ.25. బైపిసి 5 సీట్లు అందుబాటులో ఉన్నాయని ఆసక్తి కల విద్యార్థినిలు ఈనెల 28 లోపుదరఖాస్తులుచేసుకోవాలన్నారు.

## సీసీ రోడ్డును ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ మెయిన్ రోడ్ లో పాదచారులకు ఇబ్బంది పడుతున్నామని గత నేల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా సదరు అధికారులతో మాట్లాడి మునిసిపల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా శుక్రవారం సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం బస్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పద్మ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాశ్ రావు శామీర్ పెట్, జి . మల్లేష్, జి . శ్రీను, హరివర్ధన్ రావు, రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కొలన్ మనోజ్ రెడ్డి, కె .రాకేష్, అంజయ్య గౌడ్, ప్రభాకర్, నవీన్, వంశీ కృష్ణ, ఎండి తారే, రాజేష్ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య





**జహీరాబాద్ ప్రతినిధి జూలై 25 (తెలంగాణ పత్రిక) :**ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు శుక్రవారం బర్దిపూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు ఆమె వెంట ఆర్డీఓ రామిరెడ్డి అధికారులు ఉన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలి



**జన్నారం భోజనపు సురేందర్ జూలై 25 (తెలంగాణ పత్రిక) :**మంచిర్యాల జిల్లా జన్నారం మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకు పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో జన్నారంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని శుక్రవారం పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. జన్నారంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక, బస్సు పాసుల కోసం తీవ్రంగా డబ్బులు చెల్లించాల్సి వస్తుందని ఎమ్మెల్యే కు వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరారు.

## సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 25 :-**ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని ఇచ్చోడ మండలం లోని ముక్రా గ్రామం లో మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లోకిడ్నీ, (సిపిఆర్)గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. రాథోడ్ నరేందర్, జిల్లా మలేరియా అధికారి డా. శ్రీధర్ పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ , డా. కిరణ్ కుమార్, ప్రశాంత్ ఏంఎల్ఎచ్పి, రాజుభాయి, పిఎచ్ఎన్, రాథోడ్ కైలాష్,సుభాష్ (ఎచ్ ఏ)ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అలాగే పి ఎచ్ ఎన్ ఆరోగ్య సిబ్బందిలు పాల్గొన్నారు.

## అఖండ జ్యోతి ప్రారంభ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న మరియు గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 25 :-**తలమడుగు మండలంలోని ఖజ్జర్ల గ్రామంలో శ్రావణ మాసం ప్రారంభ నెల సందర్భంగా శ్రీ. సద్గురు శబరీ మాత అఖండ జ్యోతి ప్రారంభ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు జోగు రామన్న తో కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కార్యక్రమాన్నీ ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు భక్తి మార్గం అలవర్చుకొని ప్రశాంత వాతావరణం కార్యక్రమలు నిర్వహించాలి అని అన్నారు.ఆ శబరీ మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.అఖండ జ్యోతి ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్..శుక్రవారం రోజు తలమడుగు మండలంలోని ఖజ్జర్ల గ్రామంలో శ్రావణ మాసం ప్రారంభ నెల సందర్భంగా శ్రీ. సద్గురు శబరీ మాత అఖండ జ్యోతి ప్రారంభ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు జోగు రామన్న తో కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం కార్యక్రమాన్నీ ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు భక్తి మార్గం అలవర్చుకొని ప్రశాంత వాతావరణం కార్యక్రమలు నిర్వహించాలి అని అన్నారు ఆ శబరీ మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు...

## మౌలిక వసతులు లేని పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలి




**భిక్నూర్ టౌన్, జూలై 25 (తెలంగాణ పత్రిక) :**భిక్నూర్ మండల కేంద్రంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ టీజీవిపి ఆధ్వర్యంలో బిక్నూర్ మండల విద్యా అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగిందిఈ సందర్భంగా బిక్నూర్ మండల అధ్యక్షులు భరత్ రాజ్ మాట్లాడుతూ బిక్నూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో సమయానికి పాఠాలు చెప్పలేకపోతున్నారు అని అలాగే కొన్ని పాఠశాలల్లో అర్హత కలిగిన టీచర్స్ లేకుండా నడుస్తున్నాయి అని మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు సరైన సమయానికి విద్య బోధన అనేది అందకుండా ఇబ్బందులకు గురి అవుతు వారి ఉద్యభ్యాసం జరుగుతుంది విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని ఏదేమైనా విద్యార్థులకు సరైన విద్య అందించని పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ ని టీజీవీపీ భిక్నూర్ శాఖ కోరడం జరుగింది సరైన నిబంధనలు పాటించని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేనియెడల బిక్నూర్ ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడించే వరకు ఊరుకోమని తెలియజేసారుఈ కార్యక్రమంలో కార్తీక్, భాను తదితరులు పాల్గొన్నారు

## సారంగాపూర్ మండలంలోని ఎరువుల,విత్తనాల పురుగు మందుల నూతన డీలర్ అసోసియేషన్ ఏర్పాటు



**సారంగపూర్ మండలం(తెలంగాణ దినపత్రిక) జూలై 25 :**సారంగాపూర్ మండలంలోని ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల డీలర్ల సమావేశం పెంబట్ల దుబ్బ రాజెశ్వర సన్నిదిలో జరిగింది. ఈ సందర్భంగా ఎరువుల డీలర్లు అసోసియేషన్ ఏర్పాటు చేశారు. సంఘ ప్రతిష్టత అభివృని కొరకై మండలంలోని అన్ని గ్రామాల డీలర్లు సమావేశమై డీలర్ల అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. సంఘ అధ్యక్షుడు యాషాల మల్లికార్జున (రేచపల్లి),ఉపాధ్యక్షుడు -ఆరే మహేష్ (పెంబట్ల) ,ప్రదాన కార్యదర్శి అప్పం స్వామి (అర్పపల్లి)
కోశాధికారి కొక్కు ఉపేందర్(సారంగాపూర్) లను ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకోవటం జరిగింద. ఈ కార్యక్రమంలో నల్ల రాము, మామిడి రాజు, జోగిని మధుకర్, దసండ్ల నరేందర్, ఇత్తడి రఘు, సాయిని తిరుపతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఇది మా అడ్డ ఖబడ్దార్

- ఏజెన్సీ గ్రామాల్లో సుంకం విధిస్తున్న కాంగ్రెస్ నాయకులు
- భూ సెటిల్మెంట్లు దందా గిరిలో వంటి కథనాల రాసేది లేదు బెదిరింపులు
- మీడియా అంటే టౌన్ లోనే ఉండాలంటూ మాజీ భర్తల వార్నింగులు
- ఏ పార్టీ అధికారంలో ఉంటే అందులో ఆధిపత్యం
- ఇటువంటి రౌడీలకు పార్టీ చోటిస్తుందా! అంటూ సీనియర్ నాయకులు మండిపాటు






**అశ్వారావుపేట జూలై 25 తెలంగాణ పత్రిక :**ఏజెన్సీలోని కొందరు నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో ఆధిపత్యం చాలా ఇస్తూ గ్రామాలలో భూ సెటిల్మెంట్లు దందగిరిలు రౌడీయిజాలు తో గ్రామస్తులను భయభ్రాంతులను గురిచేస్తూ అధికార పార్టీ మాదే మాకు అధికారులు అండదండలు ఉన్నాయంటూ మీడియాను సైతం బెదిరించే స్థాయికి చేరుకోవడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది మీడియా అంటే కేవలం టౌన్ పద్ధతిలోనే ఉంటూ అక్కడ కథనాలు మాత్రమే రాయలే తప్ప ఏజెన్సీలో విలేకరులకు పని ఏమిటి అంటూ రోడ్డుపై నిలబడి బెదిరింపులకు గురి చేయటం ఇటువంటి రౌడీలకు పార్టీ చోటిస్తుందా! ఇటువంటి నాయకులను పెంచి పోషిస్తుందా అన్న సందేహాలు సైతం సీనియర్ నాయకులు వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలోని వినాయకపురం, తిరుమల కుంట, రెడ్డిగూడెం, ఆసుపాక, నందిపాడు ,కావిడగుళ్ళ, కన్నాయిగూడెం, అనంతారం, రామన్నగూడెం. వంటి ప్రాంతాలలో కొందరు నాయకులు ముఠాలుగా ఏర్పడి అమాయక గిరిజన గ్రామాలలో చిచ్చులు పెడుతూ కుటుంబాలలో సైతం తగాదాలు సృష్టించే పరిస్థితిని ఏర్పాటు చేయడంలో వారికి వెన్నతో పెట్టిన విద్యగా మారింది ఇటువంటి విధానాలు బాధితులు మీడియాని సంప్రదిస్తే వెంటనే వారు మీడియా ప్రతినిధులపై దాడులు చేయడానికి సైతం సిద్ధంగా ఉండటం వంటి ఘటనలు నియోజకవర్గంలోని సంచలనంగా మారింది.భూ సెటిల్మెంట్లు దందా గిరి తో బిజీ బిజీ!
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మాటున దందా గిరిలు చేయటం బిజీబిజీగా కొనసాగిస్తుంటారు. వీరికి పట్టణంలోనే కాకుండా ప్రధాన నాయకులతో కూడా సంబంధాలు కొనసాగుతున్నాయని అమాయక గిరిజనులను మభ్యపెట్టి గ్రామాలలో ప్రతి చిన్న విషయాన్ని పెద్దదిగా సృష్టించి వారి వద్ద నుండి కొంత నగదును పొందే విధంగా వాతావరణాన్ని సృష్టించడంలో వీరిని మించిన వారు లేరు అంటూ ఏజెన్సీ ప్రాంతంలో భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగుతున్నాయి.మీడియాను సైతం బెదిరించే స్థాయికి ఎదిగిన నాయకుల తీరు!మండల పరిధిలోని ఉన్న గ్రామాలలో బాధితులు మీడియాను సంప్రదించి వారికి జరిగిన నష్టాన్ని వివరించేందుకు ముందుకు వచ్చిన సందర్భంలో సదరు ప్రతినిధులు సంఘటనా స్థలానికి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రహదారులను నిర్బంధించటం మీడియాకు ఏజెన్సీలో పని ఏమిటి మీరు టౌన్ లో ఉంటూ అక్కడ వార్తలు రాయాలి తప్ప గ్రామాలలో మీకు పని ఏంటి అంటూ అసభ్యంగా పదజాలను వల్లించటం వారికి వారే హీరోలని భావించటం కాంగ్రెస్ సీనియర్ నాయకులు సైతం సిగ్గుపడే విధంగా పనులు కొనసాగించడం అశ్వారావుపేట నియోజకవర్గం చేసుకున్న పాపంలా మారింది. ఇందరమ్మ రాజ్యంలో అందరికీ ఒక న్యాయమని చెబుతున్న మంత్రివర్యులు ఇటువంటి గల్లీ లీడర్లును ఎలా పార్టీలో చేర్చుకుంటున్నారు ప్రజలకి అంతుబట్టని విధంగా ఉందంటూ అశ్వారావుపేట నియోజకవర్గం ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వ పథకాలు దొంగలించడంలో వీరు కి సాటి లేరుఅశ్వారావుపేట మండల పరిధిలోని కొన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో సీతారాం ప్రాజెక్టు రైట్ కెనాల్ పనులు గత కొన్నాళ్లగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో సెరివేగంగా కొనసాగించడం జరిగింది. అటువంటి సందర్భంలో గ్రామాల్లోని మాజీ సర్పంచుల భర్తలు అప్పటి ప్రభుత్వం అధికారులు సర్వే నిర్వహించిన సందర్భంలో ఫారెస్ట్ భూములను సైతం ప్రభుత్వం భూములుగా చూపించి భారీ స్థాయిలో నష్టపరిహారాన్ని తమ బినామీ ఖాతాలో జమ చేయడం దానిని కొన్ని పత్రికలలో భారీ కథనాలు ప్రచురించడంతో అప్పటి జిల్లా కలెక్టర్ అనుదీప్ దిరిశెట్టి కొన్నాళ్లుగా రైతులు ఖాతాలను బ్యాంక్ మేనేజర్ సహకారాలతో కొన్నాళ్లగా నిలుపుదల చేయటం తదుపరి జాయింట్ కలెక్టర్ చొరవతో ఆ ఖాతాలను మళ్లీ నడిచే విధంగా చేసి భారీ స్థాయిలో కాసులు కురిపించి సుమారు 60 లక్షల రూపాయల నుండి కోటి రూపాయల మేరకు ప్రభుత్వ సొమ్మును కాజేసిన ఘనత మీరు ఖాతానే అని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజానీకం భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగించిన ఘటన లేకపోలేదు. ఇటువంటి చరిత్ర కలిగిన వారికి మాత్రమే కాంగ్రెస్ పార్టీ రాబోయే స్థానిక ఎన్నికలలో సర్పంచుల పదవల పోటీలకు చోటు కల్పిస్తుందా! తొలగిస్తుందా! అన్న సందేహాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సీతారాం ప్రాజెక్టు రైట్ కెనాల్ లో జరిగిన అక్రమాల వెలుగులు తీయగలిగితే ఇటువంటి నాయకులు భారీ సంఖ్యలో బయటపడే అవకాశం ఉంట ందంటూ అశ్వారావుపేట పట్టణ ప్రజలకు కోరుకుంటున్నారు.

# గ్రామ పరిపాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్

■ రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలి

■ అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి







**ఏటూరునాగారం(ములుగు) జులై25**
**తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**ఈ నెల 27న నిర్వహించనున్న గ్రామ పరిపాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ స్క్రీనింగ్ రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఈ నెల 27వ తేదిన జరుగనున్న గ్రామ పరిపాలన అధికారి, లైసెన్సుడ్ పరీక్షలు నిర్వహణపై రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, పంచాయతి రాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి పరీక్షను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనిర్వహిస్తున్నామని, 26 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాస్తున్నారని తెలిపారు.
అలాగే లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్ష జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేంద్రంలో వ్రాత, ప్రాక్టీకల్ పరీక్షలు అదే రోజు ఉదయం 10.00 నుండి1.00 వరకు సాయంత్రం 2.00 నుండి 5.00 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 80 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాస్తున్నారని తెలిపారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.పరీక్ష నిర్వహణలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.ప్రశ్న, జవాబు పత్రాలను పోలీస్ భద్రత నడుమ తరలించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు.మంచినీరు సరఫరా చేయాలని, మున్సిపల్, అధికారులు పరీక్షా కేంద్రాల్లో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని ఆదేశించారు.సిబ్బంది, పరీక్ష వ్రాసే అభ్యర్థులకు పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యూలేటర్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదని, నిశిత పరిశీలన తదుపరి విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు అనుమతించాలని తెలిపారు. తనిఖీ చేసే అధికారులు పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా పకడ్బంధిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, ములుగు, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, సూపరింటెండెంట్ శివకుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు



**ముస్తాబాద్ జూలై 25(తెలంగాణ పత్రిక)** :ముస్తాబాద్ మండలంలోని నామాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఖాళీగా ఉన్న సీట్ల కొరకు విద్యార్థులు పాఠశాలలో సంప్రదించి స్పాట్ అడ్మిషన్ పొందవచ్చని ప్రిన్సిపాల్ నరసింహ రాజు ఒక ప్రకటన లో తెలిపారు.

## “ఏఐబిఎస్ జిల్లా,మండల అధ్యక్షులకు ఘన సన్మానం”





**ఎల్లారెడ్డి, జులై25(తెలంగాణ పత్రిక):**కామారెడ్డి జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సురేందర్ రాథోడ్ ను,సదాశివ నగర్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన జాట్రోత్ శంకర్ నాయక్ ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.నూతనంగా ఎన్నికైన జిల్లా,మండల అధ్యక్షులను శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ సంగ్యనాయక్,సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు లింగగౌడ్,సోసైటీ చైర్మన్ సదాశివారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీలు శ్రీనివాస్ రెడ్డి,రూపేందర్ రెడ్డి,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ రాజేందర్,మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి,భూంరెడ్డి,అన్వేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు



**ఎల్లారెడ్డి, జులై25(తెలంగాణ పత్రిక):** వర్షాకాలంలో పశువులకు వివిధ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని సదాశివనగర్ మండల పశు వైద్యాధికారి రాంప్రసాద్ అన్నారు. శుక్రవారం సదాశివనగర్ మండలంలో పశువు పోషకులకు వర్షాకాల సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.మండలంలో పశు పోషకులు ,రైతులు ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా పశువులు ప్రాణాలకు ప్రమాదం ఉంటాదని తెలియజేశారు.తగు జాగ్రత్తలతో పాడి రైతులు వర్షాకాలంలో పశువుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే వానకాలంలో వచ్చే రోగాల నుంచి పశువులను కాపాడుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం అధ్యక్షులు ఎల్లయ్య,ఉపాధ్యక్షులు నవీన్, కార్యదర్శి స్వామి,పశు వైద్య సిబ్బంది జుగల్ కిషోర్,ఇస్మాయిల్ సాయికుమార్,కాశిరెడ్డి,పాడి రైతులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహంలో వైద్య సేవలు






**ఎల్లారెడ్డి, జులై25(తెలంగాణ పత్రిక):** సదాశివనగర్ మండలం ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు మండల వైద్యాధికారి దివ్య,వైద్యులు మారుతి తెలిపారు. ఆరోగ్య సంరక్షణపై విద్యార్థినులకు అవగాహన కల్పించి వసతి గృహంలో 130 మంది బాలికలకు మందులు పంపిణీ చేసి రక్త పరీక్షల నమూనాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగరాజు,ఆరోగ్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద లా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**ఎల్లారెడ్డి, జులై25, (తెలంగాణ పత్రిక)** :నిరుపేదల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని సదాశివనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు.శుక్రవారం మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ....పేదరికంతో బాధపడుతూ..అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించడం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు.పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు.పేదల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ పథకం భరోసా కల్పిస్తూ వారిని ఆదుకుంటుందని అన్నారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఏ పేదవారికైనా ఆపద వస్తే ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆపద్బాంధవుడుగా ఆదుకోవడం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి,ఏఎంసీ చైర్మన్ సంగ్యనాయక్,సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు లింగగౌడ్,సోసైటీ చైర్మన్ సదాశివారెడ్డి,ఏఐబిఎస్ జిల్లా అధ్యక్షుడు సురేందర్ రాథోడ్, మండల అధ్యక్షుడు శంకర్ నాయక్,మాజీ వైస్ ఎంపీపీలు శ్రీనివాస్ రెడ్డి,రూపేందర్ రెడ్డి,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ రాజేందర్,మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి,భూంరెడ్డి,అన్వేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జులై 27న ఆదివాసి సంఘాల విస్తృతస్థాయి సమావేశం



**వెంకటాపురం (తెలంగాణ పత్రిక ) జులై 25 :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంఘాలు ఆధ్వర్యంలో ఆగస్టు 9 న.పురస్కరించుకొని సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం సంఘల నాయకులు మాట్లాడుతూ జులై 27న ఆర్ బి గెస్ట్ హౌస్ నందు ఉదయం 11 గంటలకు ఆదివాసి సంఘాలు, ఆదివాసి మహిళా సంఘాలు,ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, ఆదివాసి గ్రామ పెద్దలు, మండల పిసా మొబైలైజర్స్, పీసా కమిటీ సభ్యులు, అందరూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9 న ఘనంగా నిర్వహించుటకు అజెండా అంశాలపైన విస్తృతంగా చర్చించుకొని ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా జరుపుటకు అన్ని ఆదివాసి సంఘాలు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో పూనేం రామచంద్రరావు, చింత సోమరాజు, పర్షిక సతీష్,,రేగ గణేష్, కనితి వెంకటకృష్ణ, తాటి లక్ష్మణ రావు,సోర్లం పుల్లయ్య,కంతి వెంకటేశ్వర్లు, గంగయ్య,రేగ గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి: పి డి ఎస్ యు





**జన్నారం, తుడుం జితేందర్ “తెలంగాణ పత్రిక” జులై 25** :జన్నారం మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని %ూణుూఖ% జిల్లా కార్యదర్శి ప్రభంజనం డిమాండ్ చేశారు. మండలంలోని విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు, వినతి పత్రం అందజేశారు. డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక, పోతున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే డిగ్రీ కళాశాల మంజూరు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్, కుమార్ దీపక్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, విద్యార్థులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో ఆటపాటలతో విద్యను బోధించాలి

- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





**ఏటూరునాగారం(ములుగు)జులై25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో నూతన సిలబస్ ప్రకారం ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను బోధించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శుక్రవారం ములుగు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లోని మల్లంపల్లి అంగన్ వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడి లో తల్లులతో మాట్లాడారు. పిల్లలు ఇక్కడే భోజనం చేస్తున్నారా , లేదా ఆరా తీశారు. సామ్ పిల్లలు, మ్యామ్ పిల్లల గ్రోత్ ఎలా ఉందని, ఏ ఫుడ్ ఇస్తున్నారు, బాలమృతం ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.
పిల్లలను ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రానికి పంపాలని సూచించారు. కిచెన్ షేడ్ ను, స్వయంగా తనిఖీ చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యను బోధించాలని, వారితో మమేకమై గేయాలు పాడించలన్నారు.అన్ని అంగన్వాడి కేంద్రాలలో నెలవారి సిలబస్ ను కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. గర్భిణీలు, బాలింతలకు మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం వేడివేడిగా ఇవ్వాలని సూచించారు. క్రమం తప్పకుండా పిల్లల బరువు, ఎత్తు తూచాలని, బరువు తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి సాధారణ బరువు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు ఇవ్వాల్సిన పోషకాహారంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అతిగా బరువు తక్కువ ఉన్న పిల్లలను ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి రిఫర్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీ డబ్ల్యు ఓ టి. రవి, సిడిపిఓకే. శిరీష, సూపర్వైజర్ ఖమురునిసా బేగం, అంగన్వాడి టీచర్లు మల్లికాంబ, ప్రియాంక, అంగన్వాడి పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలి

- **వైద్యులు సమయ పాలన పాటించాలి**
- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**





**ఏటూరునాగారం(ములుగు) జులై 25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, నియంత్రణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.శుక్రవారం ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకొని, వర్షాకాలంలో వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కు వచ్చే జ్వర పిడుతులకు ఏ ఏ పరీక్షలు చేస్తున్నారని, మందుల నిల్వలు సరిపడే విధంగా ఉన్నాయ అని, వివరాలు అడుగగా, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్. శ్రవణ్ కుమార్ జ్వరంతో బాధపడుతున్న ప్రతి వ్యక్తికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి పరీక్షలు చేస్తున్నామని, దానితోపాటు దోమల నియంత్రణ చర్యలపై కూడా అవగాహన కల్పిస్తున్నామని, పెద్దవారికి టాబ్లెట్స్, చిన్నపిల్లలకు పౌడర్ రూపంలో ఉన్న మందులను చికిత్సగా ఇస్తున్నామని తెలిపారు.అనంతరం ఆయుష్ సెంటర్ను సందర్శించి ఎటువంటి సమస్యలతో ఆయుష్ సెంటర్కు ప్రజలు వస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకోగా, చర్మవ్యాధులు, కీళ్ల నొప్పులు, అనోరెక్టల్, సాధారణ జబ్బులతో ఎక్కువ వస్తున్నారని వారికి చికిత్సలు జేస్తున్నామని తెలిపారు. ఆశా కార్యకర్తలు ఫీవర్ సర్వే చేయాలని ప్రతిరోజు 20 ఇంటింటి సందర్శన భావించాలని దోమల నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆయుష్ డాక్టర్ సంధ్య ఫార్మసిస్ట్ ఉషారాణి, ఆరోగ్య కార్యకర్తలు మంజుల, వసంత, ఆశా కార్యకర్తలు సుధారాణి, రేణుక, రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# నేడు కార్గిల్ దివాస్ అమర సైనికుల త్యాగాలకు వెల కట్టలేము

- **కవి,లెక్చరర్ ఉమాశేషారావు**






**కామారెడ్డి ,జూలై 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**సైనిక నీకు వందనం,భారత భువి నీ త్యాగాలుమారువదు.జూలై 26 గురువారం నాడు కార్గిల్ విజయ్ దివస్, ప్రతి సంత్సరం కార్గిల్ లోమరణించి న వీరసైనికుల త్యాగాలను స్మరించుకుంటు జరుపు కుంటాం. మే 3,1999 నుండి జూలై 26 వరకు జరిగింది.పాక్ సైన్యం భారత్ పై పన్నిన కుట్ర లో భాగంగా జమ్మూకాశ్మీర్ లోని కార్గిల్ నుఅక్రమించాలని పన్నాగం పన్నిన పాకిస్తాన్ కు భారత సైనికులు విరోచితంగా పోరాడి వారి దుశ్చర్యలను నిరోధించి భారత్ మరోమారు పై చేయిగా నిలిపారు.నిజమైన దేశభక్తి అంటే దేశాన్ని కాపాడేం దుకు ప్రాణాలర్పించే కార్గిల్ వీరులు వంటి వారు అని నిక్కచ్చిగాగ చెప్పవచ్చు. మన సైనికుల శౌర్యాన్ని దేశం పై త్యాగాన్ని గుర్తుచేసే చరిత్రలో ఒక మైలురాయి. టోల్డింగ్, టైగర్ హిల్ ,పటోల్ డ్రస్ వంటి దుర్భేద్యమైన ప్రాంతాలలోఉం డి పోరాడారు మన సైనికులు. కెప్టెన్ విక్రమ్ పాత్ర ,గ్రెనేడియర్ యోగేంద్ర సింగ్ యాదవ్ మొదలగు వారు ప్రాణాలు వదిలారు వీరికి మరణాంత రం పరమవీరచక్ర లాంటి అత్యున్నత బిరుదులను అందించారు. కార్గిల్ యుద్ధం లో 527 మంది జవాన్లు వీరమరణం పొందారు 1300 మంది సైనికులకుతీవ్రగాయాల య్యాయి. 2025 లోను పహల్గామ్ దాడులు కూడా ప్రతికారంగా ఆపరేషన్ సింధూ ర్ పేరుతో మనం పాకిస్తాన్ తిప్పి కొట్టగలిగాం 1965, 1971, 1999, 2005 ఏ ఒక్క సారి పాకిస్తాన్ పై చేయి సాధించలేదు. దీనికంతటికి కారణం భారతీయ జవాన్ల త్యాగం వారి దేశభక్తి. నేటి సమాజంలో తల్లిదండ్రులు గురువులు సైనికుల త్యాగాల ను గుర్తు చేసుకుంటూ పసి మనసుల్లో దేశభక్తిని చాటాలి.
జై జవాన్ జై కిసాన్ ఇవే దేశాని కి ప్రధాన భూమికలు.

# వివిధ పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రెడ్డీ







**తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు జూలై 25 సంగారెడ్డి జిల్లా :**ఝురాసంఘం మండలంలోని బర్దిపూర్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శన శుక్రవారం ఝురా సంఘం మండలం , బర్దిపూర్ గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల , ఉన్నత పాఠశాలల ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ బడి వయసు గల పిల్లలు ఎవరు బడి బయట ఉండకూడదని, బడి వయసు పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి పాఠశాలలలో చేర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు .విద్యార్థుల పఠన సామర్థ్యం పెంపొందించాలని ఆదేశించారు ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతిగదులు, ఉపాధ్యాయుల హాజరుపట్టిక ,విద్యార్థుల హాజరు,వంటి అంశాలను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. తరగతి గది లను పరిశీలిస్తూ విద్యార్థులతో మాట్లాడారు .విద్యార్థుల అభ్యస విధానాన్ని పరిశీలించారు .విద్యార్థులందరికీ యూనిఫారమ్స్ ,పాఠ్యపుస్తకాలు అందరికి అందాయి అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు . విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.పాఠశాలలో కాంపౌండ్ వాల్ లేకపోవడాన్ని కలెక్టర్ గమనించారు. అలాగే ఇతర మౌలిక సదుపాయాల కల్పనపైనా ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపుకల్లెక్టర్ మాధురి , జహీరాబాద్ ఆర్ డి ఓ రామ్ రెడ్డి , సంబంధిత విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పేదల పోరాటాల వీరుడు కామ్రేడ్ కందికొండ కుమారస్వామి

- **ప్రథమ వర్ధంతి సభలో ఎంసిపిఐ(యు)**

**జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



**నర్సంపేట జులై 25 తెలంగాణ పత్రిక :**కష్టజీవుల రాజ్యం కోసం పరితపించి పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాడి అమరుడైన వీరులో ఒకరు కామ్రేడ్ కందికొండ కుమారస్వామి అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. అమరజీవి కామ్రేడ్ కందికొండ కుమారస్వామి ప్రథమ వర్ధంతి సందర్భంగా గీసిగొండ మండల కేంద్రంలోని ఓంకార్ నగర్ లో మండల కార్యదర్శి కామ్రేడ్ కనకం సంధ్య అధ్యక్షతన సభ జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి డివిజన్ కార్యదర్శి మంద రవి మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి వంగల రాగసుధ తదితరులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళి అర్పించారు.

అనంతరం వారు మాట్లాడుతూ పేద మహిళలకు ప్రజలకు సమస్యలు పరిష్కారం కోసం పనిచేసేది కేవలం ఎర్రజెండా పట్టుకున్న కార్యకర్తలేనని అందుకు మార్క్సిజమే దిక్సూచి అని ఆ దిశలోనే ఓంకార్ గారి చూపిన బాటలో ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సభ్యుడుగా మండల కార్యదర్శిగా కామ్రేడ్ కందికొండ కుమారస్వామి నిరంతరం పేద ప్రజల కోసం పరితపించేవాడని ఆయన కృషితోటే ఓంకార్ నగర్ కాలనీ ఏర్పడిందని ముక్కుసూటితనంతో పార్టీ నిర్మాణం కోసం నిరంతరం తుది శ్వాస విడిచే వరకు పనిచేశాడని ఆయన లేని లోటు పూడ్చలేనిదని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి గూడ సురేష్ డివిజన్ కమిటీ సభ్యులు కరుణాకర్ మండల కమిటీ సభ్యులు జెట్టి రాజుఓంకార్ నగర్ గ్రామ కమిటీ సభ్యులు పులి చేరి సుధాకర్ శిరసాలయ్య రాజమౌళి పెండ్యాల మల్లయ్య మహిళా కమిటీ సభ్యులు ఈక యమున జెట్టి రేణుక జగదాంబ తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక వృద్ధి సాధించాలి ఆదర్శంగా నిలవాలి

- రైతులు మహిళా సంఘాల సభ్యులకు మద్దతుగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**వీర్నపల్లి తెలంగాణ పత్రిక జూలై 25:**ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న స్వయం ఉపాధి యూనిట్లతో ఆర్థిక వృద్ధి సాధించాలని, మిగతా వారికి ఆదర్శంగా నిలువాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఇందిరా మహిళా శక్తి కింద వీర్నపల్లి మండలం వన్ పల్లి గ్రామంలోని శ్రీ వర్షిని గ్రామైక్య మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల విక్రయ దుకాణాన్ని కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి ,జూలై 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు తుప్పాటి లావణ్య. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలోపరిశీలించారు.
పిల్లర్స్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయినందున మిగతా నిర్మాణం కూడా వేగవంతం చేయాలని లబ్ధిదారుకు సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ఎక్కడ కూడా ఇసుక మరియు మొరం సమస్య లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా నాణ్యతగా ఇండ్లను నిర్మించుకొని త్వరగా గృహప్రవేశాలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను ప్రారంభించడానికి డబ్బులు ఇబ్బందిగా ఉన్న నిరుపేద లబ్ధిదారులకు ఐకెపి ద్వారా ముందస్తు రుణం అందించాలని లబ్ధిదారులు ఐకెపి గ్రూపులో లేకపోతే గ్రూపులో చేర్చి మరీ రుణాలను అందించాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా జరిగేలా ఎంపీడీవోను పంచాయతీ సెక్రెటరీ నీ ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వీరితోపాటు హౌసింగ్ పీడీ విజయపాల్ రెడ్డి ,డి ఇఇ సుభాష్ ఏఈ సుచిత్ర లను ఇందిరమ్మ ఇళ్లను పర్యవేక్షించి తొందరగా పూర్తి చేయగలరని కలెక్టర్ ఆదేశించారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**కామారెడ్డి , జూలై 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి) :** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీస్సు సంఘ్వాన్ రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్నటువంటి సేవల గురించి ఆరా తీశారు ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడి రామారెడ్డి ఆసుపత్రిలో ఉన్నటువంటి సేవల గురించి తెలుసుకున్నారు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వైద్యులు, వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినారు.. ఆసుపత్రిలో వివిధ విభాగాలలో అందుచున్నటువంటి సేవల గురించి తెలుసుకుని సంతృప్తి చెందడం జరిగింది.. ఇట్టి కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ కలెక్టర్ వెంట ఉన్నారు జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రభు కిరణ్ జిల్లా కలెక్టర్ గారి వెంట పాల్గొన్నారు.రెండు రోజుల క్రితం దేమే కలాన్ లో ప్రబలిన అతిసార వ్యాధి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గ్రామస్థాయిలో వైద్యులు వైద్య సిబ్బంది తగిన ముందుగా చర్యలు చేపట్టి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ గారు సూచించారు.. విధుల పట్ల అలసత్వం గానీ అశ్రద్ధ వహించినటువంటి సిబ్బంది పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ సురేష్ సరిగ్గా అందుబాటులో ఉండడం లేదని కొందరు గ్రామస్తులు కలెక్టర్ గారి దృష్టికి తీసుకువచ్చిన నందున షోకాజ్ నోటీస్ జారీ చేయమని కలెక్టర్ఆదేశించినారు మండల ప్రత్యేక అధికారి ఇతర రెవెన్యూ శాఖ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

- వైద్య సేవలు ఎలా అందుతున్నాయి
- ప్రజలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**వీర్నపల్లి తెలంగాణ పత్రిక జూలై 25:**వీర్లపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్, సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపై ప్రజలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అడిగి తెలుసుకున్నారు. వీర్లపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది, ఓపీ రిజిస్టర్, మందులు, వైద్యం అందించే గదులను పరిశీలించారు. పీ హెచ్ సీ ద్వారా నిత్యం ఎందరికి వైద్యం అందిస్తున్నారో డాక్టర్ నుంచి వివరాలు తెలుసుకున్నారు. దవాఖాన కు వైద్య చికిత్స కోసం వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. వారి ఆరోగ్య సమస్యల పై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి గత నవంబర్ నెలలో శంకుస్థాపన చేసిన పనులు ఇంకా మొదలు పెట్టకపోవడం పై ఆర్ అండ్ బీ డీఈ కి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఆర్థిక వృద్ధి సాధించాలి ఆదర్శంగా నిలవాలి

- రైతులు మహిళా సంఘాల సభ్యులకు మద్దతుగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**వీర్నపల్లి తెలంగాణ పత్రిక జూలై 25:**ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న స్వయం ఉపాధి యూనిట్లతో ఆర్థిక వృద్ధి సాధించాలని, మిగతా వారికి ఆదర్శంగా నిలువాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఇందిరా మహిళా శక్తి కింద వీర్నపల్లి మండలం వన్ పల్లి గ్రామంలోని శ్రీ వర్షిని గ్రామైక్య మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల విక్రయ దుకాణాన్ని కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు .రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగురాలి సమస్యల పై తక్షణం స్పందించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశం



**వీర్నపల్లి తెలంగాణ పత్రిక జూలై 25:**వీర్నపల్లి మండలం వన్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ఎదురుగా ఉన్న దివ్యాంగురాలైన మహిళ తన ఇంటికి వెళ్ళేందుకు నాలా అడ్డుగా ఉందని, తనకు మంచినీటి కనెక్షన్ ఇవ్వలేదని, తన పురాతన పెంకుటిల్లు ఉన్నదని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ కు విన్నవించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.. నాలాపై సిమెంట్ దిమ్మెను ఏర్పాటు చేయాలని, దివ్యాంగురాలుకు నల్లా కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. వన్ పల్లి ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీ సభ్యులకు ఇలాంటి సమస్యలు ఉన్న పేదవారిని మరోసారి పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

# నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్:ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు 15 వాహనాలు సీజ్





**గద్వాల్ జూలై, 25(తెలంగాణ పత్రిక) :**జోగులంబగద్వాలజిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం గద్వాల పట్టణ కేంద్రంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ పరిధిలో రిజిస్ట్రేషన్ నంబర్ లేని, నంబర్ ప్లేట్ దాచి,కొన్ని నంబర్లు తొలగించిన వాహనాలను ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు ముమ్మర తనిఖీలు చేసారువాహనాల తనిఖీ చేయగా ఇందులో సరైన నెంబర్ ప్లేట్స్ లేని 15 వాహనాలను సీజ్ చేయడం జరిగింది అని ట్రాఫిక్ ఎస్సై తెలియజేసారు.నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలను, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించి వాటికి సరైన నెంబర్ ప్లేట్లను బిగించిన తర్వాత వాహనాలను విడిచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు మాట్లాడుతూనిబందనలకు విరుద్దంగా , ఇష్టారీతిన వాహన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చలాన్ నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నంబర్ తో పాటు తప్పుడు నంబర్ లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆయా నంబర్ ప్లేట్లపై వివిధ ఆకారాలు,డిజైన్లు, పదాలు, అక్ష రాలు గుర్తించలేనంతగా ఉంటున్నాయి.కొందరు కావాలనే వాటిని తొలగించడం, నంబర్ గుర్తించకుండా నెంబర్ ప్లేట్ విరగ్గొట్టడం చేస్తున్నారు.ఇలాంటి వారు వాహన తనిఖీల్లో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కావున గద్వాల పట్టణ పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించి తమ వాహనాల నెంబర్ ప్లేట్స్ నిబందనల ప్రకారం బిగించు కోవాలని,లేని పక్షం లో వాహనాలపై నంబర్ లేకుండా,
నిబందనలకు విరుద్దంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసి వాహనం నడిపితే వాహనదారుడి పై ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా ఈ యొక్క తనిఖీలు నిరంతర నిర్వహించడం జరుగుతుందని కావున పట్టణ పరి దిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించాలని కోరారు. ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించి,ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది రమేష్,సుధాకర్,శివకుమార్,యూగేందర్,కృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లాలో తెలంగాణ పత్రిక స్టేట్ ఇన్చార్జి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు





**జగిత్యాల ప్రతినిధి, జూలై 25, (తెలంగాణ పత్రిక):** జగిత్యాల పట్టణంలో తెలంగాణ పత్రిక స్టేట్ ఇన్చార్జి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లా విలేఖరుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా స్టేట్ ఇన్చార్జి శ్రీనివాస్ కు పుష్పగుచ్చం అందజేసి కేక్ కట్ చేపించారు. అనంతరం జిల్లా విలేఖరులు స్టేట్ ఇన్చార్జి శ్రీనివాస్ కి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ళు సుఖంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. స్టేట్ ఇన్చార్జి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ పత్రిక విలేఖరులకు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్రిక స్టేట్ బ్యూరో పురాణం సురేష్, ఉమ్మడి కరీంనగర్ బ్యూరో గంగాధర్ సురేష్, జగిత్యాల పట్టణ విలేఖరులు ఆర్ సి నాగ భూషణం, సంద రాజశేఖర్, పిండేరు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖి

- అదనపు కలెక్టర్



**తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై 25 :** ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిశీలించారు ఈ సందర్భంగా మండలంలో ఉన్నటువంటి సమస్యలను మండల భాజపా నాయకులు వినతి పత్రం అందించారు ప్రధానంగా ప్రస్తుత వర్షాకాలంలో మండలములో అన్ని గ్రామాలలో పారిశుధ్యం సరిగా లేదని గ్రామాలలో దోమలు ఎక్కువై ప్రజలకు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని దోమల నిర్మూలన కోసం ఫాగింగ్ చేసి పారిశ్విద్యం ఉండాలని వినతిలో పేర్కొన్నారు
అలాగే అన్నారుగూడెం గ్రామం పంచాయతీ ఎన్ఎస్పీ కాలవ ప్రవహిస్తున్నందున కాలవకు ఇరువైపులా ఉన్నటువంటి గృహాల వారికి ఎస్సీ కాలనీలో కనీసం వర్షపు నీరు బయటకు వెళ్లకుండా అక్కడ కాలనీ మునిగిపోతుందని చిన్నపాటి వర్షం కురిసిన మురుగునీరు బయటకు వెళ్లకుండా కాలనీలో ఇళ్లలోకి నీరు చేరుతున్నాయని ఎస్సీ కాలనీకి ప్రత్యేకమైన డ్రైనేజ్ సౌకర్యం కల్పించాలని పారుతున్న ఎన్ ఎస్ పి కాలవని ఇరువైపులా సిమెంటుతో లైనింగ్ చేసి నీరు బయటకు ఇంకకుండా చేయాలని కాలువ కట్టకు ఇరువైపులా ప్రమాదాలు జరగకుండా ఫెన్సింగ్ సౌకర్యం చేపట్టాలని కాలువకు ఇరువైపులా డ్రైనేజీ సౌకర్యం కల్పించి అక్కడ నివసిస్తున్న కాలనీ వాసుల బాధలు తీర్చాలని వినతి పత్రంలో పేర్కొనడం జరిగినది పీహెచ్ సీని సందర్శించడానికి వచ్చిన జిల్లా వైద్యాధికారి డిహెచ్ఎంఓ తో మరియు జిల్లా పంచాయతీ అధికారి తో పారిశుధ్య విషయమై మండలంలో ప్రబులుతున్న విష జ్వరాల విషయమై వారికి వివరించటం జరిగినది అంతే కాకుండా రింగురోడ్డు కూడలి నందు సరైన డ్రైనేజ్ లేకుండా ఉన్నందున వర్షం కురిస్తే రోడ్ బ్లాక్ అయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా నాయకులు ఆపది వెంకట రామారావు జిల్లా కౌన్సిల్ సభ్యులు గాదె కృష్ణారావు మండల ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్ గౌడ్ రైతులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## గంగమ్మ వాగు బ్రిడ్జి పనులను పరిశీలించిన కలెక్టర్



**కామారెడ్డి, జులై 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల గంగమ్మ వాగు పై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రామారెడ్డి గ్రామం సమీపంలోని ఈ బ్రిడ్జ్ నిర్మాణానికి 3 కోట్లు వ్యయం. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, ట్రాఫిక్‌కు బ్రిడ్జ్‌ను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్ఈ సత్యనారాయణ రెడ్డి, ఈఈ మోహన్, డీఈఈ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి



**(తెలంగాణ పత్రిక జులై 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**ఈరోజు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ జన్మదిన వేడుకలు స్థానిక ఖమ్మం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. తెలంగాణ ప్రగతిలో ఐటీ రంగం రాష్ట్రంలో విస్తృతంగా ఏర్పాటు చేయడం లక్షలాది ప్రైవేటు ఉద్యోగాలకు తెలంగాణ బిడ్డలకు అందించేందుకు కేటీఆర్ కృషి చేశారని సామాజిక సేవ నిత్యం ముందుండే కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ కోరుకుంటూ కేటీఆర్ నాయకత్వంలో బి.ఆర్ ఎస్ పార్టీ రాబోయే స్థానిక ఎన్నికల్లో అఖండ విజయం సాధిస్తుందని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారం చేయబడుతుందని పలువురు బలపరిచారు. జన్మదిన వేడుక లో పగడాల శ్రీవిద్య కొల్లు పద్మ. ఇంటి మాధవి ఎలుక సంధ్య గుంటుపల్లి భారతి మరస కట్ల శైలజ కొల్లు మాధవరావు మరి కొంతమంది పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



**నంగునూరు, జులై 25(తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ గ్రామంలో ఎమ్మెల్యే హరీష్ రావు కోటా కింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శుక్రవారం ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ రాగుల సారయ్య, పంచాయతీ కార్యదర్శి సృజన తదితరులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎనగందుల యాదగిరి, బొడిగె శ్రీనివాస్ గౌడ్, గోక రాంరెడ్డి ,బొల్లు శ్రీశైలం, మగ్దుంపూర్ మాజీ సర్పంచ్ చక్రపాణి, బీఆర్ఎస్ నాయకులు లాల్ బహదూర్ రెడ్డి, ఆకుబత్తిని రాము, గఫూర్, మల్లారెడ్డి, బొల్లు తిరుపతి, లింగారెడ్డి, దేవర ఎల్లయ్య, మోటం శ్రీనివాస్, తాళ్లపల్లి మహేశ్ గౌడ్, గోవిందారం రాజు, కరుణాకర్, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జగదంబ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో





**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 25 :**కోటగిరి మండలంలోని దేవుని గుట్ట తండాలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని సేవాలాల్ జగదంబ మాత మందిరంలో శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా సేవాలాల్ సేన జిల్లా కమిటీ అధ్యక్షులు సీతారాం నాయక్ రాథోడ్ కమిటీ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు చేశారు. వర్షాకాలంలో మొదటి పండగ శిథిల భవాని, రెండో పండుగ తీజ్ అనంతరం వచ్చే శ్రావణ మాసంలో బజారులందరూ ప్రత్యేకంగా మాంసాహారాలను దూరంగా ఉంటూ శ్రావణ మాసంలో
జగదాంబ సేవాలాల్ మందిరంలో భజన కీర్తనలు చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఆలయంలో భోగ్ బండార్ కార్యక్రమాలు చేసి భక్తి శ్రద్ధలతో దుర్గామాతను సేవాలాల్ మహారాజ్ ను జూలై మాసంలో మొక్కులు తీర్చు కుంటారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన ఉపాధ్యక్షులు జిల్లా కోర్ర రవి నాయక్ మండల అధ్యక్షుడు తారా సింగ్ నాయక్ ఉపాధ్యక్షులు రాం కిషన్ నాయక్ గూగులోత్ సురేష్ ఆలయ అర్చ కులు మేగవత్ ధన్ సింగ్ నాయక్ ఫుల్ సింగ్ నాయక్ గంగారాం రవి నారాయణ ఏఐ బిఎ స్ఎస్ మండల అధ్యక్షులు ఫకీరా నాయక్ సర్పంచ్ పుండలిక్ నాయక్ తండా నాయక్ కోర్ర సర్దార్ బలరాం గూగుల్లో బిక్య పకీర కేతావత్ పవన్ బంజారా యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి సంగారెడ్డి జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి జూలై 25(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :**సంగారెడ్డి జిల్లాలో అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా వైద్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య సిబ్బంది, గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అత్యవసరమైతే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కొన్ని ఊర్లు రోడ్లు కొట్టకపోయి ఉన్నాయి కాబట్టి ఆ యొక్క గ్రామాలను అందరూ సందర్శించి ఏ వ్యాధులు లేకుండా చూడాలని ఆమె తెలిపారు. ప్రతి ఒక గ్రామంలో వైద్య సిబ్బంది తప్పకుండా ఉండాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని వైద్యులు అందుబాటులో గ్రామాల్లోనే ఉండి ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా అవగాహన కల్పించి ప్రతి గ్రామానికి సందర్శించాలని ఆమె తెలిపారు.

## ఢిల్లీలో న్యాయ సమ్మేళనంలో ప్రసంగించిన షబ్బీర్ అలీ




**కామారెడ్డి, జూలై 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**న్యూ ఢిల్లీ లోని తల్కాతోరా స్టేడియంలో జరుగుతున్న ఓబీసీ భాగిదారి న్యాయ సమ్మేళనంలో ప్రసంగించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , లోకసభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ , మరియు జాతియ బీసీ నాయకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు చిత్తడి చిత్తడి అయిన రోడ్లు

- భారీ వర్షాలకు చిత్తడి చిత్తడిగాబురద మయంగా రైల్వే కాలనీ రోడ్ల దుస్థితి..ఇండ్ల పక్కనకాళీ ప్లాట్ లలో విపరీతంగాచెత్తాచెదారం...పట్టించుకోని అధికార గణం..నాన్న రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజానీకంలి





**(తెలంగాణ పత్రిక జులై 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** ఖమ్మం మహానగరంలోని కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ లోని రైల్వే కాలనీ లో భారీ వర్షాలకు మట్టి రోడ్లు మరింత దెబ్బతిని చిత్తడి చిత్తడి గా మారాయి.నగరంలోని ఒకటో డివిజన్లో రైల్వే కాలనీ లోని ఒకటో నెంబర్ రోడ్డు నుంచి వరుసగా ఉన్నటువంటి అన్ని రోడ్లు కూడా విపరీతంగా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ బురదమయంగా మారి ప్రజలు నానా రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.దీనికి తోడు ఇండ్ల పక్కన ఉన్నటువంటి కాళీ ప్లాట్ లలో విపరీతంగా చెత్తాచెదారం ఉండటంతో అడవిని తలపిస్తూ పాములువిప రీతంగా ఉండటంతో రాత్రి సమయంలో పాములు ఇండ్లలోకి చేరటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.అనేక రకాల కొత్త కొత్త రకాల పాములు ఖాళీగా ఉన్న ప్లాట్ లలో చెత్తాచెదారం వ్యపరితంగా ఉండటంతో సంబంధించిన పారిశుద్ధ శాఖ అధికారులు నామమాత్రంగా రోడ్ల మీద ఉన్నటువంటి చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నారు తప్ప ఇటువంటి విపరీతంగా చెత్తాచెదారం ఉండి ఖాళీ ప్లాట్ లలో చెత్తను తొలగించకపోవడంతో అడవిని తలపిస్తూ రకరకాల పాములు చేరి ఇండ్లలోకి రావటంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ భయాందోళన మధ్య జీవిస్తున్నారు.ఖమ్మం నగరంలో అనేక ప్రాంతాలు రోడ్లు సైడ్ డ్రైన్లు నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ కైకొండాయిగూడెం రైల్వే కాలనీలోని రోడ్లను మాత్రం పట్టించుకునే నాధులు కనిపించడం లేదు.సీసీ రోడ్లు మంజూరయ్యాయని చెబుతున్నారే తప్ప నేటి వరకు రోడ్లు ప్రారంభించకుండా ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకుండా అధికారులు ప్రజాప్రతినిధులు వ్యవహరించడంతో ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.ఆధునిక కాలంలో మారుమూల ప్రాంతాల్లో గిరిజన ప్రాంతాల్లో సైతం ఇండ్ల ముందు సిసి రోడ్లు నిర్మాణాలు జరిగి గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు పరిస్థితి ఎంతో మెరుగు పడుతున్న ఇటువంటి తరుణంలో నగర నడిబొడ్డున ఒకటో డివిజన్లో రైల్వే కాలనీలో రోడ్ల దుస్థితి ఈ విధంగా అధ్వానంగా ఉండటంతో బురదమయంగా ఉన్న రోడ్లలో ప్రజలు ప్రయాణించాలంటేఇబ్బందులకు గురయ్యే పరిస్థితులు నెలకొన్నాయని చెబుతున్నారు.వర్షాకాల సీజన్ ప్రారంభం అయినప్పటికీ పారిశుద్ధ చర్యలు కానీ పరిసరాలు పరిశుభ్రత కానీ కనీసం బ్లీచింగ్ పౌడర్ కానీ దోమల బెడదకు నివారణ కానీ చర్యలు తీసుకునే నాథుడు లేక ప్రజలు నానా రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఈ ప్రాంతమంతా పాలేరు నియోజకవర్గంలో ఉండటంతో అటు నియోజకవర్గ నిధులు కానీ ఇటు పట్టణ నిధులు కానీ రాక రెండువైపులా ఎటు నిధులు వస్తాయో అర్థం కాక అయోమయ స్థితిలో ఈ ప్రాంతమంతా రోడ్లన్నీ బురదతో అధ్వానంగా మారి జనజీవనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఒకపక్క రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉండి బురదగా ఉన్న రోడ్లలో ద్విచక్ర వాహనాలు కార్లు ఇతర వాహనాలు ప్రయాణించాలంటేనే ప్రజలు నానా తంటాలు పడుతున్నారు.ఇటువంటి పరిస్థితుల్లో పక్కనున్నటువంటి ప్లాట్ లలో విపరీతంగా చెత్తాచెదారం చేరటంతో పాములతో పాటు దోమలు స్వార విహారం చేస్తుండటంతో ప్రజలు వర్షాకాల సీజన్లో నాన్న రకాలుగా వ్యాధులకు గురయ్యే ప్రమాదాలు ఉన్నాయని ప్రజలు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు.ఇప్పటికైనా రాష్ట్ర మంత్రివర్యులు ఈ ప్రాంత శాసనసభ్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఖమ్మం జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ ఈ ప్రాంతం పై ప్రత్యేక దృష్టి సారించి రోడ్ల పరిస్థితిని గమనించి తక్షణమే సిసి రోడ్లను సైడ్ డ్రైవింగ్ లను నిర్మించి ఈ ప్రాంతంలో వర్షాకాలంలో బురద మయంగా ఉన్న రోడ్లను సంపూర్ణంగా అభివృద్ధి చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# చెడు అలవాట్లతో జీవితాలను పాడు చేసుకోవద్దు

- రాజగోపాలపేట ఎస్సై వివేక్



**నంగునూరు, జులై 25(తెలంగాణ పత్రిక):**చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస అయి జీవితాలను నాశనం చేసుకోవద్దని రాజగోపాల పేట ఎస్సై వివేక్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సై వివేక్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని అన్నారు. సోషల్ మీడియాకు దూరం ఉంటే భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని విద్యార్థులు మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళల రక్షణ చట్టాలు, షీ టీమ్ విధులు, షీ టీమ్ ద్వారా రక్షణ పొందే విధానాన్ని వివరించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. సామాజిక రుగ్మతలు, వాటి దుష్ఫలితాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్, ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, సత్తయ్య, గోవర్ధన్, ఆదిరాల సాయినాథ శర్మ, రాజయ్య, రాజు, సిద్దిపేట షీ టీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, హెడ్ కానిస్టేబుల్ రంగారెడ్డి, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, రజని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నానో యూరియాకు సాధారణ యూరియా కంటే రెండింతల వినియోగ సామర్థ్యం





**నంగునూరు, జులై 25(తెలంగాణ పత్రిక):**నానో యూరియాకు రెండవ, మూడవ దఫాల్లో వేసే పై పాటు యూరియాను భర్తీ చేయగల సామర్థ్యం కలిగి ఉంటుందని ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ (ఇఫ్కో)లిమిటెడ్ జిల్లా మేనేజర్ చంద్రబాబు నాయుడు చెప్పారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని వెంకటాపూర్, పాలమాకుల, నర్మెట, నంగునూరు, అంక్షాపూర్, గట్లమల్యాల రైతు వేదికల్లో శుక్రవారం నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇఫ్కో జిల్లా మేనేజర్ చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నాటు వేసిన తర్వాత 20 నుండి 25 రోజుల మధ్య ఒకసారి, 45 నుండి 50 రోజుల మధ్య ఒకసారి పిచికారి చేసుకోవాలని చెప్పారు. ఒక 500మి.లీ.నానో యూరియా ఒక బస్తా యూరియాకు సమానమని తెలిపారు. నానో యూరియాలో నాలుగు శాతం నత్రజని ఉంటుందన్నారు. వినియోగ సామర్థ్యం 85 శాతం కంటే ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. సాధారణ యూరియాతో పోలిస్తే నానో యూరియా రెండింతల వినియోగ సామర్థ్యం కలిగి ఉందన్నారు. తక్కువ పరిమాణం, తక్కువ ఖర్చు కలిగి ఉత్పత్తితో పాటు ఆదాయాన్ని పెంచుతుందని చెప్పారు. నేల, గాలి, నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందని తెలిపారు. దీన్ని సులభంగా నిల్వ చేసుకోవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గీత, వ్యవసాయ విస్తరణ అధికారులు చొప్పరి శిరీష, ప్రేమ్ సాగర్, సాయి వర్మ, చైతన్య, ప్రవళిక, పవన్, రమ్య, బాబు రాజు, రైతులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ఇద్దరు నిందుతుల అరెస్ట్,రిమాండ్ కి తరలింపు

- 109 గ్రాముల గంజాయి,రెండు మొబైల్ ఫోన్స్ స్వాధీనం
- అక్రమంగా గంజాయి సేవించిన,క్రయ విక్రయాలు జరిపిన,కఠిన చర్యలు తప్పవు సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి



**ముస్తాబాద్ జూలై 25(తెలంగాణ పత్రిక) :** ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించామని సిఐ మొగిలి తెలిపారు.ఈ సందర్భంగా సిఐ మొగిలి మాట్లాడుతూ ముస్తాబద్ మండలం గూడెం గ్రామానికి చెందిన సూర అజయ్(19)తండ్రి రమేశ్,సుర ప్రదీప్(18)తండ్రి నర్సయ్య వడ్డెర,గూడెం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గంజాయికి అలవాటు పడిన వారికి ఎక్కువ ధరలకు అమ్ముతూ వాటితో జల్సాలు చేస్తుండేవారని,గూడెం గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం దగ్గర ఇద్దరు వ్యక్తులు నిషేధిత గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ ఆధ్వర్యంలో అక్కడికి వెళ్లగా అనుమానాస్పదంగా కనిపిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద 109 గ్రాముల గంజాయి ఉండగా అట్టి నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి శుక్రవారం రోజు రిమాండ్ కు తరలించడం జరిగిందని సి.ఐ మొగిలి తెలిపారు.అక్రమంగా గంజాయి సేవించిన, క్రయవిక్రయాలు జరిపిన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.యువత డ్రగ్స్ భారినపడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు ,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు.జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సంబంధిత పోలీస్ వారికి సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా మార్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.

# నూతన రేషన్ కార్డు లను పంపిణీ చేసిన:ఎమ్మెల్యే

- ప్రజా పాలనలో రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ












**జన్నారం, తుడుం జితేందర్. "తెలంగాణ పత్రిక" జులై 25:**మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని జ్యోతి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం మండలంలోని 29 గ్రామపంచాయతీలోని లబ్ధిదారులకు1847 కొత్త రేషన్ కార్డులు మరియు 60 మందికి కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులు జిల్లా కలెక్టర్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అందజేశారు.ఈ సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, జన్నారం లబ్ధిదారులకి రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమన్నారు. గత ప్రభుత్వం ఏ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకపోవడం వలన పేదలు ప్రభుత్వ ఫలాలకి దూరం అయ్యారని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్, తహసిల్దార్ రాజమనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఎస్సై గొల్లపల్లి అనూష, పొనకల్ సింగల్ విండో చైర్మన్ అల్లం రవి, జన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్, దుర్గం లక్ష్మీనారాయణ, వైయస్ చైర్మన్ ఫసిహుల్ల, డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్, గంగరాజు, భానుచందర్, ఈ కార్యకర్తలు ప్రజలు, నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్ల బలోపేతానికి కేంద్రం ఏం చర్యలు చేపడుతోంది

- కనీసం 80 శాతం మరియు 20శాతం లోపు పని దినాలు నిర్వర్తించిన కేంద్రాలు ఎన్ని ఉన్నాయి..
- అప్ గ్రేడ్ పనుల పురోగతి, నిధుల వివరాలు తెలపండి
- లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



**(తెలంగాణ పత్రిక జులై 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**ఢిల్లీ: అంగన్ వాడీ సెంటర్ల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం ఏం చర్యలు చేపడుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. శుక్రవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. కనీసం 80 శాతం ఆ తర్వాత 20 శాతం లోపు పనిదినాలు నిర్వర్తించిన కేంద్రాలు, అలాగే.. అప్ గ్రేడ్ పురోగతి, నిధుల వివరాలు తెలపాల్సిందిగా కోరారు. దీనికి కేంద్ర మహిళా, శిశు సంక్షేమాభివృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. పోషణ్ ట్రాకర్ డేటా ప్రకారం..2024 నుంచి ఈ ఏడాది జూన్ నాటికి కనీసం 80 శాతం పని దినాలు నిర్వర్తించిన సెంటర్లు దేశవ్యాప్తంగా.. 11,88,217 ఉండగా ఇందులో తెలంగాణవి 32,551 ఉన్నాయని, 20 శాతం లోపు తెరిచిన సెంటర్లు దేశవ్యాప్తంగా 29,830 ఉండగా.. తెలంగాణవి 386 కలవని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. మొత్తం 12,71,520 సెంటర్లకు తాగునీటి సౌకర్యం కలదని, మరుగు దొడ్డి సౌకర్యం ఉన్న కేంద్రాలు 10,60,429, వంట షెడ్డు కలిగినవి 9,32,777 సెంటర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఇక అప్ గ్రేడ్ కు సంబంధించి..2లక్షల సెంటర్లు ఎంపికయ్యాయని, ఇందులో తెలంగాణకు సంబంధించి 5,008 ఉన్నాయని, కేంద్రం రూ.30 కోట్లు కేటాయించగా... రూ. 2.7 కోట్లు మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి వివరించారు.

# బ్రెయిలీ విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పక అందాలి

- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి.
- నాణ్యమైన పదార్థాలు అందించుటలో రాజీ పడొద్దు
- వసతి గృహంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి







**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 25తెలంగాణ పత్రిక :**అందవిద్యార్థులకు బ్రెయిలీ లిపితో పాటు కంప్యూటర్ పరిజ్ఞానంలోముందు ఉంచాలని జిల్లా కలెక్టర్ హరిచంద దాసరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మలక్ పేట లోని అంధ బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ప్రతి సదుపాయాన్ని అంధ విద్యార్థులకు కల్పించాలని ఆదేశించారు. వసతి గృహాన్ని తనిఖీ చేసి విద్యార్థులు బస చేసే గది, వసతి గృహంయొక్క ప్రాంగణం, వాష్ రూమ్స్, స్టోర్ తో పాటు కిచెన్ పరిశీలించారు.విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఆరోగ్య పరిరక్షణలో భాగంగా మెడికల్ చెక్ అప్ లు చేయించాలని ఆమె సూచించారు. వసతి గృహం యొక్క కాంపౌండ్ వాల్ పై ఐరన్ మెష్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం సమయానికి ఆహార పదార్థాలు అందించాలని అలాగే వార్డెన్, సిబ్బంది బాద్యతాయుగంగా ఉండాలని సూచించారు. వంటగది శుభ్రతతో పాటు పంట పాత్రలను కూడా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, నాణ్యతా ప్రమాణాలతో సమయానికి ఆహార పదార్థాలు అందించాలని వంట మనుషులకు సూచించారు. వసతి గృహానికి ఎడమవైపు శిదిలావస్థలో ఉన్న ప్రభుత్వ గృహాలను పరిశీలించి వివరాలను అందించాలని తాసిల్దాను ఆదేశించారు.వసతి గృహం యొక్క స్థితిగతులు,అలాగే వైరింగ్ సమస్యను ఉన్నందున సత్వర చర్యలు చేపట్టాలని అన్నారు.భోజనాలు చేసేందుకు డైనింగ్ హాల్ కావాలని, సెక్యూరిటీ సదుపాయాలు కల్పించాలని విద్యార్థులు వివరించారు.అలాగే కొంత మందికి యు డి ఐ కార్డులు అందలేదని విద్యార్థులు తెలుపగల సెర్ప్,వైద్యశాఖ లకు వివరాలు అందజేయాలని ఆమె సూచించారు. తదుపరి ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులవిద్యా బోధన, వాయిస్ లాంగ్వేజ్, స్క్రీన్ రీడర్లు, టెక్స్ట్ టు స్పీచ్ యాప్లు, కంప్యూటర్ విద్య, బ్రెయిల్ లీపి పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాలికల సంఖ్య ఎక్కువగా ఉండటంతో పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు మానసిక ఉల్లాసానికి మ్యూజిక్, డాన్స్ వంటి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.తరగతి గదులు, కంప్యూటర్ గదిని ఆమె పరిశీలించి మెరుగైన విద్య బోధనకు ప్రత్యేక కృషి చేయాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో వయోవృద్ధులశాఖ సహాయ సంచాలకులు రాజేందర్,తాసిల్దార్ జయశ్రీ, హెచ్ఎం అస్రా ఫాతిమా,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు..

# అక్రిడేషన్ కార్డుల జారీకి ముందే పత్రికలను ఎంపానల్ చేయండి

- చిన్న పత్రిక నిర్వహణ గగనంగా మారుతుంది
- చిన్న పత్రికలకు జిల్లాకు 4 అక్రిడేషన్ కార్డు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు 8 చొప్పున ఇవ్వాలి కప్పర ప్రసాద్



**కామారెడ్డి, జూలై 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** తెలంగాణ సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చిన్న పత్రికలపై కక్ష సాధింపులు చేస్తున్నారా అన్న సందేహం కలుగుతుంది. గత 11 సంవత్సరాల నుండి దాదాపు 300 పత్రికల వరకు ఎం ప్యానల్ మెంట్ నోచుకోలేక పేపర్ నిర్వహించడం గగనంగా మారుతున్న ఇప్పటివరకు ఎంపానల్ చేయకుండా అక్రిడేషన్ జారీ చేస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉంది. పత్రికారంగానే అనగదొక్కడానికి గత కెసిఆర్ ప్రభుత్వం అనేక విధాలుగా ప్రయత్నించింది సఫలమైంది కూడా అదే తరహాలో రేవంత్ రెడ్డి సర్కార్ సైతం చిన్న పత్రికలపై కక్ష సాధింపు చర్యలు చేస్తుందని దానికి సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సై అనడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎం పానెల్మెంట్ చేయక రేటు కార్డు ఇవ్వక చిన్న పత్రికల నిర్వహణ చేయడం చాలా ఇబ్బందికరంగా మారిందని ఒక్కొక్క పత్రిక నిర్వహించడానికి నెలకు 50,000 తప్పనిసరిగా చిన్న పత్రికల యజమానులు భరించాల్సి వస్తుంది. జర్నలిజం పిచ్చిలో చాలామంది ఇలా పత్రికల నిర్వహించుకుంటూ అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇల్లు, ఇంటి వాళ్లది బంగారం సైతం కుదబెట్టి నిర్వహిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎం పానెల్ ఇప్పుడు చేస్తాం, అప్పుడు చేస్తామంటూ చిన్నపత్రికలపై కక్ష సాధింపులు చేసిన కేసీఆర్ సర్కార్ పత్త లేకుండా పోయింది. అదే తరహాలో ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా చిన్న పత్రికలను అనగదొక్కడానికి చూస్తోందా.? అందుకోసమే ఇప్పటివరకు ఎంపానల్ చేయడం లేదా అని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ప్రశ్నిస్తోంది. మార్పు రావాలి అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పత్రికల నిర్వహణలో మార్పు వచ్చిన వాళ్ళని ఆదుకోవడంలో ప్రభుత్వానికి ఇంకా మార్పు రాలేదా అని చిన్న పత్రికల యాజమాన్యాలు ప్రశ్నిస్తున్నారు. చిన్న పత్రికలను ఎం పానెల్మెంట్ చేసి ఒక్కొక్క జిల్లాకు 4 అక్రిడేషన్ కార్డు చొప్పున ఇవ్వడంతో పాటు రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలలో 8 చొప్పున అక్రిడేషన్ కార్డుల జారీ చేస్తే వాళ్లకు ఎంతో ఊరట కలుగుతుందని దీనిపై తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ కూడా పలుసార్లు మంత్రి పొంగిలేటి దృష్టికి తీసుకువచ్చిన ఇప్పటివరకు స్పందించకపోగా ఇప్పుడు అక్రిడేషన్ కార్డులు జారీ చేస్తామని చెప్పడం విడ్డూరంగా మారింది. చిన్న పత్రికల సమస్యలను గాలికి వదిలేసి పెట్టుబడిదారులు, బిజినెస్ మెన్లు నిర్వహించే పత్రికల బాగు కోసమే ప్రభుత్వ ఆరాటం తప్ప చిన్న పత్రిక బాగు కోసం చిత్తశుద్ధి కరువైందని తెలంగాణ జర్నలిస్టుయూనియన్ మండిపడుతోంది. ఇప్పటికైనా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి చిన్న పత్రికలను ఎంపానెల్ మెంట్ చేసిన తర్వాతనే అక్రిడేషన్ జారీ చేయాలని చిన్న పత్రిక మంచి రేట్ కార్డు ఫిక్స్ చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

# ఢిల్లీలో ‘భాగీదారి న్యాయ్ సమ్మేళన్’లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- తల్కటోరా స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ ఓబీసీ సమ్మేళన్‌లో కీలక నేతల సందడి





**న్యూఢిల్లీ, జూలై 25 (తెలంగాణ పత్రిక):**ఢిల్లీలో శుక్రవారం జరిగిన ‘భాగీదారి న్యాయ్ సమ్మేళన్’ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సమ్మేళన్‌ను కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం తల్కటోరా స్టేడియంలో ఘనంగా నిర్వహించింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ "కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలన్నింటిలో కుల గణన మరియు ‘జనాభా ఎక్స్‌రే’ నిర్వహణకు పార్టీ పూర్తి స్థాయిలో కట్టుబడి ఉంది" అని ప్రకటించారు.కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ "కుల ఆధారిత జనాభా గణనను దేశ వ్యాప్తంగా అమలు చేయాలని, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాం. విద్యా రంగంలో వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగేలా రిజర్వేషన్లు కల్పించాల"ని కేంద్రాన్ని కోరారుఈ సమ్మేళన్‌లో తెలంగాణ రాష్ట్ర నుండి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, రాజ్ ఠాకూర్, ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీ హనుమంత్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాయికల్ శ్రీనివాస్, అప్పరెడ్డిగూడ మాజీ డిప్యూటీ సర్పంచ్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ, భవిష్యత్ రాజకీయ అజెండాలో సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఉండబోతోందని, భాగీదారిత్వమే నూతన భారత్‌కు దారి చూపుతుందని అభిప్రాయపడ్డారు.

# జింఖానా మైదానంలో మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడలు

- కంటోన్మెంట్ బోర్డ్ సీఈఓ మధుకర్ నాయక్ కు ఆహ్వానం..
- అందజేసిన జంపన ప్రతాప్,అసోసియేషన్ సభ్యులు..



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 25తెలంగాణ పత్రిక :**మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చే నెల3 న సికింద్రాబాద్ జింఖానా మైదానంలో నిర్వహిస్తున్నామని, అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ప్రభు కుమార్ గౌడ్ తెలిపారు. శుక్రవారం బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ ను,అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ప్రభు కుమార్ గౌడ్, స్టేట్ ట్రెజరర్ డి.లక్ష్మి లు కలిసి ఆహ్వానంఅందజేశారు.ఈ సందర్భంగా మాస్టర్ అథెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ప్రభు కుమార్ గౌడ్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యంగా ఉండడం కోసం మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడలను ప్రోత్సహిస్తున్నామని,పాల్గొన్న క్రీడాకారులకు సర్టిఫికెట్,టీ షర్ట్ ఇస్తున్నామని తెలిపారు. జింఖానా మైదానంలో ఒక్కరోజు నిర్వహించే అథ్లెటిక్స్ కార్యక్రమానికి 30 సంవత్సరాల నుండి,100 సంవత్సరాల వయసు గల మహిళలు,పురుషులు పాల్గొంటున్నారని చెప్పారు.ఏక్రీడలు నిర్వహించిన జంపన ప్రతాప్ఎంతో సహకారం అందిస్తారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే, ఒలంపిక్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ మల్లారెడ్డి,మాస్టర్ అథ్లెటిక్స్ రాష్ట్ర అధ్యక్షులుమర్రి లక్ష్మణ్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ యం.దేవేందర్ రెడ్డి లు హాజరవుతారని తెలియజేశారు..

## హెడ్ కానిస్టేబుల్ను సన్మానించిన వ్యాపారి



**కామారెడ్డి ,జులై 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి పోలీస్ అవుట్ పోస్టు యందు విధులు నిర్వర్తిస్తున్న టి. లక్ష్మణరావు, హెడ్ కానిస్టేబుల్ అనాధలకు పేదవారికి మానవత్వంతో ఎంతోమందికి సేవ చేస్తున్నందుకు ప్రముఖ వ్యాపారివేత మీనాక్షి షాప్ ఓనర్ వెంకటేశ్వర్లు సన్మానం చేసి అభినందనలు తెలిపినారు. ప్రజలకు మంచి చేసే ఆఫీసర్ ను ప్రభుత్వాసుపత్రి అవుట్ పోస్ట్ యందు నియమించినందుకు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపినారు.

## విద్యార్థులు గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనీ పాట రూపంలో ప్రదర్శించారు





**విద్యాధికారి రాము గొల్లపల్లి జూలై 25తెలంగాణ పత్రిక :**గొల్లపల్లి మండలం కేంద్రంలో తెలంగాణ మోడల్ స్కూల్లో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు నషా ముక్త భారత్ అభియాన్ లో భాగంగా విద్యార్థుల్లో మత్తు పదార్థాల దుర్వినియోగము,అక్రమ రవాణా అడ్డుకట్ట పట్ల సమాజంలో, విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి మత్తు పదార్థాల దుర్వినియోగం ద్వారా వచ్చే ప్రమాదాల పట్ల జాగ్రత్త తీసుకునేందుకు సమాజంలో బాధ్యతగా వ్యవహరించేందుకు ది స్కూల్ చాలెంజ్ పోటీలో భాగంగా గంజాయి, మత్తు పదార్థాల దుర్వినియోగం వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఒక మంచి పాట రూపంలో ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవిశంకర్, భోగ ప్రవీణ్, మామిడాల ప్రియాంక,వనిత తిరుపతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఎరువు ల దుకాణాలు
# తనిఖీ చేసిన అధికారులు

**భీమారం జులై 25 తెలంగాణ పత్రిక:** మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భీమారం మండల వ్యవసాయ అధికారి అత్తె సుధాకర్,మండల తాసిల్దార్ సదానందం మరియు ఎస్ఐ శ్వేత మండల టాస్కోర్స్ టీం గా ఏర్పడి ఎరువుల గోదాములను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా మండల వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ మాట్లాడుతూ రైతులకు యూరియా సరఫరా లో ఎలాంటి కొరత లేకుండా చూడడమే ఈ టాస్కోర్స్ టీం యొక్క ఉద్దేశమని, కృత్రిమ కొరత లేకుండా చూడడం , ఎరువుల దుకాణాల ముందు స్టాక్ బోర్డు, ధరల పట్టిక తప్పకుండా ఉండాలని ఆదేశించారు. వ్యవసాయ అవసరాలకు తప్ప ఏ ఇతర అవసరాలకు యూరియా అమ్మ వద్దని వాడవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎరువు ల దుకాణాల యజమానులు ఇంకా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఎన్నికల ముందు
# ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**సంగారెడ్డి జూలై 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :**ప్రభుత్వం వృద్ధులు, మరియు దివ్యాంగులకు, వితంతువులకు, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయ కురాలు గీతా డిమాండ్ చేశారు. సంగారెడ్డి పట్టణంలో శుక్రవారం సర్వే నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు. 6000 పెన్షన్ ఇస్తామన్న హామీ ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. ప్రభుత్వం హామీలపై పోరాటానికి సిద్ధమవుతామని ఆమె డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ తరపున దివ్యాంగులకు మరియు వృద్ధులకు ఇచ్చిన మాట నిలబడి ఉండని ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఇట్లాంటి ప్రభుత్వాలు హామీలు ఇచ్చి మభ్యపెట్టి ప్రజలను మోసం చేస్తున్నాయని ఇలాంటి అప్పుడు ప్రభుత్వానికి మెంటైనెన్స్ చేసే పని చేతకాకపోతే వేరే పార్టీలు అందిస్తాయని ఆమె తెలిపారు. చేతగాని ప్రభుత్వాలు రాజీనామాలు చేసి వేరే ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకుంటారు కాబట్టి మోసం చేసిన ప్రభుత్వాన్ని దివ్యాంగుల తరపున మరియు వృద్ధులు అందరి తరపున హామీ ఇవ్వడం జరిగినది. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆమెని నిలబెట్టుకొని మళ్లీ ఎన్నికలకు రావాలని ఆమె డిమాండ్ చేశారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన గండ్ర



**చిట్యాల ,తెలంగాణ పత్రిక:**మండల కేంద్రంలోని మాజీ ఉపసర్పంచ్ కోడెల రాజయ్య గారి కుటుంబాన్ని భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరావ ర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియ ంచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అల్లం రవీందర్. వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ చిట్యాల యూత్ అధ్యక్షుడు తవటం నవీన్ ,టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్ పెరుమాండ్ల రవీందర్ ,
పిట్ట సురేష్ పసుపుల శీను, కోడేల రాజమల్లు ,సదానందం ,రవి రాంబాబు, నరేందర్, తాటిపల్లి శీను రజినికాంత్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోథ్ ప్రభుత్వ దవాఖానా కొత్త డాక్టర్ లు సన్మానం

- మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ అనిల్ కుమార్



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 25 :-** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రం లో గల ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చిన నూతన రెగ్యులర్ డాక్టర్ గా వచ్చిన బోథ్ గ్రామ వాస్తవ్యుడు శబరి రామ్, మహిళా డాక్టర్ సురక్ష లను మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యం లో శాలువాతో సన్మానం చేశారు అనంతరం మాసం అనిల్ కుమార్ మాట్లాడుతూ వైద్య వృత్తి చాలా గొప్పది అని తమ ప్రాణాలు లెక్క చేయకుండా ఎందరో ప్రాణాలు కాపాడుతూ పునర్జన్మ ఇస్తున్నారు అని తెలిపారు మరియు బోథ్ కి చెందిన శబరి రామ్ కష్టపడి చదివి ఇప్పుడూ డాక్టర్ అయ్యి ఊరు కి సేవ చేద్దాం అని ఉద్దేశం తో ఇక్కడే నూతనంగా డాక్టర్ గా సేవలు చేయడం చాలా అభినందనీయం అని తెలిపారు డాక్టర్ శబరిష్ కి బోథ్ ప్రజల తరుపున ధన్యవాదాలు అని తెలిపారు ఈ కార్యక్రమం లో దుర్గ కమిటీ అధ్యక్షుడు పాలిక్ రమేష్, తుం శివ, మందుల అశోక్, ఆడెపు సాయి విఘ్నేష్, పడిగేల మణిరత్నం మరియు మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు

## కంకోల్ లో కూరగాయల మార్కెట్ పశువుల సంత ఏర్పాటుకు స్థల సేకరణ పరిశీలించిన ఆర్డిఓ రవీందర్ రెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు జూలై 25 :**సంగారెడ్డి జిల్లా త్వరలో కంకోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభిస్తాం కంకోల్ లో కూరగాయల మార్కెట్ పశువుల సంత ఏర్పాటుకు స్థల సేకరణ చేపట్టాలని రెవెన్యూ అధికారులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. శుక్రవారం గ్రామానికి చెందిన ప్రతినిధులతో సంగారెడ్డి లోని తన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కంకోల్ గ్రామంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులు త్వరలో పూర్తిచేసి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు, మండల ప్రజాప్రతినిధులు సతీష్ తదితరులు పాల్గొన్నారు

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత



**తుర్కపల్లి , జూలై 25 (తెలంగాణ పత్రిక) :**తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బింగి సాయిలు, పడాల రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని శుక్రవారం మృతుల కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు బోరెడ్డి మహిపాల్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పసుల సత్యనారాయణ యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆకుల బాలరాజు, కోట జాన్సన్, బింగి బాలయ్య, సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కవ్వాల్ టైగర్ జోన్ ఆంక్షలు ఎత్తివేయాలని చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపిన భూక్యా జాన్సన్ నాయక్



**జన్నారం జూలై 25 (తెలంగాణ పత్రిక) :**కవ్వాల్ టైగర్ జోన్ పేరిట అటవీ శాఖ అధికారులు అమలు చేస్తున్న ఆంక్షలను తొలగించాలని డిమాండ్ చేస్తూ, భూమాచారి,బద్రి నాయక్ గత కొన్ని రోజులుగా జన్నారం మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈ దీక్షకు బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ శుక్రవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల హక్కులను కాపాడటం బీఆర్ఎస్ పార్టీ ప్రథమ కర్తవ్యం అని,ఈ పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ పక్షాన పూర్తి మద్దతు తెలుపుతున్నామని అన్నారు. ఈ ఆంక్షల వల్ల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని తక్షణమే ఆంక్షలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో %దీ=గా% పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడలో గిరిజన దర్బార్



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- జూలై 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, శుక్రవారం రోజున కొత్తగూడ లో గిరిజన దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ ను కలిసి ముస్మి గ్రామ పంచాయతీ లో వివిధ అభివృద్ధి పనుల గురించి వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయతీలో కావలసిన గ్రావెలింగ్ రోడ్స్, సిసి రోడ్లు, బొత్యానిగూడెం స్కూలు డ్రెస్ కోడ్ గురించి, ముస్మి తండా మంచినీళ్ళ బావి కి కరెంటు సప్లై కోసం, కరెంటు పోలు మంజూరు చేయడం గురించి మొదలగు అభివృద్ధి పనులను మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బానోత్ దేవేందర్ నాయక్, ఐటీడీఏ పీవో చిత్ర మిత్ర ఐఏఎస్ ను కోరారు.

## పదవ తరగతి విద్యార్థులకు మోడీ కానుకగా సైకిళ్ల పంపిణీ హర్షనీయం

- బిజెపి సీనియర్ నాయకులు ఉడుత కుమార్ యాదవ్



**వీణవంక ప్రతినిధి, జులై 25( తెలంగాణ పత్రిక) :**'మోదీ కానుక'గా పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. విద్య, వైద్యం విషయంలో ప్రతి ఒక్క పార్లమెంట్ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, వాటి అభివృద్ధికి మరింత కృషి చేయాలన్న ప్రధాని నరేంద్ర మోడీ మాటలే స్ఫూర్తిగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హోమ్ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు 20వేల సైకిళ్ల పంపిణీ చేయాలనే ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మొదటి ఆస్తి కింద ఈ సైకిళ్లు నిలుస్తున్నాయనే భావన ఆనందం కలిగిస్తోంది. బీజేపీ మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గొట్టుముక్కల సంపత్ రావు, వీరస్వామి, ఉడుత కుమార్, బూత్ అధ్యక్షులు జాన్ అరవింద్, ఓదెలు, హరీష్ రెడ్డి, సదానందం, మహేందర్, సాయి కృష్ణ, అనిల్, సిద్దిరాజు పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు,బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు మున్సిపల్ కమిషనర్



**సంగారెడ్డి జూలై 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :**చెత్త సేకరణ లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో చెత్త సేకరణ సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తడి, పొడి చెత్తను ప్రతి ఇంటి నుంచి వేర్వేరుగా సేకరించాలని తెలిపారు. వాడు అధికారులు దీనిపై ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. చెత్త తీసుకపోయే సిబ్బంది కార్యాలయంలో డబ్బులు ఎవరు ఇవ్వట్లేదని కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో ఆయన మండిపడ్డారు. మీరు పైసలు మేమే తీసుకుంటాము మా యొక్క బాధ్యతని వారు చెప్పడంతో తడి చెత్త పొడి చెత్తను వేరు వేరు చేసి తీసుకెళ్తామని రాసిచ్చిన బాండ్లు ఉన్నాయి కాబట్టి మీరు వార్డ్ బాయ్ తో అధికారులు ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించి చెత్తను సేకరించాలని ఆయన హెచ్చరించారు. మీ దగ్గరికి ఎవరు రారు కాబట్టి నీ బాధ్యత ఉంటుందని మీరు రాసిచ్చిన కాగితాలు సంతకాలు చేసినటువంటి మున్సిపల్ కార్యాలయంలో ఉన్నాయి కాబట్టి మీరు చేస్తామని ఒప్పుకున్నారు కాబట్టి చేయాలని ఆయన వారికి సూచించారు. రేపటి నుంచి ఇక్కడ కూడా చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.

# వానొచ్చానంటే వ్యాధులొస్తాయి,వైరల్ ఫీవర్లు వస్తాయి....!





**తెలంగాణ పత్రిక బ్యూరో,(తెలంగాణ పత్రిక) జూలై 25**

వర్షాకాలం వచ్చిందంటే చాలు,ఆస్పత్రులు, క్లినిక్‌లు రద్దీతో నిండిపోయి ఉంటాయి. వాతావరణం లో మార్పులు, ఆవాసాలు శుభ్రం లేకపోవడంతో విష జ్వరాలు ప్రబలుతాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ రకరకాల వ్యాధులతో ఆసుపత్రుల పాలవుతారు.చిన్న రోగమే కదా అని చికిత్స తీసుకోకుండా ఇంట్లోనే ఉంటే,అది మరింత ఎక్కువయ్యే ప్రమాదం కూడా ఉంటుంది. వర్షాలు పడగానే ఇంటి ముందు నిలిచే నీరు,అక్కడ పెరిగే దోమలే వీటికి ప్రధాన కారణం.అధికారులు నామమాత్రం గా తీసుకునే చర్యల కారణంగా,ప్రజలు వ్యాధుల బారినపడుతున్నారు.మరి వానాకాలం తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటీ.రోగాల బారిన పడకుండా మనల్ని మనం ఎలా రక్షించుకోవాలో అనేది ఈ స్టోరీ సారాంశం. వానొచ్చేనంటే వరదస్తాది,అనేది ఎంత నిజమో వరద వెంబడి వ్యాధులు కూడా వస్తాయి,అనేది అందరికీ తెలిసిందే,వానొచ్చేనంటే వ్యాధులొస్తాయి,వైరల్ ఫీవర్లు కూడా వస్తాయి అనేది నిజం.వానాకాలం వచ్చిందంటే చాలు,రకరకాల ఇన్ఫెక్షన్లు, జ్వరాలు,ఇతర అనారోగ్య సమస్యలు పీడిస్తుంటాయి. దోమలు విజృంభించడమే అందుకు కారణం.అందుకే,వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి మలేరియా,డెంగ్యూ,చికున్ గున్యా, టైఫాయిడ్, విష జ్వరాల లాంటివి విపరీతంగా వ్యాపిస్తూ ఉంటాయి.వర్షాకాలంలో వచ్చే వర్షాల వల్ల నీరు నిలవడంతో అందులో దోమలు తిష్టవేస్తాయి.అవి భయానక వ్యాధులు ప్రబలేందుకు కారణం అవుతాయి.ప్రస్తుతం రాష్ట్రంలో వారం రోజుల నుండి వర్షాలు కురుస్తుండటంతో, తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ జ్వరమొచ్చింది.రాష్ట్రవ్యాప్తంగా వైరల్ జ్వరాల కేసులు పెరుగుతున్నాయి.ఆరోగ్య శాఖ అధికారులు,మున్సిపలు అధికారులు అప్రమత్తం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. కొన్ని ప్రాంతాలలో అధికారులు అప్రమత్తం అయినప్పటికీ ఆ చర్యలు సరిపోవడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈసారి నైరుతి రుతుపవనాలు సాధారణం కంటే ముందే దేశంలోకి ప్రవేశించాయి. కానీ తెలంగాణలో మాత్రం జూన్ నెలలో ఆశించినంత వర్షం కురవలేదు.జూలై రెండో వారం నుంచి,రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకుకొన్ని లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి.మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్లు ఇదే సమయంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి.

**ప్రజలు వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

సాధారణంగా వర్షాకాలంలో జలుబు మొదలవుతుంది దాని వల్ల జ్వరం,దగ్గు,గొంతు నొప్పి,ఒళ్లు నొప్పులు ప్రారంభం అవుతాయి. సాధారణంగా అయితే అవన్నీ రెండు నుంచి మూడు రోజుల్లో తగ్గిపోతాయి.అయితే మూడు నుండి నాలుగు రోజులు దాటిన తర్వాత కూడా జ్వరం ఉంటే మాత్రం వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

ఇక కడుపు నొప్పి, కండరాల నొప్పి,శరీరంపై దద్దుర్లు ఏర్పడటం వంటి లక్షణాలు కనిపిస్తే, ఆలస్యం చేయకుండా ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలి.వర్షాలు పడుతుండటంతో ప్రస్తుత పరిస్థితుల్లో నీరు,ఆహారం ఎక్కువగా కలుషితం అయ్యే ప్రమాదం ఉంటుంది. కలుషితమైన నీరు తాగినపుడు గానీ, కలుషితమైన ఆహారం తిన్నపుడు గానీ,వాంతులు,విరేచనాలు అయి శరీరం డీహైడ్రేడ్ అయి స్పృహ తప్పి పడిపోయే అవకాశాలు ఉంటాయి.

నిర్లక్ష్యం చేస్తే కొన్నిసార్లు ప్రాణాల మీదికే వచ్చే ప్రమాదం ఉంటుంది.డయేరియా లక్షణాలు కనిపిస్తే,వెంటనే డాక్టర్‌ను సంప్రదించి సరైన చికిత్సను తీసుకోవాలి.మరీ ముఖ్యంగా పసిపిల్లలు, వృద్ధుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా,వెంటనే డాక్టర్ల వద్దకు తీసుకువెళ్లాలి.

**ఈ లక్షణాలు కనిపిస్తే టెస్టులు తప్పనిసరి**




వర్షాకాలంలో ఎక్కడపడితే అక్కడే నీటి గుంటల వద్ద దోమల యొక్క లార్వాలు పెరిగిపోవడంతో మలేరియా,డెంగీ వంటి వ్యాధి లక్షణాలతో చాలా మంది ఆస్పత్రులకు వెళ్తున్నారు.మూడు రోజులకు మించి జ్వరం ఉన్నట్లైతే డెంగ్యూ,మలేరియా టెస్ట్‌లు తప్పనసరిగా చేయించుకోవాల్సిందే. జ్వరంతో పాటు కడుపులో నొప్పి, వాంతులు,తీవ్రమైన తలనొప్పి ఉంటే టైఫాయిడ్ పరీక్షలు చేసుకోవాలి.చిన్న పిల్లల్లో జలుబు ఎక్కువగా ఉండటం,ముక్కు కారుతూ ఉండి,జ్వరం,దగ్గు, ఆయాసం,ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందిగా అనిపిస్తే,దాన్ని న్యుమోనియాగా భావించి వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లాలి.

**ప్రజలు తీసుకోవాల్సిన చర్యలు**

వర్షాకాలంలో వ్యాధుల బారిన పడకుండా ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలి.ఎప్పటికప్పుడు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.రోజుకు తప్పనిసరిగా ఆరు నుంచిఎనిమిది గంటల నిద్ర అవసరం.వర్షాకాలంలో తేలికపాటి వ్యాయామాలు చేసుకోవాలి.ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

దోమలు ఆవాసంగా మార్చుకునేందుకు ఏ అవకాశం ఇవ్వొద్దు.ఇంట్లో వర్షపు నీరు నిల్వ ఉండేందుకు ఆస్కారం ఉన్న వస్తువులన్నింటినీ (ఉదా: ప్లాస్టిక్ డబ్బాలు,మొక్కల తొట్టెలు) తొలగించాలి లేకపోతే ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి.

**ప్రజలు వ్యాధుల బారిన పడకుండా అధికారులు తీసుకోవలసిన చర్యలు**

వర్షాకాలంలో ఆరోగ్యశాఖతో పాటు మున్సిపల్ శాఖ అధికారులు కూడా ముందస్తుగానే చర్యలు తీసుకుంటారు.నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి,దోమలు చేరకుండా అక్కడ రసాయనాలు చల్లుతూ పట్టణాలలో, గ్రామాలలో ఉండే ప్రజలను వ్యాధుల బారిన పడకుండా తగు సూచనలు ఇవ్వాలి. మునిసిపల్ ప్రాంతాలలో అధికారులు,దోమలను తరిమికొట్టేందుకు కాలనీల్లో దోమల మందును వెదజల్లుతూ ఉంటారు.

అంతేకాకుండా వర్షాలు పడుతున్న సమయంలో చెట్లు విరిగినా,ఎక్కడైనా మ్యాన్ హోల్స్ నిండిపోయినా,తక్షణమే వాటిని తొలగించి,ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

- బిఎల్ఓ డ్యూటీ నుంచి మినహాయించాలి



**డోర్నకల్ జులై 25(తెలంగాణ పత్రిక) :**అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ద్వారా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ లకు బిఎల్ఓ డ్యూటీలను రద్దు చేయాలి. బిఎల్ఓ డ్యూటీకి సంబంధించిన బకాయిలు వెంటనే చెల్లించాలి అంగన్వాడీలు కుల గణన చేసిన బకాయాలను చెల్లించి.అంగన్వాడీ టీచర్లకు గవర్నమెంట్ ఇచ్చిన ఫోన్లో సిగ్నల్ రాక నోడ్ క్యాప్చర్ కావటం లేదని ప్రభుత్వం వెంటనే స్పందించి సిగ్నల్ వచ్చే మొబైల్ ఫోన్లను ఇవ్వాలని కలెక్టర్ కు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దార స్నేహ బిందు,బెస్త సంపూర్ణ, కుమ్మరి కుంట్ల జ్యోతి, సమ్మెట లలిత ,గుగులోత్ లీలాబాయ్,అనురాధ ,వేముల శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యతరగతి వ్యాపార ఉద్యోగ వర్గాలకు గాయత్రి బ్యాంక్ విశేష సేవలు

- కొనియాడిన మానేరు ఎన్జీవో అధ్యక్షులు చింతోజు భాస్కర్



**సిరిసిల్ల టౌన్ జూలై 25 (తెలంగాణ పత్రిక):** సిరిసిల్ల గాయత్రి బ్యాంక్ ఖాతాదారుడు ఒకరు ప్రమాదవశాత్తు మృతి చెందగా నామిని అయిన మృతుని తల్లికి ఒక లక్ష రూపాయలు చెక్కును శుక్రవారం అందజేశారు. గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఖాతాదారుడు ఉప్పుల శ్రీకాంత్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా అతని నిర్భయ సేవింగ్ ఖాతాపై ప్రమాద బీమా సౌకర్యం ద్వారా మృతుడి తల్లి ఉప్పుల గౌరవ్వ కు లక్ష రూపాయలు చెక్కును మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చింతోజు భాస్కర్ బ్యాంకులో అందజేశారు. గాయత్రి బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ సమ్మెట శ్రీనివాస్ సీనియర్ ఆఫీసర్ చిగురు శ్రీకాంత్ జూనియర్ ఆఫీసర్ జగ్గాని శరత్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానేరు ఎన్జీవో అధ్యక్షులు చింతోజు భాస్కర్ మాట్లాడుతూ మధ్యతరగతి వ్యాపార ఉద్యోగ వర్గాల ప్రజలకు గాయత్రి బ్యాంక్ రుణాలు అందజేస్తుందని వినియోగదారులకు 24 గంటలు ఏటీఎంలలో నగదును అందుబాటులో ఉంచుతుందని, సిరిసిల్ల పరిసర ప్రాంతాల ప్రజల నగదు అవసరాలను తీరుస్తోందన్నారు. నామమాత్రపు చార్జీలతో లక్ష రూపాయల ప్రమాద బీమా ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు తమ వంతుగా చక్కని బాధ్యతని నిర్వర్తిస్తోందని పేర్కొన్నారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ సమ్మెట శ్రీనివాస్ మాట్లాడుతూ మైక్రో, ఏటీఎం ఎ సి పి ఎస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేస్తున్నట్లు, వినియోగదారులకు ఈ కేవైసీ ద్వారా ఖాతాలను ఓపెన్ చేస్తున్నట్లు వెల్లడించారు. రైతులకు వ్యవసాయ రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు కస్టమర్ సర్వీస్ పాయింట్ బ్యాంకింగ్ కరస్పాండెంట్స్ నియమించి వినియోగదారుల చెంతకే బ్యాంకు సేవలను తీసుకొస్తున్నట్లు తెలిపారు.

## మట్టా దయానంద్ పరామర్శ

**పెనుబల్లి, జులై 25 (తెలంగాణ పత్రిక) :**పెనుబల్లి మండలం, కొత్త కారాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మేడ భాస్కర్ రావు ఇటీవల అనారోగ్య పాలుకాగా శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయుకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన లక్కినేని రఘు



**కల్లూరు, జులై 25 (తెలంగాణ పత్రిక) :**కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో గల పలు కుటుంబ సభ్యులను మాజీ జెడ్పిటిసి, బి ఆర్ఎస్ పార్టీ మండల నాయకులు లక్కినేని రఘు కలుసుకొని పరామర్శించారు. ముందుగా పట్టణ పరిధిలోని అనారోగ్యంతో, బాధపడుతున్న కప్పల బంధం రోడ్డుకు చెందిన షేక్ ఇర్షద్ఆరోగ్య స్థితిని మండల మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి ద్వారా తెలుసుకొని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలను, అతని తల్లి షమీమున్నిసాకు అందజేశారు. అదేవిధంగా ఇటీవల కాలంలో గుండెకు సంబంధించిన వైద్యం చేపించుకున్న పుల్లయ్య బంజర్ రోడ్డు కు చెందిన మాడిశెట్టి కృష్ణయ్య, నాయుడు హోటల్ అధినేత కందుల రాధాకృష్ణ లను పరామర్శించి వైద్య పరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**గుండాల, తెలంగాణ పత్రిక:** గుండాల మండలంలోని అంబాల గ్రామంలో ఎంపీడీఓ డి. దేవేందర్ రావు ఫ్రైడే- డ్రైడే లో భాగంగా స్వచ్ఛధనం -పచ్చదనం,వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించి మొక్కలను నాటారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా నిర్మాణ దశలో ఉన్న పనులను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలను చేపట్టాలని లబ్ధిదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సైదులు, హౌసింగ్ ఏఈ కావ్య శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన గోదాం రైస్ మిల్లు ను ప్రారంభించిన

- తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూర్ జులై 25(తెలంగాణ పత్రిక) తాండూర్ :**నియోజకవర్గం బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నావంధీ (సొసైటీ) ఆధ్వర్యంలో నాబార్డ్ నిధులతో నూతనంగా నిర్మించిన గోదాం, రైస్ మిల్లు ను ప్రారంభించిన తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి. ఈ మేరకు తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... కష్టకాలంలో కర్షకులను కాపాడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులను పట్టించుకునే పాలకులే కరువయ్యారని పేర్కొన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంకులను తలపించే విధంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నావంధీ మండల వ్యాప్తంగా రైతులకు సకాలంలో అతి తక్కువ వడ్డీ రేటుకే రుణాలను అందిస్తుందని పేర్కొన్నారు. మరికొన్ని రోజుల్లోనే సొసైటీ ఆధ్వర్యంలో బషీరాబాద్ మండల వాహనదారులకు పెట్రోల్ బంక్ సేవలు అందుబాటులోకి రానున్నట్లు తెలియజేశారు.సొసైటీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ప్రాతిపదికంగా పనిచేసే ఉద్యోగులను జీవో నెంబర్ 44 ప్రకారం ప్రభుత్వ రంగ ఉద్యోగులుగా నియమించేందుకు కృషి చేశామని తెలియజేశారు. సొసైటీ ఆధ్వర్యంలో పనిచేసే సిబ్బంది రైతులకు జవాబుదారీగా ఉండాలని, సకాలంలో రైతులకు కొరత లేకుండా యూరియా, డిఏపి అందించాలని, రైతులకు సేవలు అందించడం పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే బదిలీకి గురవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి అధ్యక్షులు కొత్తకూర్మ సత్తయ్య, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నావంధీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి, అజయ్ ప్రసాద్, బషీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మాధవరెడ్డి, చందర్ నాయక్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నావంధీ డైరెక్టర్లు అశోక్ గౌతం, తోట గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింలు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సును విజయవంతం చేయండి

- కందుకూరి సోమన్న మాదిగ హనుమకొండ జిల్లా ఎంఎస్పి ఇన్చార్జి
- బండారి సురేంద్ర మాదిగ ఎం ఎస్ పి హనుమకొండ జిల్లా అధ్యక్షులు



**ధర్మసాగర్ జులై 25 (తెలంగాణ పత్రిక):** ప్రభుత్వం వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు నేత బీడీ కార్మికులకు చేయూత పెన్షన్దారులందరికీ వెంటనే 2000 నుండి 4000వరకు 4000 నుంచి 6000 వరకు పెన్షన్ పెంచాలని కండరాల క్షీణిత బాధితులకు 15 వేల రూపాయలు పింఛన్ పెంచాలని డిమాండ్ చేస్తూ త్వరలో హనుమకొండ జిల్లా కేంద్రంలో మందకృష్ణ మాదిగ పాల్గొనే చేయూత పెన్షన్ దార్ల జిల్లా సదస్సును విజయవంతం చేయగలరనీ కందుకూరి సోమన్న మాదిగహనుమకొండ జిల్లా ఇన్చార్జి బండారి సురేంద్ర మాదిగ ఎం ఎస్ పి హనుమకొండ జిల్లా అధ్యక్షులు అన్నారు.ధర్మసాగర్ మండలం
సాయి పేట గ్రామములో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసిన వికలాంగుల వృద్ధుల వితంతువుల ఒంటరి మహిళల చేయూత పెన్షన్ దారుల గ్రామ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల హనుమకొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ గారు. ఎం ఎస్ పి హనుమకొండ జిల్లా అధ్యక్షులు బండారి సురేంద్ర మాదిగ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల వృద్ధుల వితంతువుల ఒంటరి మహిళల నేత బీడీ కార్మికుల చేయూత పెన్షన్ లు చేయూత ఆసరా పెన్షన్లు 2000 నుండి 6000 వరకు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు.పెన్షన్ల సాధన కోసం ఆగస్టు 13వ తేదీన హైదరాబాదులో లక్షలాది మందితో నిర్వహించే వికలాంగుల చేయూత ఆసరా పెన్షన్ల మహా గర్జన సభను విజయవంతం చేయడానికి హనుమకొండ జిల్లా కేంద్రంలో జరిగే వికలాంగుల చేయూత పెన్షన్దారుల జిల్లా సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ విహెచ్ పేస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారనీ కావున వికలాంగుల చేయూత పింఛన్దారులందరూ ప్రతి గ్రామం నుండి 100 మందికి తగ్గకుండా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి సరిత ఉపాధ్యక్షులు జిల్లా రాజకుమార్ ప్రధాన కార్యదర్శి గంగారపు చేరాలు కార్యదర్శి సింగార పోచయ్య ప్రచార కార్యదర్శి సోంపల్లి భద్రమ్మ గ్రామ శాఖ అధ్యక్షులు సింగార సునీత చేయూత పెన్షన్ ధరల కమిటీ అధ్యక్షులు వజకారి ప్రకాష్ ఉపాధ్యక్షులు కడారి రాజయ్య ప్రధాన కార్యదర్శి బుర్ర కార్యదర్శి రఘుపతి
సహాయ కార్యదర్శి పెంద్యాల రాజయ్య కోశాధికారి మురగని యాదమ్మ ప్రచార కార్యదర్శి గ్రామ కార్యవర్గ సభ్యులు ఊరట వెంకటయ్య మండల కొమురయ్య చేపూరి కొమ్ములు సోంపల్లి సౌకమ్మ నమూనా రాధ కుంట నర్సమ్మ కుంట రాజయ్య సోంపల్లి చిలకమ్మ మండల బుచ్చయ్య పొన్నం బీరయ్య
సోంపల్లి భద్రమ్మ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ధర్మసాగర్ మండల ఇన్చార్జి గంగారం శ్రీనివాస్ మాదిగ
ఎమ్మార్పీఎస్ సాయి పేట గ్రామ కమిటీ బాధ్యులు
సింగార పవన్ గంగారపు రాజు గంగారపు కుమార్ గంగారపు చేరాలు సోంపల్లి సూరిబాబు
సింగార పోచయ్య సోంపల్లి రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరం ప్రారంభించిన కమిషన్ చైర్మన్



**దుబ్బాక, జూలై25 (తెలంగాణ పత్రిక):** దుబ్బాక మండలం పెద్ద చీకోడు గ్రామంలో సిద్దిపేట లోహిత్ సాయి హాస్పిటల్ సౌజన్యంతో గ్రామ తాజా మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరై ప్రారంభించారు.ఈ శిబిరంలో గుండె దడ, చాతినొప్పి, గుండెల్లో మంట, బిపి, షుగర్, స్త్రీల సంబంధిత సమస్యలు, కిడ్నీ సమస్యలు మోకాళ్ళ నొప్పులు పలు రకాల సమస్యలకు ఉచితంగా రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, ఎముకల పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని చికోడు గ్రామ ప్రజలు, ఇతర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు డాక్టర్ భాస్కర్, వైద్యరాలు, వైద్య సిబ్బంది, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, గంభీర్ పూర్ మాజీ సర్పంచ్ కరికె భాస్కర్, ఆరేపల్లి మాజీ సర్పంచ్ కృష్ణంరాజు, గ్రామ ఉపసర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను ప్రజల అవసరాలకు వినియోగించండి ఆకుల సతీష్



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** ప్రభుత్వ భూములను ప్రజా అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ కోరారు. నిజాంపేట్ గ్రామంలో సర్వేనెంబర్ 274 లో అనుమతులు తీసుకొని సర్వే నెంబర్ 233/15 ప్రభుత్వ భూముల్లో ఇష్టానుసారంగా నిర్మిస్తున్న 2 విల్లాస్ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమి కాపాడాలని అడిషనల్ కమిషనర్, ఎమ్మార్వో కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని ఎక్కడ చూసినా ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తూ ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారన్నారు. బాచుపల్లి సర్వేనెంబర్ 495 లో సామాజిక భవనం 15 గుంటలలో ఉందని, బిల్డింగ్ కాంపౌండ్ వాల్ తో పాటు ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించుకొన్నారని, అలాంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిలో ఉన్న బిల్డింగును ప్రజా అవసరాలకి వినియోగించాలని ఫిర్యాదు చేశారు.

# కబడ్డీ క్రీడాకారులు దేశానికి మంచి పేరు తీసుకురావాలి

- జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చూపాలి
- కబడ్డీ అంటే కేరాఫ్ కరీంనగర్ గా తీర్చిదిద్దుతాం
- క్రీడాకారులకు అన్ని రకాలుగా అండగా ఉంటాం..
- కబడ్డీ టోర్నమెంట్ విజేతలకు నగదు బహుమతులు అందిస్తా ..
- జిల్లాలోనే మొట్టమొదటి సీబీఎస్సీ స్కూలు వివేకానంద స్కూలే ..
- అత్యుత్తమ విద్యకు కేరాఫ్..
- కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వెలిచాల రాజేందర్ రావు
- అట్టహాసంగా వివేకానంద సీబీఎస్ఈ హై స్కూల్లో ఏపీ..తెలంగాణ 7 వ క్లస్టర్ కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం ..
- ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా హాజరైన వెలిచాల రాజేందర్ రావు..







**కరీంనగర్ తెలంగాణ పత్రిక జులై 25:** కబడ్డీ క్రీడాకారులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి దేశానికి మంచి పేరు తీసుకురావాలని కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. ఇందుకోసం కబడ్డీ క్రీడాకారులు కఠోరంగా శ్రమించాలని సూచించారు. శుక్రవారం కరీంనగర్ లోని వివేకానంద సీబీఎస్సీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఏపీ తెలంగాణ 7 వ క్లస్టర్ కబడ్డీ టోర్నమెంటుకు వెలిచాల్ రాజేందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదట వివేకానంద హై స్కూల్ ఎన్సీసీ విద్యార్థులు రాజేంద్రరావుకు ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా సిబిఎస్ సి క్లస్టర్ కబడ్డీ టోర్నమెంట్ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్ రావు మాట్లాడుతూ కబడ్డీ అంటేనే కరీంనగర్ జిల్లా కేరాఫ్ గా తీర్చిదిద్దుతామనీ, ఇందుకోసం కబడ్డీ క్రీడాకారులకు శిక్షణతోపాటు అన్ని వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా కబడ్డీ క్రీడాకారులకు నిలయంగా మారుస్తామని, ఇందుకు ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ సహాయం తీసుకుంటామని తెలిపారు. తద్వారా కరీంనగర్ జిల్లా క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపేలా వారిని తయారుచేస్తామని తెలిపారు. పోటీలు అన్నప్పుడు గెలుపోటములు సహజమనీ వాటిని సమానంగా స్వీకరించాలని అప్పుడే మంచి క్రీడాకారులు అనిపించు కుంటారని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. క్రికెట్ తర్వాత అత్యంత క్రేజ్ ఉన్న క్రీడ కబడ్డీ క్రీడా అనీ, క్రీడాకారులు కబడ్డీపై ఆసక్తి కనబరచాలని సూచించారు. ప్రతిరోజు విద్యార్థులు క్రీడలకు కొంత సమయం కేటాయించాలనీ నిత్యం సెల్ఫోన్లు చూస్తూ సమయాన్ని వృధా చేసుకోవద్దని పేర్కొన్నారు. ఈ క్లస్టర్ కబడ్డీ టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన జట్లకు తాను స్వయంగా నగదు బహుమతి అందిస్తానని రాజేంద్రరావు ప్రకటించారు. వివేకానంద సీబీఎస్ఈ హైస్కూలు 45 సంవత్సరాల క్రితం ప్రారంభమైందని తెలిపారు. కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి సిబిఎస్ స్కూలు వివేకానంద స్కూల్ అని, ఈ స్కూల్ నిర్వాహకులు అత్యుత్తమ విద్యను అందిస్తూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తున్నారని తెలిపారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది దేశ విదేశాల్లో మంచి పొజిషన్లో స్థిరపడడం అభినంద నీయమని రాజేందర్ రావ్ పేర్కొన్నారు. రాష్ట్రం తో పాటు అనేక ప్రాంతాల్లో ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారని రాజేందర్ రావు తెలిపారు. టోర్నమెంట్ విజేతలకు నగదుబావుతున్న అందిస్తానని రాజేందర్రావు ప్రకటించడంపై జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఈ కబడ్డీ టోర్నమెంటు పోటీలు ఆదివారం వరకు కొనసాగుతాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నాడి అమిత్ కుమార్, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సీ హెచ్ సంపత్ రావు, జిల్లా కార్యదర్శి మల్లేశం గౌడ్, రెఫరీ బోర్డు చైర్మన్ లక్ష్మీనారాయణ, సిబిఎస్ సి అబ్జర్వర్ లెంక వెంకటరమణ వివేకానంద సీబీఎస్ఈ హైస్కూల్ చైర్మన్ పోల్సాని సుధాకర్, డైరెక్టర్ లలిత కుమారి, ప్రిన్సిపాల్ రేణుక, వైస్ ప్రిన్సిపాల్ ప్రశాంత్, హెచ్ఎం అనిత, అడ్మిన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చిత్తరంజన్, అడ్వైజరీ మెంబర్ గంద్ర లక్ష్మణరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ టి సత్యనారాయణ, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, అధికారులు, 800 మంది కబడ్డీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ పి ప్రావీణ్య రెడ్డీ గారిని మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్క అందజేశారు

- జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి గా వి. నీలిమ బాధ్యతల స్వీకరణ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు జూలై 25 సంగారెడ్డి జిల్లా :** గిరిజన అభివృద్ధి అధికారి గా వి నీలిమ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆమె జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య రెడ్డీ గారిని మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్క అందజేశారు

# రోడ్డు మధ్యలో గుంతలు.ప్రమాదకరంగా మారిన రోడ్డు నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టండి



**బోయినిపల్లి (తెలంగాణ పత్రిక, జులై, 25) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం సమీపాన కొదురుపాక వెళ్లే రహదారి కల్వర్టు ను అనుకోని రోడ్డు మధ్యలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షాకాలం వచ్చిందంటే, వాహనదారులకు ఈ కల్వర్టు,ప్రమాదకరంగా మారింది. రాత్రి సమయంలో ఈ రోడ్డు వెంబడి వెళ్లాలంటే ప్రాణాలు అరిచేతులో పెట్టుకొని వెళ్లవలసిన పరిస్థితి దాపురిస్తుంది. అధికార యంత్రాంగం తూతూ మంత్రంగా గుంతలలో మొరంబోసి చేతులు దులుపుకుంటున్నారు. శాశ్వత పరిష్కారం చూపడం లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ అధికారుల నిర్లక్ష్యం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురై పరిస్థితి ఏర్పడుతుంది. జరగరాని ప్రమాదం జరిగితే మరి ఎవరు బాధ్యత వహిస్తారు అని మండల ప్రజల పక్షాన సిపిఎం పార్టీ పక్షాన ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రశ్నించడం జరుగుతుంది. రోడ్ల భవనాల శాఖ అధికార యంత్రంగం శాశ్వత పరిష్కారం చూపి ప్రమాదాలు జరగకుండా మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని అలాగే నూతన బ్రిడ్జి ని నిర్మించాలని,ఈ సందర్భంగా పత్రిక ముఖంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,కి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచా అశోక్, మరియు మండల సిపిఎం పార్టీ నాయకులు కుడుకల గిరిబాబు పాల్గొన్నారు.

# భరోసా బాధితులకు పోలీసు కమిషనర్ భరోసా

- కేంద్రంలోని మహిళలు పిల్లలకు మనోధైర్యం న్యాయం అందిస్తాం
- కేంద్రం సేవలు మరింత విస్తరిస్తాం
- నిజామాబాద్ పోలీసు కమీషనర్ సాయి చైతన్య

**తెలంగాణ పత్రిక – నిజామాబాద్ బ్యూరో :** నిజామాబాద్ పోలీసు శాఖ ఆధ్వర్యంలోని భరోసా కేంద్రంలో ఉన్న బాధితులకు పోలీసు కమిషనర్ సాయి చైతన్య భరోసా కల్పించారు.. ప్రతీ మహిళ పిల్లలు భద్రతగా, గౌరవంగా జీవించాలన్నదే తమ అభిలాష అని ఆకాంక్షించారు. భరోసా కేంద్రం సేవలను మరింత విస్తరించి, బాధితుల కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని వెల్లడించారు.. నిజామాబాద్ పోలీస్ కార్యాలయంలోని భరోసా కేంద్రంలో నమోదైన పోక్సో రేప్ కేసులలో ఏడుగురు బాధిత మహిళలు పిల్లలకు పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య చెక్కులను అందించారు.. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా మహిళలకు మనోధైర్యం, న్యాయం అందించడం పోలీస్ శాఖ యొక్క ముఖ్య లక్ష్యాలలో ఒకటని చెప్పుకొచ్చారు. బాధిత మహిళలకు పిల్లలకు ఆర్థిక సాయం అందించడం ద్వారా పునరాగాసానికి తోడ్పాటు అందించినందుకు సంతృప్తిగా ఉందని అభిప్రాయ పడ్డారు. నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ అడ్మిన్ బస్వారెడ్డి, భరోసా సెంటర్ కో–ఆర్డినేటర్ జి. రోజా, లీగల్ అడ్వయిజర్ దయాణ గీతిక మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ పుష్పవతి, మౌనిక, సవిత, ఎ.ఎన్.ఎమ్లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి కాషాయ జెండా ఎగరవేస్తాం

- బీజేపీ మండల అధ్యక్షులు: ఎడపల్లి పరశురామ్

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై,25) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు పరశురామ్ ఎడపల్లి, నాయకత్వంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్, బోయినిపల్లి బీజేపీ జెడ్పిటిసి ఎన్నికల ప్రభారీ దుబాల శ్రీనివాస్,హాజరై.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ మాయమాటలను , నాటకాలను నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు , 420 హామీల మోసం ప్రజలకు అర్థమైందని జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. ప్రజలంతా బిజెపి మోదీ కేంద్ర ప్రభుత్వ పనితీరుపై విశ్వాసంతో ఉన్నారన్నారు. గ్రామాల్లో, మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతుందనే విషయం ప్రజలకు అర్థమైందన్నారు.దాదాపు రెండేళ్ల కాలంగా కాంగ్రెస్ సర్కార్ ప్రజా పాలన పేరిట ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి చేతులు దులుపుకోవడం తప్ప ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదన్నారు..అర కొర పథకాలను అమలు చేస్తూ , ఇష్యూ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. అందుకే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటేలా తగిన కార్యాచరణలతో ముందుకు కొనసాగడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహచారి, మాజీ మండలాధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, బోయినిపల్లి బిజెపి జెడ్పిటిసి కన్వీనర్ బొంగోని అశోక్ గౌడ్, మండల నాయకులు శక్తికేంద్రం ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ధనం దుర్వినియోగం జరిగినట్లు పక్క ఆధారాలతో బయట పెడతాను

- మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు దీపక్ ముండే





**వాంకిడి జూలై 25 (తెలంగాణ పత్రిక) :-** వాంకిడి గ్రామ పంచాయతీలో ప్రజాధనం దుర్వినియోగం జరిగింది అని గత గ్రామ పంచాయితీ పాలకుల అవినీతి అక్రమాలను బయట పెట్టడం తోనె మాజీ సర్పంచ్ తుకారాం గారు తన పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. తుకారం గారు చేసిన ఆరోపణలను ఖండిస్తున్నాను అని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దీపక్ ముండే ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన రెండు రోజుల క్రితం సామాజిక మాధ్యమం వాట్సాప్ విడియో సందేశం ద్వారా మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ లోనిమల్టీ పర్పస్ వర్కర్స్(బహుళ ప్రయోజన కార్మికులు) తాత్కాలిక కార్మికుల జీతాల బ్యాంక్ ఖాతాలు తీసుకొని ,అందులో భారీ మొత్తం లో నగదును జమ చేసి,వారి బ్యాంక్ ఖాతాల నుంచి లక్షల వరకు నగదును తీసి, ఇప్పుడు బండారం బట్టబయలు అయ్యాక , తుకారం గారు దీనికి నాకు ఏమి సంబంధం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గత పాలకులు ఐదు సంవత్సరాలు ప్రజా ధనాన్ని ఏవిధంగా దుర్వినియోగం చేశారో ఒక్కొక్కటి కొన్ని రోజుల్లో పూర్తి సాక్ష్యాలతో మొత్తం బయట పెట్టి, గ్రామ ప్రజలకు చూపిస్తానని మాజీ సర్పంచ్ గారికి ముండే సవాలు విసిరారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల్లో ఎవరికి ఎంత పలుకుబడి ఉందో ప్రజలే నిర్ణయిస్తారని, నీ యొక్క సేవలను ప్రజలు గుర్తించి మార్కులు వేయాలి కాని నీది నువ్వే మంచోడు అని అనుకోవడం సరికాదని మాజీ సర్పంచ్ గారికి ఆయన చురకలు అంటించారు. వాంకిడి మండల కేంద్రంలో ఉన్నా గ్రీన్ వుడ్ ప్రైవేట్ పాఠశాల దగ్గర చట్ట విరుద్ధము గా వెంచర్ వేసింది నువ్వు కాదా? ప్రభుత్వ ఆసుపత్రి లో పొరుగు సేవల పద్ధతిన పారిశుద్ధ్య కార్మికులను భర్తీ చేయడానికి ఒక్కొక్కరి నుంచి లక్షల రూపాయలు వసూలు చేసింది మీ పార్టీ వాళ్ళు కాదా? ఆసిఫాబాద్ శివా రులో చట్ట విరుద్ధంగా వెంచర్ వేసింది నువ్వు కాదా? వాంకిడి మండల కేంద్రంలోని ఒక పెద్ద మనిషి గత 60 సంవత్సరాల నుంచి తాను సాగు చేస్తున్నా భూమిని సర్పంచ్ అయ్యాక గుంజు కున్నది నువ్వు కాదా? అని తుకారాం గారికి ప్రశ్నల వర్షం కురిపించి,సంచలన ఆరోపణలు చేశారు.రేపు పంచాయితీ అధికారులు విచారణకు ' వచ్చాక గత పాలకులు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారో లేదో అధికారులే కుండా బద్దలు కొడతారని, అప్పటి వరకు గ్రామ ప్రజలు వేచి చూడాలన్నారు.

# గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**నిర్మల్ జిల్లా లోకేశ్వరం జూలై 25 (తెలంగాణ పత్రిక):** మండలంలోని నర్సింహా నగర్ తండా, అర్లి గొడిసెర గ్రామాల్లో గ్రామపంచాయతి భవనాల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ శుక్రవారం భూమి పూజ చేశారు. ఒక్కో భవన నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ నుండి 20 లక్షల రూపాయల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామస్తులు సమస్యలు విన్నవించడంతో దశల వారిగా సమస్యల పరిష్కారానికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, బిజెపి మండల అధ్యక్షులు సాయన్న తో పాటు మాజీ సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛలో రాజన్న సిరిసిల్ల ఆసరా పెన్షన్ ల పెంపు కొరకు జరిగే సభను విజయవంతం చేయండి



**ముస్తాబాద్ జూలై 25(తెలంగాణ పత్రిక) :** ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, వి హెచ్ పి ఎస్ ల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆదివారం రోజున కే కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో ఆసరా పెన్షన్ ల పెంపు కొరకు జరిగే సన్నాహ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సభకి పద్మశ్రీ మంద కృష్ణమాదిగ హాజరు అవుతున్నారని కాబట్టి అన్ని రకాల పెన్షన్ దారులు పాల్గొని సభని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ పుట్ట రవిమాదిగ,వి హెచ్ పి స్ జిల్లా కన్వీనర్ సడిమేల శోభరాణి,గుండెల దేవరాములు,చుంచు మల్లయ్య,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన బిజెపి నాయకులు



**దుబ్బాక, జూలై25 (తెలంగాణ పత్రిక):** దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెర్వాపూర్ 6వ వార్డుకు చెందిన కోడూరి భాగ్యలక్ష్మి భర్త దేవిరెడ్డి లకు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘు నందన్ రావు కృషితో మంజూరైన ముఖ్య మంత్రి సహాయ నిధి 25000/- రూపాయల విలువైన చెక్కును శుక్రవారం దుబ్బాక మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, బిజెపి నాయకులతో కలిసి బాధిత కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు సుంకోజు ప్రవీణ్, జిల్లా నాయకులు ఎస్.ఎన్ చారి, పుట్ట వంశీ, దుబ్బాక మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి, దుబ్బాక మున్సిపాలిటీ కార్యదర్శి భరత్ చారి, మండల నాయకులు అశోక్, బూత్ అధ్యక్షులు సంజయ్, నాయకులు పల్లె మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ సర్వేక్షన్ సర్వే కేంద్ర బృందం



**తుర్కపల్లి, జూలై 25( తెలంగాణ పత్రిక) :** స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి మండలం తుర్కపల్లి ,గంధ మల్ల ,మల్కాపూర్ గ్రామాలను శుక్రవారం కేంద్ర బృందం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో తడి, పొడి చెత్త నిర్వాహన తీరుపై స్వయంగా గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం, పిహెచ్సి సబ్ సెంటర్ ,ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య నిర్వహణ, మొక్కల సంరక్షణకు తీసుకుంటున్న శ్రద్ధ, వ్యక్తిగత మరుగుదొడ్ల పరిస్థితి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పథకం నిర్వహణ, కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో బృందం అధికారులు వనజ ,జుబేదా బేగం, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,ఎంపీఓ డి. వెంకటేశ్వర్లు, ఏపీవో ఎర్ర నారాయణ, ఈసీ యశోద, పంచాయతీ కార్యదర్శులు శైలజ , చంద్రమౌళి, కొండయ్య ,నాగరాజు, మధు ,సురేష్ ,అరుణ్, నవీన్ ,సందీప్ రెడ్డి, మహమ్మద్ అల్తాఫ్ ,రామ్ నాయక్, పద్మజ, జ్యోతి , ఎస్ బి ఎం జిల్లా కోఆర్డినేటర్లు నాగబాబు మురళి సాంకేతిక సహాయకులు భాస్కర్, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ పారిశుద్ధ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**గుండాల, తెలంగాణ పత్రిక:** మండల పరిధిలోని వంగాల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కొత్తపల్లి సురేష్ ను రాజు టీం సభ్యులు పంమర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్థిక సాయంగా 5000/-రూ. అందజేశారు.
ఈ కార్య్ర కమంలో చిప్పల పల్లి సోమన్న, నరసింహ, బిక్షమయ్య, మల్లయ్య,మనోహర్,నర్సింగ్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ పిఏసిఎస్ ను సందర్శించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కలెక్టర్ రాజర్షి షా





**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 25 :-** ఎరువులకు కొరత లేదు వానకాలం సాగు కోసం ఆదిలాబాద్ జిల్లాలో ఎరువులకు కొరత లేదని జిల్లా కలెక్టర్ అన్నారు. శుక్రవారం రోజున ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార కేంద్రంలో గోదామ్‌లను సందర్శించారు. రైతులకు పంపిణీ చేస్తున్న ఎరువుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎరువులకు కొరత లేదుఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా.ఇచ్చోడ కేంద్రంలో పీఏసీఎస్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ వానకాలం సాగు కోసం జిల్లాలో , ఎరువులకు కొరత లేదని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార కేంద్రంలో గోదామ్‌లను సందర్శించారు. రైతులకు పంపిణీ చేస్తున్న ఎరువుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వానకాలం జిల్లాలో 3,63.600ఎకరాల్లో సాగు అవుతుందని వ్యవసా యాధికారులు అంచనా వేశారన్నారు. దీనిలో పత్తి 3,27,113, సొయా 4,0169 ఎకరాలు, మొక్కా ప్రణాళికలు తయారు చేశారన్నారు. ప్రణాళిక అంచనాల ప్రకారం ఎరువులు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయధికారి శ్రీధర్ స్వామి, ఇచ్చోడ సీఈఓ రాథోడ్ ఈశ్వర్, ఈవో సంజువ్ నాయక్ , తహసీల్దార్ సత్యానారాయణ రావు, సర్వేయర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### నాటిన ప్రతీ మొక్కను పసి పిల్లాడిలా కాపాడుకోవాలి:ఎంపీడీవో



**నార్సింగి జులై 25 తెలంగాణ పత్రిక :** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానిక ఎంపీడీఓ ఆనంద్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఇంటింటికి 5 మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఆనంద్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మొక్కలను నాటి నాటిన ప్రతీ మొక్కను పసి పిల్లాడిలా కాపాడుకోవాలని అన్నారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత అని,చెట్లు పెంచడం వల్ల ప్రాణ వాయువు పుష్కలంగా లభించడం తో పాటు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని అన్నారు. పుట్టిన రోజు,పెళ్లి రోజు సందర్భంగా ఇంట్లో ఒక మొక్కను నాటి వాటిని పెంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ రాజేశ్వర్ గౌడ్,టీ ఏ స్వామి, పంచాయితీ కార్యదర్శి నాగభూషణం, ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గా,సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతుంది

- రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ మార్పులు చేర్పులకు
- అవకాశం.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



**మల్యాల మండలం (తెలంగాణ పత్రిక) జూలై 25 :** చొప్పదండి నియోజకవర్గంలోని కొడిమ్యాల గ్రామ పంచాయతీ ఆవరణలో మరియు మల్యాల మండలం మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ కోసం పాటు పడుతుందని,వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. అదే విధంగా రేషన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించుకోవాలని,రేషన్ కార్డు అనేది నిరంతర ప్రక్రియ అని వాటిలో మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. తెల్ల రేషన్ కార్డు ద్వారా మనిషికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తున్నదని సన్న బియ్యం,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి, మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ దృడ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేస్తున్నదని వీటన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రేషన్ కార్డులు రానివారు ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చుని,ప్రభుత్వం వెంటనే వారి దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని తెలిపారు.ప్రస్తుతం కొత్త కార్డు రాని వారు ఇబ్బందులు పడాల్సిన పని లేదని,రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే వీలు ఉంటుందని, ఇది కాకుండా ప్రజాపాలనలోనూ ధరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు.మీ వివరాలను పరిశీలించి అర్హత ఉంటే కార్డును వెంటనే మంజూరు చేస్తారు. రేషన్ కార్డులు పొందిన వెంటనే వీరు సంబంధించిన మున్సిపల్, మండల పరిషత్ కార్యాలయాలలో సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించింది. దాంతో వెంటనే ఆ సంక్షేమ పథకాలు తెల్ల రేషన్ కార్డులు పొందిన కొత్త వారికి కూడా వర్తించనున్నాయి.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధు సుధన్, సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు,ఎమ్మార్వో,ఎంపిడిఓ, తదితరులు పాల్గొన్నారు

## నిమ్జ్ భూసేకరణ వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య రెడ్డీ

- నిమ్జ్ ను సందర్శించిన కలెక్టర్
- నిమ్జ్ లో మౌలిక వసతుల పరిశీలన







**తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు జూలై25:** జహీరాబాద్‌లో ఏర్పాటవుతున్న నిమ్జ్ కి సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఝరాసంగం మండలం చిలపల్లి తండాలోని నిమ్జ్ భూములను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ మాధురి,నిమ్జ్ అధికారులతో కలిసి పరిశీలించారు నిమ్జ్ భూముల మ్యాప్ ను పరిశీలిస్తు ఇప్పటివరకు సేకరించిన భూముల వివరాలను పరిశీలింస్తూ ఇంకా సేకరించవలసిన భూములను వేగవంతంగా సేకరించాలని అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా నిమ్జ్ లో ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం నిమ్జ్ ప్రత్యేక అధికారి, ఆర్డీవో రామిరెడ్డి, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు . ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ నిమ్జ్ ప్రాజెక్టు అవసరమైన భూమి సేకరించాల్సి ఉందని దాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఫేస్ వన్ లో మొత్తం 3,240 ఎకరాల భూమి అవసరం కాగా, ఇప్పటివరకు 2,888 ఎకరాల భూమి మాత్రమే స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన భూసేకరణ ఇంకా పూర్తికాలేదని, సంబంధిత గ్రామాల రైతులు, భూమి యజమానులతో చర్చించి వీలైనంత త్వరగా భూ సేకరణ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు భూముల కోల్పోతున్న రైతుల సమస్యలను పరిష్కరించి భూసేకరణను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు.నిమ్జ్ ద్వారా పరిశ్రమలు, ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు . భూముల సేకరణ విషయంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిమ్జ్ ఏర్పాటు అయ్యే ప్రాంతాన్ని కలియ తిరుగుతూ అధికారులకు పలు సూచనలు చేశారు.నిమ్జ్ లో మౌలిక వసతుల ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఏ ప్రాంతాల్లో ఇంకా భూసేకరణ జరపాల్సి ఉందొ అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు.నిమ్జ్ ఏర్పాటు వల్ల ఈ ప్రాంతానికి కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని అనంతరం భూసేకరణ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు

## రేషన్ కార్డుల పంపిణీతో కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్దిని చాటింది

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





**కొత్తగూడెం ఆర్ సి జూలై 25 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండల కేంద్రంలోని. జగన్నాధ పురం లో ఎం.ఎల్.ఏ కూనంనేని తో కలిసి కొత్త రేషన్ కార్డుల పంపిణలో పాల్గొన్న కొత్వాల,కొత్త రేషన్ కార్డుల పంపిణీతో తెలంగాణా లోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పట్ల తనకున్న చిత్తశుద్దిని చాటి చెప్పిందని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురంలో కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, తో కలిసి లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఎలాంటి రేషన్ కార్డుల పంపిణీ జరుగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే అది సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీ వర్గాల శ్రేయస్సుకై అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుతున్నదని, ప్రజలు ప్రభుత్వానికి మద్దతు తెలపాలని,కొత్వాల, అన్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్.డి. ఓ. డి .మధు, జిల్లా సివిల్ సప్లై అధికారి రుక్మిణి, తహసీల్దార్ దారా ప్రసాద్, ఎం. పి. డి. ఓ. విజయ్ భాస్కర్ రెడ్డి, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, ఆర్. ఐ లు రవి కుమార్ రెడ్డి, నళిని కుమార్, మాజీ జడ్పీటీసీ,యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నాయకులు వై. వెంకటేశ్వర్లు, గంధం నరసింహారావు, భూక్యా గిరి ప్రసాద్, ఎస్.కె. పాషా, సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాధం, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, నిమ్మల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో ధూప దీప నైవేద్య కార్యవర్గ సమావేశం

- జిల్లా అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ (రాజు పంతులు) ఆధ్వర్యంలో



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 25 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జిల్లా ధూప దీప నైవేద్య కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ మాట్లాడుతూ మా రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా లోకం సుభిక్షంగా ఉండాలి వర్షాలు పడాలని సంకల్పించిన యాగం పరిపూర్ణమై యాగ ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడ్డాయని అదంతా మూడు రోజులు జరిగిన యాగ ఫలితం మా ధూప దీప నైవేద్య అర్చకుల కృషి పట్టుదల ఆ భగవంతుడు కూడా మా యాగానికి ఇచ్చిన వరం ఆ దేవుని దయ అని లోకా సమస్త సుఖినోభవంతు అని దీవించే అర్చకులది దీన పరిస్థితి ఈ చేతులు ఈరోజు ప్రభుత్వం వైపు యాచించే స్థాయికి వచ్చాయని ఇది ప్రభుత్వం పెద్ద మనస్సు ఆలోచించాలని అందరికీ కనీస వేతనం పెంచాలని ఉద్యోగ భద్రత కల్పిస్తూ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని హిందూ మతం పెంపొందాలని మాపై బురద సర్లే దుష్టశక్తుల భరతం మా ఐక్యతతో చాటుతామని ఐకమత్యమే మహాబలమని సంఘాన్ని విచ్చిన్న చేసే శక్తుల నుంచి మనం మనం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యవర్గ సమావేశంలో గౌరవ అధ్యక్షులు కొండమాచారి ఉపాధ్యక్షులు బిట్కూరి గోపాల చార్యులు వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ళ రవి ప్రధాన కార్యదర్శి పరాంకుశం రమేష్ కోశాధికారి కందాలై వెంకటరమణాచార్యులు రాష్ట్ర కార్యవర్గం నుంచి వెంగళం సంతోష్ శాస్త్రి పాల్గొన్నారు

## గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ

- యువత భవిష్యత్తుకు భద్రత కోసం ఫర్నిచర్ తయారీలో శిక్షణా కార్యక్రమం
- ఈనెల 29న కలెక్టరేట్ లో అవగాహన కార్యక్రమం
- పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన 30 సంవత్సరాల లోపు గిరిజన యువకులకు అవకాశం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 25 తెలంగాణ పత్రిక :** మన జిల్లా గిరిజన ( ఆదివాసి )యువత భవిష్యత్తు కోసం ఆర్థికంగా, నైపుణ్య పరంగా ఎదగాలని జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలు తెలిపారు. హైదరాబాదులోని కేంద్ర ప్రభుత్వ నేషనల్ లెవెల్ శిక్షణ సంస్థ నేషనల్ స్కిల్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ( ఎన్ ఎస్ టీ ఐ) లో ప్రత్యేకంగా అమలు చేస్తున్న ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్ కోర్సులో మొదటి దశగా మన జిల్లాలోని పది మంది గిరిజన యువతకు అవకాశం కల్పించనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు.ఈ కోర్స్ మూడు నెలల పాటు కొనసాగుతుంది. కోర్సు ఫీజు రూ.5,000 కాగా, వసతి, భోజనానికి కలిపి మొత్తం రూ.15,000 వరకు ఖర్చవుతుంది అని తెలిపారు. కోర్సు ఫీజు 5000 రూపాయలను జిల్లా యంత్రాంగం ద్వారా భరించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. మన జిల్లా అటవీ ప్రాంతం కావడం వల్ల టింబర్, ఇతర చెక్క సామాగ్రి అందుబాటులో ఉండటం వల్ల ఫర్నిచర్ రంగంలో యువతకు అవకాశాలు ఉన్నాయి. అందుకే ఈ కోర్సు ఎంపిక చేయడం జరిగింది అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ శిక్షణ పూర్తి చేసిన అనంతరం నెలకు రూ.15,000 పారితోషికంతో శిక్షణ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్ ఎస్ టి ఐ నుండి శిక్షణ పొందిన వారికి హైదరాబాదులోని ప్రఖ్యాత సంస్థల నుండి తక్షణమే అప్రెంటిషిప్ అవకాశాలు లభిస్తాయి. శిక్షణ అనంతరం బ్యాంకుల సహకారంతో స్వయం ఉపాధి అవకాశాలను కూడా కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కోర్సు ద్వారా ప్రత్యేకంగా ఎస్టీ (ఆదివాసీ) యువతకు ప్రయోజనం కలిగేలా ప్రణాళిక రూపొందించినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ దూరంగా ఉందని, ఒంటరిగా ఉండాలంటే ఎలా అని భయపడకుండా ఆసక్తి గల ఆదివాసి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం వచ్చే దఫాల్లో బాలికలకు కూడా ఈ అవకాశాన్ని అందుబాటులోకి తీసుకురానున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ అవకాశం ద్వారా మీరు ఉద్యోగం పొందవచ్చు లేదా స్వయం ఉపాధి ప్రారంభించవచ్చు. మీ భవిష్యత్తు కోసం మూడు నెలలు కష్టపడండి అని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఫర్నిచర్ రంగంలో నైపుణ్యం పొందిన యువతకు దేశవ్యాప్తంగా అవకాశాలున్నాయి. ఇది భవిష్యత్ నిర్మాణానికి మనం వేసే ఒక మెట్టు అని అన్నారు.ఈ శిక్షణపై ఆసక్తిగల యువతకు అవగాహన కల్పించేందుకు జూలై 29న ఉదయం 11:00 గంటలకు జిల్లా కలెక్టరేట్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నాము. 30 ఏళ్ల లోపు వయస్సు కలిగిన ఆదివాసి యువకులు ఈ కార్యక్రమానికి హాజరై తమ పేర్లు నమోదు చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# పొన్నం పనితీరుకు నిదర్శనమే తెలంగాణ ఆర్టీసీ లాభాల బాట

- మహిళల అభ్యున్నతి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం
- పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్





**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 25:** రాష్ట్రంలో తెలంగాణ సర్కార్ కొలువు దీరిన తర్వాత రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబడిన మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళల 200 కోట్ల ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా నేడు జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్,నగర కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ ప్రయాణ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తో పాటు పలువురు నేతలు హాజరై మహిళా కండక్టర్లను శాలువాలతో సత్కరించడంతోపాటు ప్రయాణికులకు మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలకు ఆర్టీసీ బస్సులు వచ్చేత ప్రయాణం అందించాలని ఉద్దేశంతో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో సంబంధిత రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి కృషితో ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తుందని 660080 కోట్ల రూపాయలతో ఆర్టీసీని లాభాల బాటలోకి తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని కాలుష్య రహిత ప్రయాణాన్ని అందించే మంచి ఆలోచనతో ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను నడపడం, కరీంనగర్ లో మొదటి విడతగా 75 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించడం జరిగిందని మహిళలను, కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల ద్వారా ప్రైవేటు బస్సులను వారిని యజమానులను చేసి ఆర్థిక చేయూతను అందిస్తుందని, ఇందుకు సహకరించిన ఆర్టీసీ యాజమాన్యానికి, సిబ్బందికి, ప్రయాణికులకు, ముఖ్యంగా మహిళ కండక్టర్లకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, ఆకారపు భాస్కర్ రెడ్డి, మడుపు మోహన్, గడ్డం విలాస్ రెడ్డి, యం.రాజేందర్, అహ్మద్ అలీ, సర్దార్ ధన సింగ్, రామిడి రాజిరెడ్డి, పొన్నం మధు, నూనె గోపాల్ రెడ్డి, ఆకుల నరసయ్య, కట్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఐటీ విద్యార్థులకు ఘన సన్మానం



**నేరేడుచర్ల జూలై 25 ( తెలంగాణ పత్రిక) :** నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఉత్తమ ప్రతిభ కనపరిచి త్రిబుల్ ఐటీ లో స్థానం సంపాదించిన విద్యార్థులు జి. శృతి, ఎస్. గీతిక లను గ్రామానికి చెందిన అరిబండి ట్రస్ట్ సభ్యులు పెంచికల్ దిన్నె గ్రామ మాజీ సర్పంచ్ న్యాయవాది సుంకర క్రాంతి కుమార్ ఘనంగా సన్మానించి ఇరువురికి చెరి 5000 రూపాయల నగదు పారితోషికాన్ని శుక్రవారం అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పెంచికల్ దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఒక ప్రత్యేక స్థానం ఉందని చదువులో ఉన్నత శిఖరాలకు వెళ్లే విద్యార్థులకు ఎల్లప్పుడూ గ్రామస్తుల సహకారం ఉంటుందని మాజీ ఎమ్మెల్యే అరిబండి లక్ష్మీనారాయణ జ్ఞాపికగా ట్రస్ట్ నుంచి సహకారం అందజేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగాఉన్నత చదువుల కోసం డబ్బు లేదని బాధతో ఎవరు ఉండవద్దని ఉన్నత శిఖరాలకు వెళ్లే విద్యార్థులకు సంపూర్ణ సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాస అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జింకల భాస్కర్, గ్రామ పెద్దలు భార్గవ్ సైదులు, కోడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, టి రాఘవరెడ్డి, అనంతు వెంకటేశ్వర్లు, ఎల్ గోపయ్య, కేఆర్ శ్యాంసుందర్రావు, ఎస్.అనిల్ కుమార్,
కె.సైదులు, డి ఏసు పాదం, బి లింగయ్య, ఎం శ్రీనివాస్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వి నవీన్, సి అర్ పి వై ప్రవీణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు..

# హెచ్ ఆర్ డి స్కూల్లో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు




**ఇబ్రహీంపట్నం జూలై 25 (తెలంగాణ పత్రిక):-** ఇబ్రహీంపట్నం భారతీయ శిక్షణ మండల్ తెలంగాణ ప్రాంత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకలు హెచ్.ఆర్.డి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సులో శుక్రవారం వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మాజీ సభ్యులు,భారతీయ శిక్షణ మండల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ శివరాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గురుశిష్య సంబంధాల గురించి వివరిస్తూ శిష్యుడి ఎదుగుదలతో అత్యధికంగా ఆనందపడేది గురువేనని,అలాగే వ్యాస మహర్షి జన్మదినాన్నే గురు పౌర్ణమిగా జరుపుకుంటామని తెలిపారు.విద్యా పద్ధతిలో గురుస్థానం ఎంత విలువైనదో విద్యార్థులకు చక్కటి ఉదాహరణలతో వివరించారు.అలాగే భారతీయ శిక్షణ మండలి 1969లో శ్రీరామనవమి రోజున స్థాపింపబడినదని భారతీయ విద్యా విధానం నలందా,తక్షశిలా వంటి విశ్వవిద్యాలయాల ప్రేరణతో మళ్లీ పునరుత్తేజం జరగాలని ఆకాంక్షించారు.నూతన విద్యా విధానం 2020 ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి అలాగే నైపుణ్యాలకు పదును పెట్టే విధంగా ఉందన్నారు.హెచ్ ఆర్ డి విద్యాసంస్థల డైరెక్టర్ అనురాధ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ,ప్రైవేటు రంగాల విద్యాసంస్థలు సర్వతోఅభివృద్ధికి,విద్యార్థులలో భారతీయ విలువలు పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ శిక్షణ మండల ప్రాంత యువగతి విధి ప్రముక్ డా.సి.హెచ్.పూర్ణచందర్,హెచ్ ఆర్ డి స్కూల్ ప్రిన్సిపాల్ మాధురితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోంది





**జన్నారం జూలై 25 (తెలంగాణ పత్రిక) :** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జు పటేల్ పేర్కొన్నారు. జన్నారం మండల కేంద్రంలోని జ్యోతి గార్డెన్స్ లో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మీ,షాది ముభారక్ చెక్కులు, అదే విధంగా గౌడన్నలకు రక్షణ కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గత 10 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేసిందన్నారు. నాడు బిఆర్ఎస్ చేసిన పాపం వల్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు వస్తాయన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఎంతో ఉపయోగ పడుతోందని అన్నారు. పేద ఆడ బిడ్డల కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసం ప్రజా ప్రభుత్వం నిత్యం పాటు పడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని,రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహిళా సమాఖ్య సంఘాల ద్వారా మహిళలకు అద్దె బస్సులను ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు నిర్వహణ

- ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూలై 25. యాదాద్రి:** భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గ్రామాలు ప్రొద్దుటూరు గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ సమక్షంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు నిర్వహించినారు, వెదుళ్ళగూడెం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరెడ్డి సమక్షంలో కమిటీ సభ్యుల సామీక్షంలో అభివృద్ధి పనులు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించినారు, మందపురం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు నవీను మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి సమక్షంలో ఐదు లక్షల సిసి రోడ్లు ప్రారంభించారు, నాతాళ్ల గూడెం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు బాలరాజు మాజీ సర్పంచి ఉల్లిపే మల్లేశం సమక్షంలో 20 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభించారు, అక్కంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ రెడ్డి సమక్షంలో శంకుస్థాపన చేసినారు, వలిగొండ మార్కెట్ యార్డ్ లో చైర్మన్ బీమా నాయక్ అధికారి లక్ష్మి మేడం సిబ్బంది సమక్షంలో ఒక కోటి 14 లక్షల రూపాయల షెడ్డు 5 గదుల షట్టర్లు కు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన నిర్వహించినారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు నూతి రమేష గరిసే రవి వాకిటి అనంతరెడ్డి పాశం సత్తిరెడ్డి కాసుల వెంకన్న బత్తిని సహదేవు కొండూరు భాస్కరు బద్దం సంజీవరెడ్డి బత్తిని లింగయ్య ఐటి పాముల రవీందర్ చెరుకు శివయ్య గౌడ్ ఈతాప రాములు శిలుముల సత్తిరెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి మైసోలా ప్రవీణ్ మరియు అన్ని గ్రామాల నుండి గ్రామ శాఖ అధ్యక్షులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదల ఇందిరమ్మ ఇండ్లకు డీలర్లు సహకరించాలి:ఎంపీడీవో ఆనంద్



**నార్సింగి జూలై 25 తెలంగాణ పత్రిక :** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో రైతు వేదికలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు ఎంపీడీవో ఆనంద్ అధ్యక్షతన సిమెంటు,స్టీలు,కంకర డీలర్లకు ,తాపీ మేస్త్రీ లకు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక తహశీల్దార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం ఎంపీడీవో ఆనంద్,తహశీల్దార్ షేక్ కరీంలు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావలసిన మెటీరియల్ అధిక ధరలకు అమ్ముతున్నందున ధరలను నియంత్రించుటకు మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు.అట్లాగే ధరల నియంత్రణ కమిటీ నియామకం చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు మేస్త్రీలు ప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు 5 లక్షల రూపాయల తో నిర్మాణం చేపట్టాలని వృధాగా ఖర్చులను లబ్ధిదారులచే పెట్టించకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,తాపీ మేస్త్రీలు,డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల మానవహారం తో కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిపించాలి




**యాదాద్రి జిల్లా జూలై 25 (తెలంగాణ పత్రిక) :** విశ్రాంత ఉద్యోగుల హక్కుల సాధన కోసం పెన్షనర్లందరూ మానవహారం లో పాల్గొని కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిపించాలని యాదాద్రి భువనగిరి జిల్లా టాప్రా అధ్యక్షులు పోలి శంకర్ రెడ్డి,కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు లు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం, సవరించిన పెన్షన్ నిబంధనలను విరమించుకోవాలని శుక్రవారం దేశ వ్యాప్తంగా చేపట్టిన మానవహారం లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద పెన్షనర్లు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా టాప్రా( తెలంగాణ ఆల్ పెన్సర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ 8వ సి పి సి ( జనవరి 1, 2025) ని వెంటనే కేంద్రం , ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేయాలని, పాత విశ్రాంత ఉద్యోగులకు ఫే కమీషన్ రాకుండా చేసే జీవో ను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ మానవహారం కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా టాప్రా నాయకులు దెయ్యాల బాల్ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు



**యాదాద్రి జిల్లా జూలై 25 ( తెలంగాణ పత్రిక) :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం, భువనగిరి కి చెందిన సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం భువనగిరి లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. మొదట డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి, సామాజిక రుగ్మతలను రూపుమాపాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ, ఎన్ పి ఆర్డీ జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్, టాప్రా జిల్లా అధ్యక్షులు పోలి శంకర్ రెడ్డి, కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు, నాయకులు దయ్యాలు బాల్ నర్సయ్య, మచ్చ ఉపేందర్, జాగిల్లపురం అయిలయ్య , తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలోకి భారీగా చేరికలు

- బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల నుండి బిజెపిలో చేరిన అర్లీ,గొడిసెర గ్రామస్తులు





**నిర్మల్ జిల్లా లోకేశ్వరం జూలై 25 (తెలంగాణ పత్రిక):** మండలంలోని అర్లి, గొడిసెరా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పలువురు బిజెపిలో చేరారు. శుక్రవారం గోడిసేరా గ్రామపంచాయతీ భవన నిర్మాణ భూమి పూజకు విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ సమక్షంలో మాజీ సర్పంచ్ కారాగిరి గంగాధర్ తో పాటు సుమారు వంద మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలో చేరారు. అదేవిదంగా అర్లి లో రమణ రెడ్డితో పాటు పెద్ద మొత్తంలో గ్రామస్తులు బిజెపిలోకి చేరారు. వారందరిని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రామారావు పటేల్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ నమ్మకాన్ని తాను ఎప్పుడూ మమ్ము చేయనని హామీ ఇచ్చారు. గ్రామల అభివృద్ధికి దశలవారిగా నిధులు మంజూరు చేస్తానని, బిజెపిలో పార్టీ జెండా మోసిన వారికి తప్పకుండా తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు.

# విపక్షాల గొంతు నొక్కుతున్న కేంద్రం

- పొమ్మన లేక పొగపెట్టి ఉపరాష్ట్రపతిని సాగనంపే ప్రయత్నం.
- బిసి రిజర్వేషన్ల పై కేంద్ర వైఖరి స్పష్టం చేయాలి.
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలి.

**సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.**




**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 25:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విపక్షాల గొంతులు నొక్కే విధంగా అటు పార్లమెంట్ లో ఇటు బయట వ్యవహరిస్తుందని,పదేపదే పార్లమెంటు సమావేశాలను వాయిదాలు వేసి ప్రజా సమస్యలను మాట్లాడకుండా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని, ఉపరాష్ట్రపతి విషయంలో కూడా ఆయనను పొమ్మనలేక పొగ పెడుతున్నట్లు కనబడుతుందని, బీసీ రిజర్వేషన్లపై కూడా కేంద్రం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సమావేశం కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ అధ్యక్షతన జరిగిందని, ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి హాజరైనట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు.ముఖ్యఅతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి రాజ్యాంగానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పరిపాలన కొనసాగించకుండా ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తుందని, పార్లమెంటు సమావేశాలను కూడా సక్రమంగా నడప కుండా, పదేపదే వాయిదాలు వేయడం ఏంటని, పార్లమెంటు సమావేశాల్లో ఆపరేషన్ కగారుపై చర్చ చేయకుండా, విపక్షాలకు అవకాశం ఇవ్వకుండా సమావేశాలను వాయిదా వేస్తూ ఉండడాన్ని సిపిఐ తప్పు పడుతుందని, దేశ ఉపరాష్ట్రపతి విషయంలో కూడా ఆయనను ఇరకాటంలో పెట్టేందుకు బిజెపి కుట్ర పండుతుందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఆర్డినెన్స్ పంపినప్పటికీ ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయకపోవడం దుర్మార్గమని అన్నారు.బిసి రిజర్వేషన్ల అంశం తేలకపోవడం మూలంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థులు పోటీ చేయడానికి సిద్ధం కావాలని,అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకోవాలని వార్డుల వారిగా కమిటీలు వేసుకోవాలని చాడ వెంకటరెడ్డి సిపిఐ శ్రేణులకు సూచించారు.సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పదవీ కాలం ముగిసి ఏడాదిన్నర దాటినా ఎన్నికలు నిర్వహించక పోవడం దారుణమని,అభివృద్ధి నిలిచిపోయిందని,కేంద్ర నుండి రావలసిన నిధులు కూడా నిలిచి పోయాయని,రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి నాయకులు,కార్యకర్తలు సిద్ధం కావాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,అందె స్వామి, బోయిని అశోక్,గూడెం లక్ష్మి, టేకుమల్ల సమ్మయ్య, కసిరెడ్డి సురేందర్ రెడ్డి,బత్తుల బాబు, నాగెల్లి లక్ష్మారెడ్డి,బోయిని తిరుపతి,పిట్టల సమ్మయ్య కిన్నెర మల్లవ్వ లు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## పొలంలో దమ్ము చేస్తూ డ్రైవర్ మృతి



మంగపేట,జూలై 25 (తెలంగాణ పత్రిక) :మండలంలో బుచ్చంపేట గ్రామ శివారులో దీకొండ శేషు తండ్రి యాకాంతం అవివివాహితుడు ఇదే గ్రామానికి చెందిన రాసకొండ మల్లయ్య ఉదయం వ్యవసాయ పొలంలో దమ్ము(దున్నుతుండగా) చేస్తుండగా ఒక్కసారిగా మూర్ఛ పిడుసు రాగ ట్రాక్టర్ నుండి క్రింద కాలువలో ట్రాక్టర్ తో సహా పడడంతో దమ్ము చక్రాల కింద ఇరుక్కొని ఊపిరి ఆడక మృతి చెందాడు మృతుని అన్నా పిర్యాదు మేరకు పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కామారెడ్డి జిల్లాలో ఇంటింటా శ్రావణ శుక్రవారం పూజలు



కామారెడ్డి, జూలై 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లాలో మీ అన్ని గ్రామాలలో శ్రావణమాస తొలి రోజు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ శ్రావణమాస ఉత్సవాలను ప్రారంభించుకున్నారు శుక్రవారం నుండే శ్రావణ మాసం ప్రారంభం అవడం తో కామారెడ్డి పురపాలక సంఘం 12 వ వార్డ్ లోని విద్యుత్ నగర్ కాలనీ లోని స్త్రీలు లక్ష్మి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, గాజులు,ఎర్రని పూలు పెట్టి నైవేద్యాలు సమర్పించి లలిత సహస్ర నామ స్తోత్రం,లక్ష్మి శతన మవాలి చదివినారు.ముత్తైదువులకు పసుపు కుంకుమాలను ఇచ్చిపుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉమారాణి, సుష్మ,హరిత,రమ్య ఇతర కాలనీ వాసులు పాల్గొన్నారు

## తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం మరిపెడ మండల నూతన కమిటీ

- అధ్యక్షుడుగా చింత వెంకన్న





డోర్నకల్ జులై 25(తెలంగాణ పత్రిక) :తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ, చుక్క అశోక్ రాష్ట్ర కార్యదర్శి, ముఖ్యఅతిథిగా విచ్చేసి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఆర్ %ఒ% బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం మరిపెడ నూతన మండల కమిటీని నియమించడం జరిగింది.తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం మరిపెడ మండలం నూతన మండల అధ్యక్షులు చింత వెంకన్న, ఉపాధ్యక్షులు గంగుల వెంకటేష్, కార్యదర్శి తప్పెట్ల సురేష్ ,కోశాధికారి భాష్పంగు వెంకన్న, సహాయ కార్యదర్శి భాష్పాంగ్ సోమన్న,రాష్ట్ర నాయకులు జిన్నా లచ్చయ్య, ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం తొర్రూర్ మండల జర్నలిస్టులు, నరసింహులపేట మండల జర్నలిస్టులు, పెద్దవంగర జర్నలిస్టులు, ఇతర మండల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ, తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

## శివరామ ఆలయంలో ప్రారంభమైన శ్రావణ మాస ఉత్సవాలు



కామారెడ్డి ,జులై 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :శ్రావణమాసం మొదటి రోజు పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామ మహిళలు ఊరేగింపుగా కుడి చెరువుకు చేరుకొని గంగాజలం తో స్థానిక గడికోట లోని మహాదేవుని ఆలయం, శివరాం మందిర్ ఆలయాలలో ప్రత్యేక పూజలు జలాభిషేకాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివరాం మందిర ఆలయ కమిటీ చైర్మన్ కొండ అంజన్, ఆలయ కమిటీ సభ్యులు నగరం నర్సింలు చింతల చిరంజీవి, నాయని లింగారెడ్డి,చిన్నం శేఖర్ , నల్లపు అంజలి శ్రీనివాస్ ,పున్న లక్ష్మణ్,మోహన్ రెడ్డి, ట్రస్ట్ ప్రతినిధులు గణేష్ యాదవ్,వినయ్ వెంకటలక్ష్మి, కల్పన భక్తులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమము



జహీరాబాద్ ప్రతినిధి జూలై 25(తెలంగాణ పత్రిక) :జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం పరిధిలోని కమాల్ పల్లీ గ్రామ పంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హనుమంతరావు పటేల్ మరియు ఎ ఈ శివానంద్ యాదవ్ చేతుల మీదగా ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ నిర్వహించారు. ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పటేల్ లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందజేశారు వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకం ఇందిరమ్మ ఇండ్లు. ఈ పథకం కింద లబ్ధిదారులకు నాలుగు దశల్లో బిల్లులు చెల్లిస్తారు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అవుతాయి. ఎవరికి కూడా ఎటువంటి అపోహాలు ఉండకూడదు అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కమల్ పల్లి పంచాయతీ కార్యదర్శి నవీద్ మాజీ సర్పంచ్ సంగ్రం పటేల్ ఎంపీటీసీ మారుతిరావు పటేల్ ఉప సర్పంచ్ మోహన్ స్వేరోస్ జిల్లా నాయకులు ధనరం సంజీవులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## 27 న బిబిపేటలో ఉచిత కంటి చికిత్స శిబిరం

కామారెడ్డి ,జులై 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా బిబిపేట మండల కేంద్రంలోని వాసవి క్లబ్ కార్యాలయంలో ఈనెల 27న ఆదివారం రోజు ఉచిత కంటి చర్చ చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు వాసవి క్లబ్ అధ్యక్షులు నాగభూషణం అంతర్జాతీయ కోఆర్డినేటర్ బాసెట్టి నాగేశ్వర్ తెలిపారు చికిత్స శిబిరంలో అందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు సిద్దిపేట కృష్ణ సాయి హాస్పిటల్ , సెంటర్ ఫర్ సైట్ ఆధ్వర్యంలో వాసవి క్లబ బేబీ పేట సహకారంతో బిబిపేట వాసి డాక్టర్ బచ్చు కృష్ణమూర్తి గారి ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిబిరము”ఉదయం 10 గంటలకు వాసవి క్లబ్ బిబిపేట నందు ఏర్పాటు చేయనైనది, అవసరం ఉన్నవారికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్స డాక్టర్ బచ్చు కృష్ణమూర్తి గారి ద్వారా సిద్దిపేటలో చేయించబడును,కంటి చూపుతో బాధపడేవారు తప్పనిసరిగా ఈ శిబిరాన్ని వినియోగించుకోగలరనీ వాసవి క్లబ్ అధ్యక్షుడు నాగభూషణం , అంతర్జాతీయ కోఆర్డినేటర్ భాశెట్టి నాగేశ్వర్ తెలిపారు

## సిఐటియు బీడీ కార్మికుల యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- ప్రజాసంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్



వీర్నపల్లి తెలంగాణ పత్రిక జులై 25:రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలకేంద్రంలో బీడీ కార్మికుల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జిల్లా మహాసభల కరపత్రలు శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ.... ఆదివారం రోజున సిరిసిల్ల పట్టణంలోని చేనేత వస్త్ర వ్యాపార సంఘంలో బీడీ అండ్ సిగార్ కార్మికుల యూనియన్ సిఐటియు జిల్లా మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుంచి బీడీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు .ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా బీడీ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎస్ రమా రాష్ట్ర అధ్యక్షులు గోపాలస్వామి హాజరవుతున్నారనీ తెలిపారు.ఈ మహాసభలో బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ఈ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించుకోవడం జరుగుతుంది అని అన్నారు.ప్రభుత్వం బీడీ కార్మికుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది ఎన్నికల సందర్భంగా 4000 పెన్షన్ అమలు చేస్తానని ఇప్పటికి కూడా అమలు చేయకుండా పోయింది అని అన్నారు.బీడీ కార్మికులను విపరీతంగా దోపిడీ చేస్తున్న కంపెనీ యజమానులపై ఎలాంటి చర్యలు ప్రభుత్వం తీసుకోకపోవడంతో బీడీ కంపెనీలో బీడీ కంపెనీ యజమాన్యం విపరీతమైన దోపిడీకి పాల్పడతున్నాయని అన్నారు.పెద్ద మొత్తంలో బీడీల నుండి ఆదాయం వస్తున్న కూడా బీడీ కార్మికులకు పనికి తగ్గ వేతనం నిర్ణయించడం లేదు రాబోయే కాలంలో బీడీ కార్మికులందరికీ పిఎఫ్ తో సంబంధం లేకుండా నాలుగు వేల పెన్షన్ అమలు చేయాలని కనీస వేతనం ఇవ్వాలని అన్నారు.1000 బీడీలకు 600 రూపాయలు చెల్లించాలని ప్రతి ఒక్క బీడీ కార్మికులకు పీఎఫ్ అమలు చేయాలని 2000 బీడీల కోత విధించకుండా చేయాలని అన్నారు.26రోజుల
పాటు పని కల్పించాలని బీడీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని నాణ్యమైన ఆకు తంబాకు అందించాలని మల్లారపు అరుణ్ కుమార్ డిమాండ్ చే శారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో నిరంతర ఆదాయం పొందవచ్చు

నార్సింగి జులై 25 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉద్యాన మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ సౌజన్యంతో ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్,లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ డైరెక్టర్ రంగనాయకులు,జిల్లా ఉద్యాన అధికారి రచన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట వేసిన నాలుగు సంవత్సరాల నుంచి 30 ఏళ్ల వరకు నిరంతర ఆదాయం వస్తుందని తెలిపారు.ఆయిల్ పామ్ సాగుతో నిరంతర ఆదాయం పొందవచ్చని, మండల రైతులు ఆయిల్ పామ్ సాగుపై మక్కువ చూపి ఆర్థికాభివృద్ధి సాధించాలని అన్నారు.పంట సాగుకు ప్రోత్సాహకంగా ముఖ్య పంటకు
అంతర పంటకు ప్రభుత్వం ద్వారా రాయితీ సొమ్మును రైతు ఖాతాలో జమ చేస్తారని తెలిపారు.దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పంట దిగుబడి విక్రయించవచ్చని అన్నారు. వాతావరణం అనుగుణంగా పంట సాగు అవుతుందని చెట్టుకు రోగాలు కూడా రావు అని తద్వారా ఖర్చు కూడా ఉండదని వివరించారు.ఫామ్ ఆయిల్ తో 250 రకాల పదార్థాలను తయారు చేస్తారని దాని వల్ల పంటకు డిమాండ్ ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. బంగారు జీవితానికి బాటలు వేసే ఆయిల్ పామ్ పంట సాగు చేసి భవిష్యత్తును బంగారు మయంగా తీర్చిదిద్దు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ,దివ్య,ఆయిల్ పామ్ సాగు చేసే మండల రైతులు, ఇతర పంటల రైతులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలి

- రేషన్ కార్డు ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్



డోర్నకల్ జులై 25(తెలంగాణ పత్రిక) :మరిపెడ మండలంలో నూతనంగా మంజూరైన తెల్ల రేషన్ కార్డులను లబ్ది దారులకు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలని రాష్ట్ర వ్యాప్తంగా జూలై 25 నుండి ఆగస్టు 10 వరకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ మండల కేంద్రాల్లో కొనసాగుతుందని ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ తెలిపారు.శుక్రవారం రోజున స్థానిక మరిపెడ మున్సిపాలిటీ ఆడిటోరియంలో మరిపెడ మండల గ్రామాలకు చెందిన 4 వేల192 కొత్త తెల్ల రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసేకార్యక్రమంలో డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, జిల్లా సివిల్ సప్లై అధికారి రాజేందర్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలని అన్నారు.మనిషికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఇక, కొత్తగా రేషన్ కార్డు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు తాజాగా అవకాశం కల్పించిందని తెలిపారు. రేషన్ కార్డుల స్థితిని పౌరసరఫరాల శాఖ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని, రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన 10 సంవత్సరాలలో రేషన్ కార్డుల పంపిణీ ఏమాత్రం జరగలేదని. అందువల్ల ఎక్కువ సంఖ్యలో రేషన్ కార్డు దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి రేషన్ కార్డులు పంపిణీని ప్రభుత్వం మొదలు పెట్టిందని అన్నారు.జులై 25 నుంచి ఆగస్టు 10 వరకు దాదాపు 15 రోజుల పాటు రేషన్ కార్డులు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జారీ చేసిన ఆదేశాల మేరకు ఈ రోజు తెల్ల రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని మండల కేంద్రాల్లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. రేషన్ కార్డులు లేక పథకాలకు దూరంగా ఉన్న వారికి ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయంతో ప్రయోజనాలు దక్కనున్నాయని,ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల తహసిల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, జిల్లా నాయకులు యుగేందర్ రెడ్డి, అభినవరెడ్డి, గుగులోతు రవి నాయక్, మండల వ్యవసాయ అధికారి వీరా సింగ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర, ఎంపీఓ సోమలాల్, మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి, అంబరీష, టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్, షేక్ అఫ్జల్, రామ్ లాల్, కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గే సాక్షిగా చేసిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను అమలుచేయకుండా రేవంత్ దళిత, గిరిజనులను దగా చేశారు

- రాష్ట్ర ఆదాయాన్ని పెంచే సత్తా లేని సీఎం
- బి ఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు



కామారెడ్డి, జూలై 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని కేసీఆర్ సాకారం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు చెప్పారు.లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు కేసీఆర్ పోరాడితేనే అంబేద్కర్ రాజ్యాంగం ఆధారంగా తెలంగాణ వచ్చిందన్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట్ లో నిర్వహించిన దళిత ఆత్మగౌరవ గర్జనలో పాల్గొన్న కేటీఆర్, చేవేళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను అమలుచేయకుండా దళిత, గిరిజనులపై అణిచివేతకు పాల్పడుతున్న రేవంత్ ప్రభుత్వాన్ని గద్దె దించేదాకా వదిలి పెట్టమన్నారు. జై తెలంగాణ ,జై భీమ్ నినాదాలతో ప్రసంగం మొదలు పెట్టిన కేటీఆర్..డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అన్నారు. వేములవాడ పర్యటనలో ఒక్క ప్లేటు భోజనానికి లక్షా 35 వేల రూపాయలు ఖర్చు చేసిన రేవంత్ రెడ్డి, గురుకులాల్లోని దళిత, బహుజన బిడ్డలకు వంద రూపాయలతో మంచి భోజనం ఇవ్వలేకపోతున్నాడని విమర్శించారు. గురుకులాల్లో రేవంత్ ప్రభుత్వం పెడుతున్న విషం తిని ఇప్పటికే వందలాది విద్యార్థులు చనిపోయారన్నారు. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి నాడు లింగంపేట బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర పోలీసుల చేతిలో అవమానానికి గురైన సాయిలును కేటీఆర్ ఘనంగా సన్మానించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడిస్తేనే అహంకారం తగ్గుతుందని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు నల్లమడుగు సురేందర్ కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ముజుబుద్దిన్ తదితర మండలాల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి పెంపొందించేందుకు ప్రయోగశాల

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- పీఎం శ్రీ మామూనూర్ జవహర్ నవోదయ విద్యాలయంలో సంకల్ప్ ల్యాబ్ ను ప్రారంభించిన కలెక్టర్





వరంగల్ జిల్లా జూలై 25 తెలంగాణ పత్రిక :విద్యార్థులు విద్య విధానాలను అలవర్చుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.శుక్రవారం మామ్ నూర్ పీఎం జవహర్ నవోదయ విద్యాలయంలో పీఎం శ్రీ నిధి ద్వారా 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కృత్రిమ మేధో ఆధునిక సాంకేతిక నైపుణ్యాభివృద్ధి ( సంకల్ప్) ల్యాబ్ ను కలెక్టర్ ప్రారంభించారు.విద్యాలయానికి ముఖ్య అతిథిగా చేరుకున్న కలెక్టర్ డాక్టర్ సత్య శారదను ప్రిన్సిపల్ పూర్ణిమ, ఎన్సిసి స్కౌట్ గైడ్ విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు .ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిని అందించేందుకు ప్రత్యేకమైన ప్రయోగశాలనుపీఎం పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ల్యాబ్ లో విద్యార్థులు రోబోటిక్స్ ఐ ఓ టి, బేసిక్ ఎలక్ట్రానిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రెన్యువల్ ఎనర్జీ సిస్టం వంటి అంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకోవాలని కోరారు. కలెక్టర్ విద్యార్థులతో స్వయంగా సంభాషించి ఇష్టపూర్వకంగా చదివి భావిభారత పౌరులు కావాలని కోరారు. విద్యార్థులను ఉత్తేజ పరుస్తూ భయాన్ని సంకోచతత్వాన్ని వీడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.అనంతరం ఏక్ పేడ్ మాకే నామ్ లో భాగంగా విద్యాలయ ప్రాంగణంలో కలెక్టర్ మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పూర్ణిమ, సురేష్ రామలింగయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు
తదితరులు పాల్గొన్నారు.

## చలో వేములవాడ తరలిన మున్నూరు కాపులు

- రాజకీయంగా చిన్నచూపు తగదు పుట్టం పురుషోత్తమరావు



శివ్వంపేట/తెలంగాణ పత్రిక 25: తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడిగా ఇటీవల జరిగిన సంఘం ఎన్నికల్లో సర్దార్ పుట్టం పురుషోత్తమరావు ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం వేములవాడలో జరిగిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవానికి సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, నర్సాపూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కల్లూరి హనుమంతరావు ఆధ్వర్యంలో సుమారు 20 వాహనాలలో మెదక్ జిల్లాలోని మెదక్ పట్టణం రామాయంపేట, నర్సాపూర్ కౌడిపల్లి, వెల్దుర్తి, శివంపేట కొల్చారం, తదితర మండలాల నుంచి మున్నూరు కాపు కులస్తులు వేములవాడ తరలి వెళ్లారు. ఎంకె సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు ప్రమాణ స్వీకార మహోత్సవ సభ ముగిసిన తర్వాత వేములవాడలోని శ్రీ పార్వతి సమేత రాజరాజేశ్వర స్వామిని, అలాగే బద్ది పోచమ్మ ఆలయాల్లో అమ్మవారిని, స్వామి వారి దర్శించుకొని ఆలయాల్లో ఆయన కార్యవర్గంతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు మాట్లాడుతూ గ్రామ గ్రామాన సంఘం యొక్క కమిటీలను వేసుకొని గ్రామీణ స్థాయి నుంచి సంఘాలను బలోపేతం చేస్తామన్నారు అందరం సంఘటితంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. వీలైనంత త్వరలోనే సభ్యత్వ నమోదు, గ్రామ, మండల, జిల్లా కమిటీల నియామకం చేపడతామన్నారు. ప్రస్తుత రాజకీయ సమాజంలో మున్నూరు కాపుల పాత్ర చాలా తక్కువగా ఉన్నదని ప్రభుత్వాలు మనల్ని చిన్న చూపు చూడడం తగదని, రాబోయే రోజులలో మన సత్తా మన సమ్మేళనం ఏమిటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ చల్ల నరేందర్, దేమే యాదగిరి, వీర్ కుమార్, పద్మ రాజశేఖర్, ఏ మల్లేశం, జి మహేష్, ఏ కుశయ్య, ఏ రాజు, లతో పాటు కుల పెద్దలు, సంఘ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు హుస్నాబాద్ లో 'మోదీ గిఫ్ట్' సైకిళ్ల పంపిణీ షూరు

- సీఎస్సార్ ఫండ్స్ తో సర్కార్ స్కూళ్లలో చదివే టెన్త్ విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ
- హాజరుకానున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 25:** హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థినీ, విద్యార్థులందరికీ "మోదీ గిఫ్ట్" నేడు సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. బండి సంజయ్ తోపాటు జిల్లా కలెక్టర్, ఎస్పీసహా పలువురు ఉన్నతాధికారులు, విద్యాశాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ దాదాపు 20 వేల సైకిల్ లను పంపిణీ చేయాలని బండి సంజయ్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈనెల 9న కరీంనగర్ నియోజకవర్గంలో సైకిళ్ల పంపిణీ ప్రారంభమైన విషయం విదితమే. 15న సిరిసిల్ల జిల్లాలో, 17న హుజూరాబాద్ లో వేలాది సైకిళ్ల పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది. అందులో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఆ ఒక్కడి కళ్లలో ఆనందం...20 వేల మందికి 'దారి' చూపుతోంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయాలని బండి సంజయ్ కు ఆలోచన రావడానికి ప్రధాన కారణం నిర్మల్ జిల్లాలోని ఓ మారుమూల గ్రామమైన నందన్ బామినిలో అత్యంత పేదరికం అనుభవిస్తూ మానసిక రోగిగా మారిన 11 ఏళ్ల పిల్లాడు రాంచరణ్. ప్రజాసంగ్రామ యాత్రలో 1650 కి.మీల పాదయాత్ర చేసిన బండి సంజయ్ కుమార్ అందులో భాగంగా ఆ గ్రామానికి వెళ్ళగా ఎదురుగా కనబడిన పూరిగుడెసె వద్దకు



వెళ్లగా మొట్టమొదట కన్పించిన ద్రుశ్యం ఆ పిల్లవాడి మానసిక స్థితి. అందరూ రాంచరణ్ ను పిచ్చోడిగా చూస్తే... బండి సంజయ్ కు మాత్రం అతనితో మాట్లాడిన కాసేపటికే అతను పిచ్చోడు కాదని అర్ధమైంది. "నీకు ఏం ఇష్టం. స్కూల్ కు ఎందుకు వెళ్లడం లేదు"అని అడిగితే "నాకు సైకిల్ అంటే చాలా ఇష్టం. అందరూ సైకిల్ పై స్కూల్ కు వెళుతున్నారు. నేను అడిగినా నాకు ఎవరూ సైకిల్ ఇవ్వడం లేదు"అని బదులిచ్చారు. సైకిల్ కొనిస్తే స్కూల్ కు వెళ్లి చదువుకుంటావా? అని అడిగితే "సైకిల్ ఇప్పిస్తే స్కూల్ కు పోతా" అని ఆ పిల్లవాడు ఇచ్చిన జవాబు విన్న బండి సంజయ్ నేరుగా అతనని షాపుకు తీసుకెళ్లి సైకిల్ కొనిచ్చారు. సైకిల్ వచ్చిందనే ఆనందంలో ఆ పిల్లవాడు బండి సంజయ్ ను అమ్మలా పెనవేసుకుని ముద్దుపెడుతూ చిందించిన చిరునవ్వు... బండి సంజయ్ మనసులో బలంగా నాటుకుపోయింది. దాని ఫలితమే రెండోసారి ఎంపీగా గెలిచిన వెంటనే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్ల పంపిణీ చేయాలనే నిర్ణయానికి వచ్చారు. వాస్తవానికి బండి సంజయ్ స్వతహాగా ధనికుడు కాదు. సామాన్య కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి. హిందుత్వమే ప్రాణంగా బతుకుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ తన వద్దకు వచ్చే వాళ్లకు లేదు అనుకుండా చేతనైనంత సాయం



చేసేంతటి వ్యక్తిత్వం కలిగిన మానవత్వం పరిమళించే నాయకుడు బండి సంజయ్. రెండోసారి ఎంపీ కావడం, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో తన వద్దకు వచ్చే పలు సంస్థలు, పారిశ్రామికవేత్తల సహకారంతో సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ (సీఎస్సార్) ఫండ్స్ తో "మోదీ గిఫ్ట్" పేరుతో 20 వేలకు పైగా సైకిళ్లను కొనుగోలు చేసి తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల, శిశు మందిర్ స్కూళ్లలో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సైకిళ్ల పంపిణీలో ఎలాంటి అక్రమాలు, అవినీతి ఉండకూడదని, నేరుగా విద్యార్థులకే అందాలనే సంకల్పంతో జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేశారు. ఏ ప్రభుత్వ పాఠశాలలో ఎంత మంది టెన్త్ చదివే విద్యార్థులున్నారు? గ్రామాలు, మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గం, జిల్లాల వారీగా జాబితాను సేకరించి ఆ మేరకు సైకిళ్లను ఆయా పాఠశాలలకు పంపి విద్యార్థులకు అందజేసే బాధ్యతను అధికారులతోపాటు పార్టీ పక్షాన ఒక ప్రతినిధిపై ఉంచారు. ప్రస్తుతం సైకిళ్ల పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది. సైకిళ్లు అందుకున్న విద్యార్థుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఠంచన్ గా స్కూల్ కు వెళుతున్నారు. స్కూల్ టైం అయిపోగానే రయ్ మంటూ ఇంటికి తిరిగి వస్తున్నారు.

# మారుమూల గ్రామం నుండి పై చదువుల కోసం అమెరికాకు వెళ్లిన శివకుమార్

**తెలంగాణ పత్రిక చారకొండ :** మారుమూల గ్రామానికి చెందిన బోదాసు శివకుమార్ అనే వ్యక్తి బీఎస్సీ అగ్రికల్చర్ ఉత్తరాఖండ్లో పూర్తి చేసి పై ఉన్నత చదువుల కోసం ఎంఎస్సీ అగ్రికల్చర్ చేయడానికి అమెరికాకు వెళ్లడం పట్ల కుటుంబ సభ్యులందరూ ఆనందం వ్యక్తం చేశారు. బోదాసు శివకుమార్ నాగర్ కర్నూల్ జిల్లా చారగొండ మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో జన్మించాడు. బాల్యమంతా చంద్రాయన్ పల్లె గ్రామంలో గడిపారు. స్కూలు పదవ తరగతి వెల్దండ మోడల్ హైస్కూల్లో పూర్తి చేశాడు. శివకుమార్ చిన్నప్పుడు నుండి పేదరికంలో పుట్టి పేదరికంలో పెరిగాడు. తండ్రి బోదాస్ నరసింహ తల్లి చంద్రకళ వీరికి సంతానం ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు నవీన్, చిన్న కుమారుడు శివకుమార్ రెండో పుత్రుడు. తండ్రి బోదాసు నరసింహ మేస్త్రి పని,తల్లి కూలి పని చేసుకుంటూ పిల్లలని వాళ్ల కాయ కష్టంతో పిల్లలిద్దర్నీ చదివించారు. పిల్లల్ని ఉన్నత చదువులు చదివించడానికి తన స్థాయికి మించి కష్టం చేసి తన



కుమారులను బాగా చదివించాలి సమాజంలో వారికంటూ ఒక గుర్తింపును ఇవ్వాలని, తన లాగా తన కుమారులు మేస్త్రి పని చేసుకోకూడదు అని. తన స్థాయికి మించి పనిచేసి ఉన్నత చదువులకు వెళ్లే దిశగా గమ్యాన్ని చేరుకునే దిశగా వారి కుమారులను చదివిస్తున్నారు. తన పెద్ద కుమారుడైన నవీన్ ఎక్సైజ్ శాఖలో పోలీస్ కానిస్టేబుల్ గా ఉద్యోగాన్ని సాధించాడు అలాగే రెండో కుమారుడు శివకుమార్ ఎమ్మెస్సీ అగ్రికల్చర్ పూర్తి చేయడం కోసం అమెరికాకు వెళ్లడం పట్ల తన కుమారుడు ఎదుగుతుండడంతో తండ్రి తల్లి అయినా బోదాసు నరసింహ చంద్రకళ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. బోదాసు శివకుమార్ మాట్లాడుతూ తన తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నందుకు వారి పేర్లు నిలబెట్టే దిశగా నడుచుకుంటానని, నేను క్రమశిక్షణతో ఉండడానికి తన తల్లిదండ్రులతో పాటు నా తల్లిదండ్రులతో సమానమైన బాబాయిలు బోదాసు వెంకటయ్య, బోదాసు శ్రీను, నేను చదవడానికి అమెరికా వెళ్లడానికి మా కుటుంబ సభ్యుల ప్రోత్సాహం తో పాటు కృషి ఎంతో ఉందని ఆయన అన్నారు.ఉన్నత చదువులు చదివి గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని మనస్ఫూర్తిగా తల్లిదండ్రులు బోదాస్ నరసింహ, చంద్రకళ.కుటుంబసభ్యులు నానమ్మ, చిన్నానలు, చిన్నమ్మలు, అన్నా,వదిన,కుమారులు,కూతుర్ల,బంధుమిత్రులు,గ్రామంలోని ప్రజలు,శ్రేయోభిలాషులు ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# అధికారుల నిర్లక్ష్యంతోనే చెరువులోకి నీళ్లు రావడం లేదు

- కాలవలో పేరుక్కుపోయిన చెట్లను తొలగించడం లేదంటూ రైతుల ఆగ్రహం

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 25 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆలుమగల చెరువు కింది ఆయకట్టు రైతులు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఆలుమొగల చెరువు లోకి ముస్తఫానగర్ శివారు నుండి నీరు వచ్చే ప్రధాన కాలువ (బోధర్) చెట్లతో కొరుక్కుపోయింది మరమత్తుల కోసం ఉపాధి హామీ పథకం ద్వారా పనులు



చేయాలని సంబంధిత అధికారులకు చాలాసార్లు విన్నవించడం జరిగింది కానీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొన్ని వేల ఏకరాలకు సాగునీటిని ఈ ప్రధాన కాలువ
అందిస్తోంది చింతలచెరువు నుండి ఆలుమగలు చెరువులోకి నీరు వచ్చే ప్రధాన కాలువకు అడ్డగా ఉన్నటువంటి పైపులను తొలగించాలని గతంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని రైతులు తెలిపారు వర్షాలు కురుస్తున్న చెరువులోకి
నీళ్లు రాకపోవడంతో రైతులు దిగులు చెందుతూ తాము

## ఈనెల 28న గుంజేడు ముసలమ్మ తల్లి కొబ్బరికాయల టెండర్

- ఆరుసార్లు వాయిదా పడ్డ కొబ్బరికాయ టెండర్లు
- ముసలమ్మా తల్లి కొబ్బరికాయల టెండర్ ఈసారైనా సక్రమంగా జరిగేనా



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 25 (తెలంగాణ పత్రిక (ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ దేవాలయం లో వరుసగా ఆరుసార్లు వాయిదా పడిన కొబ్బరికాయల టెండర్లు. దేవాదాయ శాఖ నిర్ణయించిన టెండర్ ధర 8 లక్షల 15 వేలు కావడంతో, ఎవరు ముందుకు రావడంలేదని స్థానికులు, గుడి అధికారులు తెలుపుతున్నారు. ఈనెల 28న మరోమారు టెండర్లకు దేవాదాయ శాఖ అధికారుల ఆహ్వానం. ఈ టెండర్ల లో కొబ్బరికాయలు, ఫోటోలు, పూజ సామాగ్రి అమ్ముకోబడును. వేలం పాటలో పాల్గొనదల చిన వారు ( శ్రీ ముసలమ్మా జాతర గుంజేడు గ్రామం పేరున ఇండియన్ బ్యాంకులో డీడీ తీయాలి. ఈసారి కొబ్బరికాయ టెండర్ ఎవరికి దక్కునో వేచి చూడాల్సిందే అంటున్న గుంజేడు గ్రామ ప్రజలు.

## గుడిబండ మాజీ ఎంపీపీ ఇంటి వద్ద ఉద్రిక్తత



**కోదాడ : జూలై 25 :** మాజీ ఎంపీపీ చింత కవితా రాధారెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్తత శుక్రవారం కోదాడ మండలం గుడిబండ గ్రామస్తులైనటువంటి నాయి బ్రాహ్మణ కులస్తులకు చెందినటువంటి సర్వే నెంబర్ 452 /1 గల భూమిని కబ్జా చేసి ఆక్రమించి మాజీ ఎంపీపీ కవితా రెడ్డి ఇల్లు కట్టుకోవడమే కాక తప్పుడు రిజిస్ట్రేషన్ రికార్డులు సృష్టించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అది చూడలేక స్థానిక గ్రామ ప్రజలు మాజీ ఎంపీపీ ఇంటి గేటు తాళం పగలగొట్టి నిరసన తెలుపుతూ డిమాండ్ వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. అక్కడ ఉన్న ఇరువర్గాలను పోలీసు వారు చేరుకొని సర్దుమనిగించి పంపించడం

# భవన నిర్మాణ కార్మిక వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి

**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జులై 25 :**
పేద కార్మికుల సమస్యల పరిష్కరించి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మంత్రికి వినతి పత్రం అందించిన చైర్మన్ కే లక్ష్మయ్య బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం.పేద కార్మికులు వర్కర్ల గురించి సంక్షేమ పరంగా సహాయం చేయాలని కార్మిక ఉపాధి శాఖ మంత్రి ని కలిసి వారి సమస్యలను విన్నవించిన జాతీయ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం చైర్మన్ కే లక్ష్మయ్య బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. భవన నిర్మాణ కార్మికులు మరియు పేద కూలీలు, కార్మిక వర్కర్లకు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందేలా సహాయపడాలని కోరారు. కార్మికులు మరియు పేదలకు కూలీలను అన్ని విధాల ఆదుకోవాలని బీసీ ఫెడరేషన్ మరియు బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్మిక శాఖ మాత్యులు వివేక్ కి మేమోరాండం సమర్పించడం జరిగింది. పేదలైన భవన నిర్మాణ కార్మికులు మరియు కూలీలకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు మరియు కూలీల డిమాండ్స్ కు పరిష్కారం చూపాలి.

డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని అన్ని విధాల సహాయ పడాలని కోరడం జరిగింది. విద్య విషయంలో పేదలకు కార్మిక



సోదర సోదరీమణుల వారి పిల్లలకు హాస్టల్లో సీట్లు కేటాయించి ఉచిత విద్య నేర్చుకునే విధంగా సహాయం చేయాలని పేర్కొనడం జరిగింది.

వైద్యం విషయంలో ఇన్సూరెన్స్ ద్వారా భవన నిర్మాణ కార్మికులకు ఉపాధిలో ఉన్న వర్కర్స్ కు హాస్పిటల్స్ లో చికిత్స చేసుకోవడానికి సహాయ పడాలని మనవి చేయడం జరిగింది.
విదేశీ విద్యలకు 20 లక్షల రుణం మంజూరు చేయాలని కోరడం జరిగింది.
సంఘాలకు స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసి సంక్షేమం దృష్టితో సహాయ పడాలని కోరడం జరిగింది

గర్భిణీ స్త్రీలకు కాన్పు ఖర్చుల కింద లక్ష రూపాయలు కేటాయించాలని పేర్కొనడం జరిగింది
యాక్సిడెంట్లో మరణించిన కార్మికులకు 10 లక్షల సాయం అంబులెన్స్ ఖర్చులు కూడా భరించాలని కోరడం జరిగింది .

ప్రమాదం జరిగి ప్రాణం కోల్పోయినప్పుడు లేదా కాలుచేయి అవయవ లోపం జరిగిన కూడా అన్ని విధాల సహాయం చేయాలని కోరడం జరిగింది. అవసరం ఉన్నంతవరకు పేదలైన కార్మికులకు మరియు వర్కర్స్ కు సహాయ పడాలని ప్రభుత్వం ద్వారా అన్ని విధాల ఆదుకోవాలని మంత్రికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, చైర్మన్ లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి అనంతయ్య, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, మాజీ డిఎస్పి పోలీస్ బంటు రాములు, అనంతయ్య కుమార్ యాదవ్, కార్యదర్శి మేకు నరే ఆనంద్, రాష్ట్ర కార్యదర్శి కాశీనాథ్, జిహెచ్ఎంసి ప్రధాన కార్యదర్శి కిషన్, సలహాదారు అనంతయ్య, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున రావు, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఉప్పరి కిష్టయ్య గ్రేటర్ హైదరాబాద్ నాయకులు ప్రదీప్ మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్మిక సోదరులు కలిసి మెమొరండం సమర్పించడం జరిగింది.

## మత్తు పదార్థాల నివారణకు చర్యలు కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ జిల్లా జూలై 25 తెలంగాణ పత్రిక :** మత్తు పదార్థాలను నివారించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి జిల్లాస్థాయి నార్కోటిక్ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నియంత్రణ, నషాముక్త భారత్ లో భాగంగా చేపడుతున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. పోలీస్, విద్యా, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మత్తు పదార్థాలతో జరిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ముఖ్యంగా యువత లో చైతన్యం తేవాలన్నారు. డి అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని , కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులు గంజాయి వినియోగించకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు.ఈ సమీక్షలో జెడ్పి సీఈవో రామిరెడ్డి,డిఇఓ జ్ఞానేశ్వర్, డి డబ్ల్యు ఓ రాజమణి, డిఎం హెచ్ ఓ సాంబశివరావు పోలీసు, నార్కోటిక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి ప్రజల శ్రేయస్సు కోరుకునే ప్రజాసేవకుడు డీలర్ రవికుమార్



**పుల్కల్ జూలై 26 (తెలంగాణ పత్రిక న్యూస్) పుల్కల్ మండలం :** లోని ఇసోజిపేట గ్రామ ప్రజలు వర్షాకాలంలో అంటూ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు వహించాలి, వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మన ఇండ్ల చుట్టుప్రక్కల ఎలాంటి చెత్తాచెదారాలు ఉండకుండా ఇసోజిపేట గ్రామ ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని డీలర్ రవికుమార్ గ్రామ ప్రజలకు తెలియజేస్తూ ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ వర్షాకాలం ముందు జాగ్రత్తగా గ్రామ ప్రజలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలని సూచించారు, పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటువ్యాధులు వచ్చి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు, చెత్తాచెదరాలు గ్రామపంచాయతీ నుండి ఇచ్చిన చెత్తబుట్టలలో వేసి గ్రామపంచాయతీ కార్మికులకు అందజేయవలసిందిగా ఆయన తెలిపారు, పరిసరాలు శుభ్రంగా లేకపోతే జ్వరం ,మలేరియా ,డెంగ్యూ, చికెన్ గున్యా, వంటి విష జ్వరాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని ఆయన అన్నారు, ముఖ్యంగా ఇంటి దగ్గర ఉండే కుండలలో పాత టైర్లలో నీరు నిలువ చేసే కుండలలో ఉంచకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని రవి కుమార్ అన్నారు,

## విద్యార్థుల లక్ష్యాలకు అనుగుణంగా పాఠ్యాంశాలు బోధించాలి

- మండల విద్యాధికారి వి శంకర్



**ఉమ్మడి పుల్కల్// (తెలంగాణ పత్రిక న్యూస్)ప్రతినిధి రవికుమార్ జూలై 25 :** సంగారెడ్డి జిల్లా ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలోని శివంపేట జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల లో ప్రాథమిక స్థాయి పాఠశాల కాంప్లెక్స్ సమావేశాలను శుక్రవారం మండల విద్యాధికారి వి ,శంకర్ తనిఖీ చేశారు. విద్యాధికారి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు లక్ష్యాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను బోధించాలని సూచించారు .విద్యార్థులు ప్రతిరోజు హాజరయ్యే విధంగా చూడవలసిన బాధ్యత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులదే బాధ్యత అని ఆయన సూచించారు, అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు, కార్యక్రమంలో శివంపేట జడ్.పి.హెచ్.ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు వేదశ్రీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు,

# రేపు సర్వసభ్య సమావేశం

**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 25:** కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ కరీంనగర్ జగిత్యాల్ గంగాధర (మధుర నగర్) బ్రాంచీల బ్యాంక్ 42వ సర్వసభ్య సమావేశం రేపు ఉదయం 11 గంటలకు టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ కరీంనగర్ నందు నిర్వహించ బడనని ఈ సమావేశం నందు గౌరవ సభ్యులు పాల్గొని బ్యాంకు అభివృద్ధికై తగు సూచనలు చేయాలని కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి తెలిపారు.



# వాహనదారులారా తస్మా జాగ్రత్త

- వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే జరిమానా తప్పదు



**ఎలిగేడు, జూలై25, (తెలంగాణ పత్రిక) :** నిబంధనలకు విరుద్ధంగా కేజీవీల్ ట్రాక్టర్ నడిపినందుకు గాను రూ. 5000/- రూపాయలు జరిమానా. ఎలిగేడు మండల్, సుల్తాన్ పూర్ గ్రామంలో ఎస్ ఐ సత్యనారాయణ తమ సిబ్బందితో గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సందర్భంలో, నిబంధనలకు విరుద్ధంగా గడ్డం రాంరెడ్డి %o/శీ% వెంకటరెడ్డి అను వ్యక్తి కేజీ వీల్స్ ట్రాక్టర్ తో రోడ్డుపై ఎలాంటి నిబంధనలు పాటించకుండా నడుపుతున్న రామ్ రెడ్డి వాహనం అదుపులోకి తీసుకొని సంబంధిత ఎమ్మార్వో అధికారులకు అప్పగించి 5000 రూపాయలు ఫైన్ విధించడం జరిగిందని తెలిపారు.

# అదనపు కట్నంకోసం వేధిస్తున్నారని కేసు

**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 25:** కోటగిరి మండల కేంద్రానికి చెందిన అనుగుల రజిత ఆమె భర్త, అత్త అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై సునీల్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. కోటగిరి గ్రామానికి చెందిన అనుగుల రజిత కు భరంగేడిగి గ్రామానికీ చెందిన రాజేష్ తో 19సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఒక కూతురు ఒక కొడుకు ఉన్నారు. రెండు లక్షల
రూపాయలు అదనంగా కట్నం తీసుకురావాలంటూ గత కొంత కాలంగా భర్త రాజేష్ తో పాటు అత్త గంగామణి వేధించి ఇంట్లో నుండి వెళ్లగొట్టారని
బాధితురాలు రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు
చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సునీల్ తెలిపారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్



# మానవ అక్రమ రవాణా తీవ్రమైన నేరం ఏఎస్పీ చిత్తరంజన్






**తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :**మానవ అక్రమ రవాణా అనేది తీవ్రమైన నేరమని దాని నివారణకు అందరూ సహకరించాలని ఆసిఫాబాద్ ఎస్పీ చిత్తరంజన్ అన్నారు. శుక్రవారం జైనూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మానవ అక్రమ రవాణా నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని డీఆర్డిఏ కుమురం భీమ్ ఆసిఫాబాద్, ప్రజ్వలా స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ ఎస్ పి . చిత్తరంజన్ హాజరై ప్రసంగించారు. మానవ అక్రమ రవాణా, మహిళలు, పిల్లలపై జరుగుతున్న దౌర్జన్యాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు.
కార్యక్రమంలో జైనూర్ సీఐ ఈ. రమేష్ , జైనూర్ ఎస్ఐ జి. రవికుమార్ , సిర్పూర్ (యు) ఎస్ఐ డి. రామకృష్ణ , లింగాపూర్ ఎస్ఐ చి. గంగన్న , ఇతర పోలీస్ సిబ్బంది, టీజీఎస్పీ సభ్యులు పాల్గొన్నారు. ప్రజ్వలా సంస్థ తరపున జాయింట్ డైరెక్టర్ అహ్మద్ అలీ ఇతర సభ్యులు హాజరయ్యారు. డీఆర్డిఏ ఆసిఫాబాద్ నుండి డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ , జైనూర్ మండల తహసీల్దార్ (ఎంఆర్ఓ), మండల అభివృద్ధి అధికారి (ఎంపీడిఓ) , ఇతర విభాగాల నుండి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జైనూర్ మండల పరిధిలోని పాఠశాలలు, జూనియర్ కళాశాలల నుండి 500 మంది విద్యార్థులు, 1000 మంది స్థానిక మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో మానవ అక్రమ రవాణా నివారణ, బాధితుల పునరావాసం, నేరాల నివారణపై వివిధ అంశాలపై ప్రసంగాలు నిర్వహించబడ్డాయి.
ఈ సందర్భంగా ప్రసంగించిన అధికారులు మానవ అక్రమ రవాణా అనేది ఒక తీవ్రమైన నేరంగా పేర్కొంటూ, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలు దీనికి గురవుతున్నారని వివరించారు. సామాజికంగా అందరూ కలిసి ముందుకు వచ్చి ఇలాంటి ఘటనలను నివారించాల్సిన అవసరం ఉందని, ఏవైనా అనుమానాస్పద చలనలు గమనించినపుడు పోలీసులను వెంటనే సమాచారం అందించాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమం స్థానిక ప్రజలలో చట్టాలపై, రక్షణ మార్గాలపై స్పష్టతను పెంపొందించిందని మరియు పోలీస్ శాఖ ప్రజలతో కలిసి మానవ అక్రమ రవాణాను నిర్మూలించేందుకు కట్టుబడి ఉన్నదని తెలియజేశారు.పోలీసు శాఖ తరపున, మేము ప్రజలలో మానవ అక్రమ రవాణా పై అవగాహన పెంపొందించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాము. ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీస్ శాఖను సంప్రదించగలరని కోరడమైనది.

# జిల్లాలో ఉద్యాన శాఖ ద్వారా కూరగాయల రైతులకు ఊతం



**కామారెడ్డి, జూలై 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కూరగాయల ధరలు ఆకాశాన్ని ఆకాశానంటూ ఉండడంతో వినియోగదారుల ఆర్థిక అంచనాలు తారుమారవుతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని కామారెడ్డి జిల్లాలో కూరగాయల సాగును ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే వానాకాలం యాసంగి రెండు సీజన్లలో కలిపి ఏడాదికి 550 ఎకరాల్లో నారును ఉచితంగా అందించాలని అధికారులు నిర్ణయించారు.జిల్లాలో ప్రస్తుత సీజన్లో 300 ఎకరాల్లో కూరగాయలను పండిస్తున్నారు. ఈ సాగును విస్తరించేందుకు మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్ కింద 2025- 2026 సంవత్సరానికి గాను హైబ్రిడ్ కూరగాయలనారు ఉచితంగా ఇవ్వనున్నారు. జిల్లాలో మిర్చి టమాట వంకాయ సాగు చేసేందుకు ముందుకు వచ్చే రైతులకు రాయితీపై నారు అందించనున్నారు.టమాట వంకాయ ఎకరానికి 8000 మొక్కలు అవసరం కాక మిర్చి వాటికి 6500 మొక్కలు రాయితీ రూపం లో అందిస్తూ ఉన్నారు. జీడిమెట్ల సెంటర్ ఆఫ్ ఎక్సలెంట్ నర్సరీలో పెంచుతునారు . నెలరోజుల తర్వాత రైతులు తామే స్వయంగా జీడిమెట్ల వెళ్లి నారు ను తీసుకోవాలి. రైతులు నారు తెచ్చుకొని పొలం లో నాటుకున్న తర్వాత ఉద్యాన అధికారి తనిఖీ చేయడం జరుగుతుంది. నెల ముందే దరఖాస్తు చేసుకోవాలిఉచిత నారు రాయితీ పై రైతులకు అవగాహన కల్పిస్తున్న తరుణం లో ఇపట్టి వరకు 31 ఎకరాలకు ఇండెంట్ పెట్టడం జరిగింది. సాగు చేసే నెల రోజుల ముందే దరఖాస్తు చేసుకోవాలి మొత్తంగా ఈ సీజన్లో 200 ఎకరాలకు సరఫరా చేయాలని నిర్ణయించగా ఇప్పటివరకు 31 ఎకరాలకు సంబంధించి 17 మంది రైతులే అర్జీ పెట్టారు.
కావున రైతులు ఇట్టి అవకాశము సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.ఈ ఆర్థిక సంవత్సరం ఉల్లి పంటకు సైతం జిల్లాలో రాయితీ న ఇవ్వడం జరుగుతుంది.ఎకరానికి 8000 చొప్పున ఉల్లి వేసిన రైతులకు ఇవ్వడం జరుగుతుంది కాబట్టి వానకాలం లో వేసిన రైతులు, యాసంగి లో వేసుకునే రైతులు కూడా ముందుగా మీ ఉద్యాన అధికారి దగ్గర పేర్లు నమోదు చేసుకోవాలి. కూరగాయల పందిరి కి కూడా రాయితీ
జిల్లా లో తీగ జాతి కూరగాయలు సాగు చేసే రైతులకు కూడా ఉద్యాన శాఖ ద్వారా పందిరి కి రాయితీ ఉంది. ఒక్క యూనిట్ ఆరెకరం కాగా 50 వేల వరకు రాయితీ ఇవ్వడం జరుగుతుంది. జిల్లా కు 50 యూనిట్ టార్గెట్ ఇవ్వగాఇపట్టి వరకు 10 యూనిట్లు కు రైతులు దరఖాస్తు చేసుకున్నారు. మల్చింగ్ సాగు కు కూడా రాయితీఎకరానికి 8000 చొప్పున ఒక రైతుకి గరిష్టంగా రెండు ఎకరాల వరకు రాయితీ అందించడం జరుగుతుంది. మల్చింగ్ వేసిన రైతుల పొలం ను ఉద్యాన అధికారి తనికి చేసినపుడు ఆధార్ కార్డు పట్టపాస్ బుక్ బ్యాంకు అకౌంట్ తో పాటు మల్చింగ్ కొన్న జీఎస్టీ బిల్లును ఇవ్వాలి. 300 ఎకరాలు టార్గెట్ ఇవ్వగా ఇపట్టి వరకు 120 ఎకరాలు రైతులు దరఖాస్తు చేసుకున్నారు.ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా కల్పిస్తున్న రైతులను సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జ్యోతికోరారు.
కూరగాయలు ఉల్లినారును,మల్చింగ్ ,పందిరి సాగు పైన రాయితీ లను అందించనుంది ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి రైతులు ముందు దరఖాస్తు చేసుకోవాలి పూర్తి వివరాలకు 8977714030, 8977714029 నెంబర్లలో సంప్రదించాలి

# బహుజనులారా ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీ ప్రజలారా

- ఇతర పార్టీలకు ఓట్లు వేస్తే మన వేలుతో మన కంటిని పొడుచుకున్నట్లే
- బహుజన్ సమాజ్ పార్టీ (బీ ఎస్ పీ) కి అధికారం ఇస్తే బహుజన జాతుల్లో అభివృద్ధి జరుగుతుంది
- బహుజన్ సమాజ్ మండల అధ్యక్షులు పార్టీ కొండా చరణ్




**చర్ల జులై 25(తెలంగాణ పత్రిక) :**చర్ల మండల కేంద్రంలో ఉన్న బీ ఎస్ పీ కార్యాలయంలో మండల ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు కొండా చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆవుల అన్నపూర్ణకు కొండా చరణ్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అన్నపూర్ణ చేరటం బహుజన ఉద్యమానికి బలం చేకూరుస్తుందని, ఆమెకు పార్టీ అండగా ఉంటుందని కొండా చరణ్ అన్నారు. ఏళ్ల తరబడి అగ్రవర్ణ ఆధిపత్య భావజాలం కలిగిన కులాల పార్టీలకు అధికారం ఇవ్వడం ద్వారా బహుజనులకు న్యాయం జరగడంలేదని, భారత రాజ్యాంగ ఫలాలు బహుజన జాతులకు అందడం లేదన్నారు. కాంగ్రెస్ బీజెపి, బీఆర్ఎస్ లు బహుజన జాతులకు అధికారం దక్కకుండా కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. సంక్షేమ పథకాలను ఎరవేసి బహుజన జాతులను ఎల్లకాలం అధికారానికి దూరం చేయాలేరని తెలిపారు. రాజ్యాధికారంలో బహుజనులకు (ఎస్ సీ,ఎస్ టీ, బీసీ మత మైనారిటీ ప్రజలకు) సమాన వాటాను అగ్రవర్ణ అధిపత్యా కులాల పార్టీలైన కాంగ్రెస్, బీజెపి, బీఆర్ఎస్ లు ఎన్నటికీ ఇవ్వవన్నారు. కాంగ్రెస్ బీజెపి, టీఆర్ఎస్ పార్టీలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత మైనారిటీ ప్రజలు ఆ పార్టీలను తక్షణమే వేడాలని అనాదిగా బహుజన జాతులకు నష్టం చేస్తున్న ఈ పార్టీలకు అధికారం ఇవ్వడమనేది మన వేలుతో మన కంటిని పొడుసుకున్నట్లే అని అన్నారు. రాజ్యాధికారంలో సర్వ సమానత్వం కోసం బీఎస్పీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆత్మగౌరవ ఉద్యమ జరుగుతుందని, ఆ ఉద్యమాన్నీ బహుజనలు ఐక్యంగా బలపరచాలనీ కోరారు. బీఎస్పీకి అధికారం ఇవ్వడం ద్వారానే బహుజన జాతుల్లో అభివృద్ధి జరుగుతుందని, భవిష్యత్తు బిడ్డల రక్షణ కోసం ఉజ్వల భవిష్యత్తు కోసం వచ్చే ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మత మైనారిటీ ప్రజలు ఐక్యతతో బహుజన బలాన్ని నిరూపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు గోగికార్ రామలక్ష్మణ్, మండల కార్యదర్శి సామల ప్రవీణ్, మండల కోశాధికారి చెన్నం మోహన్, మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్, ఉప్పరగూడెం సెక్టార్ ప్రధాన కార్యదర్శి ఎస్కె జహీరుద్దీన్ భాష, పార్టీ మండల నాయకుడు ఎం సందీప్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు సైబర్ నేరస్థులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైం పోలీసులు



**(తెలంగాణ పత్రిక జులై 25 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):**

మీ ఆధార్ కార్డ్ ద్వారా సిమ్ములు తీసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు , జాబ్ ఫ్రాడ్స్ , మనీలాండరింగ్ జరిగాయని, ఈ కేసులలో అరెస్టు చేస్తామని నేతాజీ నగర్ ఖమ్మం అర్బన్ మండలం కి చెందిన రిటైర్డ్ ఉద్యోగి ని బెదిరించి, డిజటల్ అరెస్టు చేసి సుమారు 59 లక్షల రుపాయలు మోసం చేసిన కేసులో ముగ్గురిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు అనంతపురం , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ గారు తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడుని ఫోన్ లో జాబ్ ఫ్రాడ్స్ , మనీలాండరింగ్ కి పాల్పడ్డారని, బెంగళూరు పోలీసులమని, డిజిటల్ అరెస్టు చేస్తామని బెదిరించి ఏప్రిల్-2025 లో ఫలుదఫాలుగా సుమారు 59 లక్షలు రూపాయలు దోచుకున్న కేసులో రూ. 9 లక్షలు అకౌంట్ కి వెళ్ళిన %ణ%. యెర్రి స్వామి, వయస్సు 35 సం,లును అరెస్ట్ చేసి విచారించగా తను మరియు ఇంకో ఇద్దరు . లక్ష్మానాయక్ , వయస్సు 35 సం" లు మరియు కె .నారాయణ రెడ్డి, వయస్సు 49 సం" లు కలిసి నేరం చేసినట్లు ఒప్పుకున్నారు . అట్టి ముగ్గురిని అనంతపురం లో అరెస్ట్ చేసినట్లు, ముగ్గురు నిందితులను ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరచి, రిమాండ్ కి తరలించారని తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించి, ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం లో నిందుతుల్ని అరెస్టు చేసి, ఖమ్మంకి తీసువచ్చి, రిమాండ్ చేసిన సైబర్ క్రైం ఇన్- ఛార్జి డి.ఎస్పి. %ు%. లక్ష్మీనారాయణ కి, ఇన్స్పెక్టర్ యాసిన్ అలీ ని, ఎస్సైలు రంజితకుమార్, సహకరించిన ఎస్సై విజయ్ కుమార్ మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి. అభినందించారు.

# పెబ్బేరు పట్టణ కేంద్రంలోని రాఘవేంద్ర హాస్పిటల్'లో నాడు గడువు తిరున మందులు నేడు చికిత్స తీసుకున్న వ్యక్తి మృతి

- చికిత్స వికటించి రాజు అనే వ్యక్తి మృతి
- చికిత్స అనంతరం భరోసా లేని హాస్పిటల్ చేతులెత్తేస్తున్న డాక్టర్
- బాధ్యతుని భార్యపిల్లలు, బంధువులు హాస్పిటల్'లో ధర్నా
- పరిమితికి మించి చికిత్స రాజు మృతికి కారణమా?
- పాణాలు బతికించుకుందామని హాస్పిటల్'కు వస్తే ప్రాణాలు తీస్తున్న డాక్టర్లు



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూలై 25:** పెబ్బేరు పట్టణ కేంద్రంలో రాఘవేంద్ర హాస్పిటల్'లో చికిత్స తీసుకున్న వ్యక్తి మృతి, వివరాల్లోకెళ్తే పెంచలపాడు గ్రామానికి చెందిన కాటపాగ రాజు తండ్రి కాటపాక నరసింహ వయసు 35 సంవత్సరాలు వృత్తిరీత్యా బేల్దార్ (మేస్త్రి) పని చేస్తాడు. తనకు భార్య రాధా 30 సం.రాలు వృత్తి కూలీ చేస్తుంది, నలుగురు పిల్లలు పెద్ద కూతురు సౌజన్య, 9 సం.రాలో ఉంది 4వ తరగతి చదువుతుంది. పెద్ద కొడుకు మహేందర్ 7 సం.రాలో ఉంది, 2వ తరగతి చదువుతున్నాడు, బిందు, 5 సం.రాలో ఉన్నాడు అంగన్వాడీ బడికి వెళ్తున్నాడు, చిన్నాబ్బాయి చిన్ను 2 సం.రాలు ఉంటాడు. కుటుంబానికి పెద్దదిక్కు అయినా రాజు ఆకస్మిక మృతితో కుటుంబం మొత్తం రోడ్డు మీదకు వచ్చేసింది, బతకాలని ఆశతో మెడకు చీము గడ్డ కట్టడంతో రాఘవేంద్ర హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం వస్తే, ఎలాంటి టెస్టులు చేయకుండా చికిత్స చేసి మందులు ఇచ్చి పంపించారు, అసలు మెడకు ఎందుకు చీము వచ్చిందని నిర్ధారించకుండానే డాక్టర్లు నిర్లక్ష్యంగా వైద్యం చేశారు, ఏది జరిగిందో తెలుసుకోకుండా ఏ చికిత్స చేయాలో తెలియకుండా ఒక ఆర్ఎంపీ డాక్టర్ చేసే రీతిలో ఎంబిబిఎస్ డాక్టర్లు చేయడం సిగ్గుచేటని ప్రజలు వాపోతున్నారు, అసలు హాస్పిటల్ కి వెళ్తే పరిమితి అయిపోయిన మందులు ఇస్తున్నారు. సంబంధిత డ్రక్స్ ఆఫీసర్ తాత్కాలికంగా వారం రోజులు రాఘవేంద్ర హాస్పిటల్ మందుల షాపును ముగి వేయడం జరిగింది. అయినా కూడా బుద్ధి తెచ్చుకొని రాఘవేంద్ర హాస్పిటల్ యజమాన్యం చికిత్స వచ్చిన వ్యక్తికి ఎలాంటి టెస్టులు చేయకుండా నేరుగా వైద్యం చేయడం దురదృష్టకరం, చికిత్స వికటించి రాజు చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు బంధువులు పెద్ద ఎత్తున పెబ్బేరు పట్టణ కేంద్రంలోని రాఘవేంద్ర హాస్పిటల్'కు వచ్చి ధర్నా చేశారు. హాస్పటల్ చికిత్స వికటించి చనిపోతే చానల్ లేని రాఘవేంద్ర హాస్పిటల్ యజమాన్యం డబ్బులతో వెల కడుతుంది. పట్టణ కేంద్రంలో కొన్ని హాస్పిటల్లో చూస్తే అసలు వైద్యం కోసం వెళ్లాలా వద్దా అని స్థాయికి దిగజారిపోయిన్నాయి, హాస్పిటల్ కనిపించినంత రూపం హాస్పిటల్ వైద్యంలో రూపంలో లేదు. పరిమితికి మించి చికిత్సలు చేస్తున్న హాస్పిటల్'లను సంబంధిత మెడికల్ అధికారులు తనిఖీలు చేయాలి అన్ని పెబ్బేరు పట్టణ, చుట్టుపక్కల గ్రామా ప్రజలు కోరుతున్నారు! రాజు మృతికి కారకులు ఎవరు అతడు ఎంచుకున్న హాస్పిటల్'లా లేక అందాల్సిన చికిత్స అందకపోవడమా? ఎలాంటి వ్యసనాలకు అలవాటు లేని రాజు ఆకస్మికంగా కళ్ళు తిరిగిపోయి పడిపోయి చనిపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

## భూభారతి దరఖాస్తుల పరిశీలన అడిషనల్ కలెక్టర్ రాంబాబు ఆకస్మిక తనిఖీలు



**నేరేడుచర్ల: జూలై 25 (తెలంగాణ పత్రిక) :**నేరేడుచర్ల తాసిల్దార్ ఆఫీస్ కి అడిషనల్ కలెక్టర్ రాంబాబు వచ్చి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూభారతి అప్లికేషన్ పరిశీలించడం జరిగింది. అలాగే వచ్చిన దరఖాస్తులకి నోటీసులు ఇచ్చే ప్రక్రియ ఆదివారం లోపు కంప్లీట్ చేయాలని చెప్పడం జరిగింది.

## యూరియా కు ఎలాంటి కొరత లేదు

### రైతులు పనులను వదులుకొని యూరియా కోసం పరేషాన్ కావద్దు




**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహాబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలో యూరియా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గూడూరుకు 40 టన్నులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అప్పరాజుపల్లి కి 20టన్నులు, అగ్రోస్ రైతు సేవా కేంద్రం గూడూరు కు 20 టన్నులు, రైతు సేవా కేంద్రం గాజులగట్టు కు 20 టన్నులు. మొత్తం కలిపి మన గూడూరు మండలానికి 100 టన్నుల యూరియా ఈరోజు సరఫరా చేశాము. రోజువారీగా సెంటర్లకు యూరియా వస్తుందని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, కృత్రిమ కొరత సృష్టించవద్దని అందరికీ యూరియా బస్తాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులు మోతాదుకు మించి యూరియా వాడకూడదని, అలాగే యూరియా బస్తాలు నిలువ ఉంచుకోకూడదని గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ మలిక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వీణవంక వ్యాపార సముదాయాలలో డాగ్ స్క్వాడ్ తో తనిఖీ

- వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి



**వీణవంక ప్రతినిధి, జులై 25( తెలంగాణ పత్రిక).**వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం వ్యాపార సముదాయాలలో నార్కోటిక్ పదార్థాలు గుర్తించేందుకు, డాగ్స్ స్క్వాడ్ తో వీణవంక పోలీసులు తనిఖీలు చేపట్టారు. శుక్రవారం వారసంత జరుగుతుండగా, అకస్మాత్తుగా డాగ్స్ తో పోలీసుల తనిఖీలు చేపట్టడం వ్యాపారస్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో కిరాణా సముదాయాలు, హోటల్లు, పాన్ షాపులు, వ్యాపారస్తుల సంబందించిన ఇండ్లలో ప్రత్యేకత తనిఖీలను చేపట్టారు. కాని, తనిఖీలు ఎలాంటి మత్తు పదార్థాలు దొరకలేదు. ప్రత్యేక తనిఖీలలో ఎస్సై తో పాటుగా కానిస్టేబుల్ రఘుపతి, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం అంచున ప్రయాణం

- పట్టించుకోని అధికారులు రోడ్డుకు పడ్డ సొరంగాన్ని మరమ్మతు చేయండి




**సదాశివపేట, జూలై 25, ( తెలంగాణ పత్రిక ) :** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం సూరారం గ్రామంలో వర్షం గుంతలో నీరు నిలుస్తుంది పట్టించుకునే వారు లేరు సందర్శించి గ్రామ ప్రజలకు న్యాయం చేయగలరుగత సంవత్సరం సిసి రోడ్డు సాంక్షన్ అయిన ఇప్పటివరకు ఎలాంటి పనులు ప్రారంభించలేదు ఈ యొక్క సీసీ రోడ్డు సూరారం నుండి తంగడపల్లి గ్రామం కు వెళ్లే దారి రైతులకు అంతేకాకుండా అంగన్వాడి స్కూల్ పిల్లలు మూడు రోజులు వర్షం పడి ఇబ్బందులకు గురి అవుతున్నారు ఈ రోడ్డున వచ్చిపోయే వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్న వివరిస్తున్న కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదు అదే విధంగా గ్రామంలో గల ప్రజా ప్రతినిధులు ఈ రోడ్డును మరమ్మతులు చేయడానికి ఎలాంటి అధికారులను కలవడం లేదు సిసి రోడ్డుకు అంచనా సుమారు రెండు కోట్లపైనే ఉన్న ఈ యొక్క రోడ్డును ప్రభుత్వ అధికారులు పూర్తి చేయగలరని సందర్శించి మా గ్రామ అంగనవాడి పిల్లలకు అలాగే స్కూల్ బస్సు పోవడానికి చాలా ఇబ్బందికరంగా మారింది న్యాయం చేయగలరని మా గ్రామస్తులు కోరుతున్నారు

## బాలికల పాఠశాలలో 202 నూతన విద్యార్థుల చేరికల సంబరాలు.



**కోదాడ : జూలై 25 :**ఈ విద్యా సంవత్సరం బడి బాట కార్యక్రమంలో భాగంగా పి ఎం శ్రీ జెడ్ పి జి హెచ్ ఎస్ కోడాడ బాలికల పాఠశాలలో 202 నూతన విద్యార్థులు చేరికల సంబరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. సుశీల బాయి ఆధ్వర్యంలో నిర్వహించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల నాణ్యమైన విద్య, శిక్షణ, మానవత విలువలతో కూడిన ఉపాధ్యాయ బృందం, మరియు తల్లిదండ్రుల విశ్వాసంతోనే ఈ విజయాన్ని సాధించగలిగామని తెలిపారు.ఈ ఏడాది ప్రగతి పథంలో ముందుకు సాగుతున్న పాఠశాల విద్యా ప్రమాణాలు మరింత మెరుగవుతాయి అనే నమ్మకంతో విద్యార్థులు పెద్ద ఎత్తున అడుగుపెడుతున్నారు.
కొత్త అడ్మిషన్లు అంటే 202 కొత్త కలలు ఇవన్నీ పాఠశాల ద్వారా నెరవేరే మార్గంలో ఉన్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం




**నేరేడుచర్ల: జులై 25 (తెలంగాణ పత్రిక) :**లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు మరియు అవసరమైనవారికి శస్త్రచికిత్సలు కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బంగారు స్వాతి, హాస్పటల్ మేనేజ్మెంట్ బృందం చారి, క్లబ్ సభ్యులు తక్కెళ్ళ నాగార్జున, బాల వెంకటేశ్వర్లు, గంధం సావయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల పైన రివ్యూ నిర్వహించిన

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నల్లబెల్లి జులై 25 తెలంగాణ పత్రిక** :నల్లబెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల పైన రివ్యూ నిర్వహించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ...ఈ సందర్భంగా మాట్లాడుతూ...రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపైన ఎంపీటీసీ స్థానాలకు నియమించబడిన ఇన్చార్జిల ద్వారా గత వారం రోజులుగా నిర్వహించిన మీటింగ్ లలో గుర్తించిన అంశాల పైన సమీక్షించడం జరిగింది.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో నేను శాసనసభ్యుడిగా ముఖ్యమంత్రి ఆశీస్సులతో నల్లబెల్లి మండలంలో చేసిన అభివృద్ధిని గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలి .మండలంలో నిలిచి పోయిన అభివృద్ధి పనులను కొనసాగించే విధంగా అధికార పార్టీ నాయకుల పైన ప్రజల చేత ఒత్తిడి తీసుకురావాలని ఈ సందర్భంగా పార్టీ నాయకులకు సూచించారు..కాంగ్రెస్ పార్టీ రైతులకు, మహిళలకు ,యువకులకు చేస్తున్నా మోసాలను గ్రామాలలో ప్రచారం చేయాలి.గ్రామస్థాయిలో నాయకులను సమన్వయం చేస్తూ పార్టీని బలోపితం చేయాలని కోరారు..గత నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తున్నవి గ్రామాలలో ప్రజలు కు అందుబాటులో ఉండి ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించాలి అని సూచించారు...ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,పాక్స్ ఛైర్మెన్,క్లస్టర్ బాధ్యులు,మండల నాయకులు,గ్రామ ఇంచార్జి లు,మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు,గ్రామ పార్టీ అధ్యక్షులు,వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు..

## మద్యం తాగి వాహనం నడిపేవారు తస్మాత్ జాగ్రత్త
## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కరికి జైలు శిక్ష

- **పలువురికి జరిమనా కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్**

**కోదాడ : జూలై 25** :మద్యం సేవించి వాహనాలు నడిపితే కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు గురువారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా ప్రాంతంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా డ్రంక్ అండ్ డ్రైవ్ మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ నలుగురు పట్టుబడినట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు. పట్టుబడిన వారిని శుక్రవారం కోర్టులో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ ముందు హాజరపరచగా ఒకరికి ఒక్క రోజు జైలు శిక్ష రూ.2000 జరిమానా, అదేవిధంగా మద్యం సేవించిన మరో ముగ్గరికి రూ.6000/- జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులోహాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### బ్యాటరీ సైకిల్ ఇప్పించాలని అధికారులకు వికలాంగురాలు వినతి



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం పరిధిలోని, ఇప్పల్ తండ గ్రామానికి చెందిన ధరావత్ పూలియో రాంజీ దంపతులకు ఏకైక పుత్రిక, దారావత్ విజయ చిన్న తనం నుండి పూర్తిగా కాళ్లు తోచుపోయాయని, ఈ నిరుపేద వికలాంగురాలుకు ఎలాంటి వ్యవసాయం లేదు. పోసించడానికి తన తండ్రి చాలా సంవత్సరాల క్రితం చెందాడు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. బ్యాటరీ సైకిల్ కొనుగోలు చేయడానికి ఆర్థిక స్తోమత లేదు. తనకు బ్యాటరీ సైకిల్ ఇప్పించగలరని పత్రిక వార్త ద్వారా జిల్లా అధికారులను, మండల అధికారులను, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ లను, వికలాంగురాలు ధారావతు విజయ వేడుకుంటున్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **అసిఫాబాద్ నియోజవర్గ ఇన్చార్జి శ్యాం నాయక్**

**తెలంగాణ పత్రిక ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిది** :తెలంగాణ లో కురుస్తున్న భారీ వర్షాలు నేపద్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ తెలియజేశారు.. తెలంగాణ రాష్ట్ర వాతావరణ శాఖ రానున్న మరో మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని సూచించింది.ఈ వర్షాల నేపద్యం లో ప్రజలు అందరూ అవసరం ఉంటే తప్ప బయటకు రావద్దు ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే చిన్న పిల్లలు పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలి అని అన్నారు..
మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షిస్తూ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ ఇబ్బందులు కలిగితే ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులకి తెలియచేయాలనీ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిర్పూర్ యూ మండల అధ్యక్షులు ఆత్రం గోవింద్ రావు , ఉపాధ్యక్షులు ఆత్రం దౌలత్ రావు , జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెందోర్ ప్రకాష్ ,మాజీ ఎంపీటీసీ హైమద్ ఖాన్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఫీయొద్దీన్ ,సుద్దాల శ్రీనివాస్ రాథోడ్ రమేష్ , దండుగుల మహేష్ ,అయ్యుబ్ ఆశపల్లి తాజా మాజీ రాథోడ్ రాందాస్ గారు,కాయ్యుమ్ , మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు సుద్దాల ఆనంద్ , షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఏఎస్ శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్ కొట్టివేత.

**హైదరాబాద్ :** ఓబులాపురం మైనింగ్ కేసు లో అధికారిణి శ్రీలక్ష్మి కి ఊహించని షాక్ తగిలింది. కేసు నుంచి తనకు విముక్తి కల్పించాలని ఇటీవలే ఆమె సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ చేపట్టిన కోర్టు ఆమె పిటిషన్‌ను తోసిపుచ్చింది. దీంతో ఆమె సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఇవాళ రెండో సారి ఆమె పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం శ్రీలక్ష్మి దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌కు కొట్టివేస్తూ తుది తీర్పును వెలువరించింది. కాగా, సీబీఐ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపించారు. ఓంఎసీకి అక్రమంగా మైనింగ్ లీజు అప్పగించారని కోర్టుకు తెలిపారు. ఓఎంసీకి లీజు కేటాయించేలా శ్రీలక్ష్మి చొరవతీసుకున్నారని ఆరోపించారుపలు దరఖాస్తులు వచ్చినా ఓఎంసీకి మాత్రమే లీజు మంజూరయ్యేలా చూశారని ధర్మాసనానికి తెలిపారు. ఆమె అక్రమాలకు పాల్పడ్డారని అనడానికి పక్కా ఆధారాలు ఉన్నాయని, సాక్ష్యాధారాలు పరిశీలించాకే ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై సీబీఐ కోర్టు తీర్పును వెలువరించిందని కోర్టు దృష్టి తీసుకొచ్చారు. కేసులో సబితా ఇంద్రారెడ్డి కృపానందంకు ఊరట కల్పించారని.. తనకు కూడా కేసు నుంచి విముక్తి కల్పించాలనుకోవడం సరికాదని, శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్‌ను కొట్టివేయాలని సీబీఐ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపించారు. ఈ మేరుకు ఇరు పక్షా వాదనలు విన్న ధర్మాసనం శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లుగా తీర్పును వెలువరించింది.

## నా జోలికి వస్తే నరికేస్తా బంజారాహిల్స్‌లో
## టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై వ్యక్తి బెదిరింపులు

**హైదరాబాద్:** బంజారాహిల్స్‌లో ఓ వ్యక్తి వీరంగం సృష్టించారు. రోడ్డు ఆక్రమణను అడ్డుకున్న టౌన్‌ప్లానింగ్ అధికారులను కత్తితో బెదిరించాడు. తన జోలికి వస్తే నరికేస్తానని రోడ్డు మీదే వార్నింగ్ ఇచ్చాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని ఎమ్మెల్యే కాలనీలో ఓ వ్యక్తి రోడ్డును ఆక్రమించి ప్రహారీ గోడ నిర్మిస్తున్నట్లు జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఇటీవల స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో శుక్రవారం నాడు పరిశీలనకు టౌన్ ప్లానింగ్ అధికారులు వచ్చారు. ఈ నేపథ్యంలో నూకారపు రామకృష్ణ అనే వ్యక్తి టౌన్ ప్లానింగ్ అధికారులతో వాగ్వాదానికి దిగాడు. అంతటితో ఆగకుండా కారులో నుంచి కత్తిని తీసుకొచ్చి.. ప్రహారీ నిర్మాణాన్ని అడ్డుకున్న అధికారులను నరికేస్తానని బెదిరించాడు.

## సైబర్ నేరగాళ్ల చేతిలో పోగొట్టుకున్న సొమ్ము తిరిగి స్వాధీనం

**డోర్నకల్ జులై 25 (తెలంగాణ పత్రిక)** :చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు అనే సామెతను తలదన్నే విధంగా, సైబర్ నేరగాళ్ల చేతిలో డబ్బులు పోగొట్టుకున్న బాధితులకు మహబూబాబాద్ పోలీసులు అండగా నిలిచారు. ఇటీవలి కాలంలో మరిపెడ పరిధిలో సైబర్ మోసాలకు గురైన బాధితులు తమ కష్టార్జితాన్ని కోల్పోయి పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు తక్షణమే స్పందించి బాధితులకు ఊరటనిచ్చారు.పోలీసులు వెంటనే టోల్-ఫ్రీ నంబర్ 1930 ద్వారా ఫిర్యాదు నమోదు చేయించి, తదుపరి ఎఫ్.ఐ.ఆర్ (%ఫీ×=%) నమోదు చేశారు. 1930కు కాల్ చేయడం ద్వారా నిందితుని ఖాతాకు చేరకుండా కొంత మొత్తాన్ని నిలిపివేయడం సాధ్యమైంది. మరిపెడ సీఐ రాజ్‌కుమార్ ఈ ఫిర్యాదులను ఐటీ చట్టం కింద నమోదు చేసి విచారణ చేపట్టారు.



నిలిపివేయబడిన మొత్తాన్ని బాధితులకు తిరిగి ఇప్పించేందుకు తొర్రూరు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్కు లేఖ పంపి, వారి ఆదేశాలతో బాధితులు పోగొట్టుకున్న సొమ్మును వారి ఖాతాల్లోకి తిరిగి జమ అయ్యేలా కృషి చేశారు.ఒక నేరంలో ?13,700, మరొక నేరంలో ?6,821 తిరిగి బాధితులకు చేరాయి. గతంలో కూడా మరిపెడలో ఒక దుకాణ యజమాని ?40,000 పోగొట్టుకోగా, వెంటనే 1930కు కాల్ చేయడం ద్వారా ఆ మొత్తాన్ని తిరిగి పొందేలా పోలీసులు సహాయపడ్డారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ఇంకా మూడు కేసుల్లో డబ్బు తిరిగి రావాల్సి ఉంది. ఈ మధ్య కాలంలో సైబర్ కేసులు పెరగడం ఆందోళన కలిగించే విషయం కాబట్టి, తెలియని లింక్‌లను క్లిక్ చేయవద్దని, అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత వివరాలను వెల్లడించవద్దని పోలీసులు ప్రజలను కోరారు

## మల్లారెడ్డిపల్లిలో కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణ..

- **పది మంది భక్తులకు చీరెల పంపిణీ**
- **అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు గోనెల సమ్మన్న**

**వీణవంక ప్రతినిధి,జులై 25( తెలంగాణ పత్రిక)** :వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రతి శుక్రవారం దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.
ఈ వారం 23 వ శుక్రవారం,తేది: 25-7-2025 రోజున మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూలం నరేష్ జన్మదినం సందర్భంగా వారి తల్లిదండ్రులు దూలం వీరయ్య-స్వరూప దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారు. అలాగే 10 మంది భక్తులకు అమ్మ వారి బోనాల జాతరకు వచ్చిన చీరలను అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ , అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు,గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ.. ఇక్కడ స్వయంభూ వెలసిన శ్రీ పెద్దమ్మతల్లి భక్తుల కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా



కొలువబడుతుంది.పర్యావరణాన్ని రక్షించే దిశగా ఇక్కడ ఎలాంటి పేపర్ ప్లేట్లు గాని, డిస్పోజల్ గ్లాసులు గాని వాడకుండా మోదుగాకుల ఇస్తార్లలో భోజనం వడ్డిస్తూ పర్యావరణాన్ని రక్షిస్తున్నామని తెలియజేశారు.అన్నప్రసాద వితరణకు వచ్చిన పదిమంది భక్తులకు అమ్మవారి చీరలు అందజేయడం మాకు సంతోషకరంగా ఉందని,ఈ చక్కటి కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి మాకు సహకరించాలని కోరారు.అనంతరం గణేష్ కళాబృందం వారి ఆధ్వర్యంలో రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు భజన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ ,గణేష్ కళాబృందం అధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, అమ్మ ఫౌండేషన్ సభ్యులు ఆలయ పూజారి ముక్తవరపు శ్రీధర్ ఆచార్యులు, కెమెరా మెన్ ,ఎడిటర్ గంధం సుమన్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రధాన కార్యదర్శి పూదరి సమ్మయ్య ,కర్రె రాజయ్య, నేదురు రాజు,కర్రె లింగయ్య,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీతో పేదలకు మేలు కలెక్టర్

- **నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యే రామారావు పటేల్**

**నిర్మల్ జిల్లా ముధోల్-లోకేశ్వరం జులై 25 (తెలంగాణ పత్రిక):** నూతన రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన పేద ప్రజలందరికీ మేలు చేకూరిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..నూతన రేషన్ కార్డుల జారీతో పేద కుటుంబాలకు ఉచిత రేషన్ బియ్యం అందుతాయని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి రాజేందర్, తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీఓ శివకుమార్, లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.అర్హులందరికీ రేషన్ కార్డులు అందేలా చూస్తా - ఎమ్మెల్యేలోకేశ్వరం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రేషన్ కార్డ్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయకుండా బీఆర్ఎస్ పార్టీ పేదల ఉసురు పోసుకుందని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు రేషన్ కార్డులు మంజూరు చేయడం హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. అర్హులైన పేదలందరికీ నూతన రేషన్ కార్డులు అందేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సర్ఫరాజ్, ఎంపీడీవో వెంకటరమేష్, ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు బొడికే సాయన్న, నాయకులు మెండె శ్రీధర్, చిన్నరావు, జయసాగర్ రావు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు. మళ్లీ ఎమ్మార్వో



తీరుపై కాంగ్రెస్ నాయకులు నిరసన స్థానిక ఎమ్మార్వో వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ నాయకులు గన్ను నర్సారెడ్డి, రత్నాకర్ రావు, సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్యే ఎదుటే నేలపై కూర్చొని నిరసన తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం పిఎసిఎస్ చైర్మన్ మరియు ఆత్మ చైర్మన్ లకు ఎమ్మార్వో సమాచారం ఇవ్వకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా ఎమ్మార్వో తీరు మార్చుకోకపోవడంపై వారు అసహనం వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ సాక్షిగా దళిత బిడ్డకు సన్మానం

**కామారెడ్డి జిల్లా:** అంబేద్కర్ సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించిన దళిత బిడ్డ, మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు ముదాం సాయిలుకు బీఆర్ఎస్ భరోసాగా నిలిచింది. కామారెడ్డి జిల్లా లింగంపేటలో నిర్వహించిన ఆత్మ గౌరవ గర్జన కార్యక్రమంలో భాగంగా ఎక్కడైతే సాయిలును పోలీసులు అవమానించారో.. అదే అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సత్కరించారు. అనంతరం నాగిరెడ్డిపేటలోని సాయిలు నివా సానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అక్కడే ముదాం సాయిలుతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, వేముల ప్రశాంత్ రెడ్డి, దేశపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాజీ ఎంపీపీ సాయిలన్నకు జరిగిన అన్యాయం ఎవ్వరికీ జరగలేదని అన్నారు. దళిత వ్యతిరేకి కాంగ్రెస్‌ను గద్దె దించుదామని పిలుపునిచ్చారు. సాయిలన్నపై దాడికి బదులు తీర్చుకుందామని పిలుపునిచ్చారు. దళితులకు న్యాయం చేయాలని కేసీఆర్ దళిత బంధు పథకం తెచ్చారని కేటీఆర్ తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు 12 లక్షలు



ఇస్తామని చెప్పి మోసం చేసిందని విమర్శించారు. 18 నెల్లో కాంగ్రెస్ పాలనలో ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఏం చేశారని ప్రశ్నించారు. దళితులకు అన్ని పనుల్లో 26 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని అన్నారు. సాయిలు బట్టలిప్పి అవమానించినట్లు.. రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బట్టలు విప్పి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.చొక్కాలు చించి.. కాలర్ పట్టుకుని లాక్కెళ్లి..ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజున పోలీసులు దళితుల పట్ల దారుణంగా ప్రవర్తించారు. లింగంపేటలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ విషయంలో నేతల మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకున్నది. పోలీసులు అతిగా వ్యవహరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పాలకుల ఆదేశాలతో రెచ్చిపోయిన పోలీసులు.. దళిత నేతలపై దాష్టికాన్ని ప్రదర్శించారు. దళిత నాయకుడైన మాజీ ఎం పీపీ ముదాం సాయిలును సీఐ, ఇతర పోలీసులు టార్గెట్‌గా చేసుకున్నారు. ఒంటి మీద దుస్తులు ఊడిపోతున్నా పట్టించుకోకుండా ఈడ్చుకెళ్లి వాహనంలో పడేశారు. అర్ధనగ్నంగా మారిన దళిత నేతపై కనికరం కూడా లేకుండా పోలీసులు ప్రతాపం చూపించారు.ఈ నేపథ్యంలో కాం గ్రెస్ నేతలు, పోలీసుల తీరును నిరసిస్తూ పెద్ద ఎత్తున ఆందోళన జరిగాయి. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. దళిత నాయకుడికి అంబేద్కర్ జయంతి రోజునే ఎదురైన ఘోరమైన పరాభవాన్ని బీఆర్ఎస్ సీరియస్‌గా తీసుకున్నది. వెంటనే స్పందించిన కేటీఆ ర్ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. ఈ నేపథ్యం లో అమానవీయ ఘటనకు నిరసనగా నేడు బీఆర్ఎస్ ఆత్మగౌరవ గర్జన నిర్వహించనున్నది

## హైదరాబాద్‌లోని ఈ ప్రాంతాలు మరో జూబ్లీ హిల్స్ అవ్వడం పక్కా



**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా విమానాశ్రయాల సమీప ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ బూమ్ కొనసాగుతోంది. ముఖ్యంగా హైదరాబాద్ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని చుట్టుముట్టిన గ్రామాలు, పట్టణాల్లో భూముల ధరలు ఆశ్చర్యకరమైన రీతిలో పెరిగినట్లు తాజా అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. కరోనా తర్వాతి కాలంలో ు అంటే 2021 నుంచి 2025 మధ్య ు ఈ పెరుగుదల మరింత వేగంగా నమోదైందని నివేదికలు చెబుతున్నాయి. విమానాశ్రయానికి 50 కిలోమీటర్ల పరిధిలో డిమాండ్ కొనసాగుతోందని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు 2000కు ముందు వందల్లో.. ఇప్పుడెంతో పైకి.విమానాశ్రయం అభివృద్ధికి ముందు, శంషాబాద్ పరిధిలో భూముల రేట్లు చాలా తక్కువగా ఉండేవి. 1990ల చివరలో చదరపు గజం ధర రూ.500లోపే ఉండేదని అప్పటి రియల్ ఎస్టేట్ డీలర్లు చెబుతున్నారు. కానీ ఇప్పుడీ ప్రాంతం పూర్తిగా మారు రూపం దాల్చింది. శంషాబాద్, బుద్వేల్, సాతంరాయి, మామిడిపల్లి, తుక్కుగూడ వంటి ప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లు, విల్లా ప్రాజెక్టులు భారీగా నిర్మాణంలో ఉన్నాయి. ఇవన్నీ విమానాశ్రయానికి 25-50 కిలోమీటర్ల పరిధిలో ఉన్నాయి.ఎలా పెరిగాయి ధరలు.రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ స్క్వేర్యార్డ్స్ ప్రకారం, గత ఐదేళ్లలో విమానాశ్రయం సమీప భూగర్భాలు సగటున 74 శాతం ధరల పెరుగుదలను చవిచూశాయి. అపార్ట్‌మెంట్ల ధరలు చదరపు అడుగుకు రూ.6,000 నుంచి రూ.8,000 మధ్యగా ఉండగా, ఇతర ప్రముఖ ప్రాంతాల్లో అదే చదరపు అడుగు ధర రూ.9,000 నుంచి రూ.11,000 వరకు ఉంది. స్థలాల విషయంలో చూస్తే, విమానాశ్రయం సమీపంలో చదరపు గజం ధరలు రూ.55,000 నుంచి రూ.60,000 మధ్య ఉన్నాయి. అదే సమయంలో ఇతర నగర ప్రాంతాల్లో ఇవే రేట్లు రూ.75,000 నుంచి రూ.80,000 వరకు వెళుతున్నాయి.శంషాబాద్ పరిధిలో భవిష్యత్తు వాస్తవానికి ఇప్పటివరకు శంషాబాద్ చుట్టుపక్కల అభివృద్ధి ఆశించిన స్థాయికి చేరలేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జీవో 111 పరిమితులు, పరిశ్రమలు లేకపోవడం వంటి కారణాలు ప్రధానమైనవని వారు చెబుతున్నారు. అయినప్పటికీ, గత నాలుగైదేళ్లుగా దక్షిణ హైదరాబాద్ వైపు అభివృద్ధి బాగా ఊపందుకుంది. ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో ఎకరం స్థలానికి రూ.4 కోట్లు పలుకుతుండగా, ఇంకా కొన్ని ప్రాంతాల్లో చదరపు గజం రూ.5,000 నుంచి రూ.10,000 మధ్యలో దొరికే అవకాశముంది. విల్లాల ధరలు రూ.కోటికి పైగానే ఉంటున్నాయి.అభివృద్ధి పై స్పెషల్ ఫోకస్.ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ముఖ్యంగా శంషాబాద్, తుక్కుగూడ, మహేశ్వరం ప్రాంతాల్లో మౌలిక వసతుల విస్తరణకు ప్రణాళికలు రూపొందించబడుతున్నాయి. శ్రీశైలం-నాగార్జునసాగర్ రహదారుల మధ్యలో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరగనుంది, ఇది విమానాశ్రయానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడి నుంచి ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ యోచనలో ఉంది. మహేశ్వరం పారిశ్రామిక హబ్‌గా మారుతోంది. ఇటీవల ఓ జ్యువెలరీ తయారీ యూనిట్‌కు సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం కూడా జరిగింది.విమానాశ్రయం చుట్టూ రియల్ భూమ్పులు బడా నిర్మాణ సంస్థలు రిటైర్మెంట్ హోమ్స్, టౌన్షిప్‌లు నిర్మించేందుకు భూముల సేకరణ చేపట్టాయి. ఇప్పటికే పలు విద్యాసంస్థలు, ఆధ్యాత్మిక కేంద్రాలు ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతున్నాయి. ప్రాంతీయ వలయ రహదారి పూర్తయ్యే దశలో ఉండటంతో, శంషాబాద్ పరిధి రాబోయే కాలంలో భారీగా అభివృద్ధి చెందే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.